25 . 01. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

ఆదివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 231 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper




## హిందువులు ఐక్యంగా ఉండాలి

- ఎమ్మెల్యే పాయల్ శంకర్



## వెలుతురు 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన టీజీవో మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ల సంఘం




**హైదరాబాద్ వెలుతురు జనవరి 24:**
వెలుతురు 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన టీజీవో మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ల సంఘం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైందని, సమాజానికి, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా వెలుతురు పత్రిక ముఖ్య పాత్ర పోషిస్తుందని, పత్రిక భవిష్యత్తులో మరింత మంచి కథనాలతో దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ పత్రిక యజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కె. శ్రీనివాసులు, రామాంజనేయులు, జి నర్సింహా రెడ్డి, ప్రభాకర్, పత్రిక ఎడిటర్ బక్క యాదయ్య గౌడ్ పాల్గొన్నారు.

## వెలుతురు తెలుగు దినపత్రిక 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీజీపీ శివధర్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు జనవరి 24:**
ప్రజలను, ప్రజల సమస్యలను అధికారుల ద్వారా ప్రభుత్వానికి చేరవేస్తున్న పత్రిక వెలుతురు అని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ పోలీస్ శివధర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా, నిక్కచ్చిగా రాస్తూ అతి తక్కువ కాలంలోనే కోట్ల మంది పాఠకులను సంపాదించుకున్న పత్రికని కొనియాడారు. ప్రజా సమస్యలను వెలికితీయడంలో ముందున్న వెలుతురు పత్రిక యాజమాన్యాన్ని, సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పత్రిక సీఈఓ బక్క యాదయ్య గౌడ్ పాల్గొన్నారు.





## యధాతథంగా టిహబ్ కార్యాలయం

### ప్రభుత్వ కార్యాలయాల మార్పువద్దన్న సిఎం

### అమెరికా నుంచి సిఎస్‌కు రేవంత్ ఆదేశాలు

**హైదరాబాద్,జనవరి24 వెలుతురు:**
టీహబ్‌ను స్టార్టప్‌ల కేంద్రంగానే కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ అంశంపై సీఎస్ రామకృష్ణారావుకు అమెరికా నుంచి ఫోన్ చేసి సీఎం మాట్లాడారు. అద్దె భవనాల్లోని ప్రభుత్వ

## దేశవ్యాప్తంగా 18వ రోజ్‌గార్ మేళా

- 61,000 మందికి నియామక పత్రాలు అందించిన మోడీ



# అందరి బాగోతాలను బయటపెడతాం

- ఫోరెన్సిక్ ఆడిట్‌తో సిద్దిపేట, సిరిసిల్లల్లో అక్రమాల గుర్తింపు
- త్వరలో 31 జిల్లాల్లో కూడా ఫోరెన్సిక్ ఆడిట్
- ధరణి పోర్టల్ లొసుగుల వల్లే రిజిస్ట్రేషన్‌లలో అక్రమాలు
- జిల్లాల్లోని 35 మండలాల్లో 48 మందిపై క్రిమినల్ కేసులు
- ధరణి పోర్టల్ అక్రమాలపై ఉన్నతస్థాయి కమిటీ నివేదిక







### సిఎం రేవంత్‌పై కెటిఆర్ అనుచిత భాష

### మతితప్పి మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేత

### మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతామన్న పొంగులేటి

**హైదరాబాద్,జనవరి24 వెలుతురు:**
ధరణి పోర్టల్‌లోని లొసుగులను ఆసరాగా చేసుకొని ప్రభుత్వ భూములను కొల్లగొట్టినవారిని, రిజిస్ట్రేషన్‌ల చలానా సొమ్మును కాజేసినవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని గత ప్రభుత్వంలోని పెద్దలు ప్రభుత్వ భూములను కాజేశారని, దీనిపై సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థతో పైలట్ కింద ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించడం జరిగిందని ఇందులో అనేక అవినీతి అక్రమాలు జరిగినట్లు ప్రాథమిక నివేదికలో స్పష్టమైందని ఆయన తెలిపారు. ఈ ఫోరెన్సిక్ నివేదికను పరిశీలించిన తర్వాత మిగిలిన 31 జిల్లాల్లో

## 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

### 27న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు



**న్యూఢిల్లీ,జనవరి24 వెలుతురు:**
పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను పురస్కరించుకుని పరభుత్వం



## మేడారం దర్శించిన మంత్రి పొన్నం

### నిలువెత్తు బంగారం సమర్పణ

**హైదరాబాద్,జనవరి24 వెలుతురు :**
మేడారంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. సమ్మక్క-సారలమ్మ గద్దెలను మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం దర్శించుకున్నారు. మంత్రి పొన్నం నేరుగా

# సింగరేణి రికార్డులన్నీ వెంటనే సీజ్ చేయండి

- ఆలస్యమైతే రికార్డులన్నీ తారుమారు చేసే ప్రమాదముంది
- కాంగ్రెస్, బీఆర్ఎస్ దోపిడీకి సింగరేణిని ఏటీఎంగా వాడుకుంటున్నారు
- ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సింగరేణికి చెల్లించాల్సిన రూ.42 వేల కోట్లు తక్షణమే ఇవ్వాలి
- ప్రభుత్వానికి దమ్ముంటే 2014 నుండి ఇప్పటి వరకు సింగరేణి గనుల కేటాయింపు, అక్రమాలు, నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలి
- ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్, కేసీఆర్ లకు కాంగ్రెస్ ప్రభుత్వం క్లీన్ చిట్ ఇస్తోందా?
- కేటీఆర్, హరీష్ సహా అందరినీ సాక్షిగా పిలిస్తే... అసలు ఫోన్ ట్యాపింగ్ దోషులెవరు?
- సిట్ విచారణను ప్రత్యక్షంగా, పరోక్షంగా మంత్రులు ప్రభావితం చేస్తున్నారు
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్...



**హైదరాబాద్ వెలుతురు జనవరి 24:**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కంటే తెలంగాణ వచ్చాక సింగరేణి ఎక్కువ దోపిడీకి గురైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. నాడు బీఆర్ఎస్, నేడు కాంగ్రెస్ పాలకులు సింగరేణిని దోచుకున్నారని చెప్పారు. గతంలో కేసీఆర్ కుటుంబం మాత్రమే సింగరేణిని దోచుకు తింటే, నేడు కాంగ్రెస్ పాలనలో మంత్రులు, దళారులు విచ్చలవిడిగా దోచుకు తింటున్నారని దుయ్యబట్టారు. సింగరేణిలో దోచుకున్న సొమ్ముతోనే బీఆర్ఎస్ పార్టీ నడుస్తోందని ఆరోపించారు. నైనీ బొగ్గు గనుల టెండర్ ప్రక్రియ సహా 2014 నుండి నేటి వరకు సింగరేణిలో జరిగిన అక్రమాలు,

# సింగరేణిపై దుష్ప్రచారం... కట్టుకథలు

- సైట్ విజిట్ నిబంధన గతంలో ఉన్నదే
- ఎవరి ప్రయోజనం కోసం..ఎవరు చేస్తున్నారు
- ఒకరు కథనం..మరోకరు లేఖ...ఇంకొకరు విచారణ
- వీరికి ఉన్న సబంధం ఏమిటో ప్రజలకు తెలియాలి
- సింగరేణిపై కిషన్ రెడ్డి విచారణను స్వాగతిస్తున్నాం
- అన్ని వ్యవహారాలపై విచారణ జరగాలన్నదే తన అభిప్రాయం
- మీడియా సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి




**హైదరాబాద్,జనవరి24 వెలుతురు:**
హైదరాబాద్, జనవరి 24: సింగరేణి పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు. సింగరేణి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కొందరు రాతలు రాస్తున్నారని, ఈ నినాదాల వెనుక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయి? అంటూ ప్రశ్నలు సంధించారు. అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థపై నిందలు మోపుతూ, కార్మికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని డిప్యూటీ సీఎం ఆగ్రహించారు. శనివారం నాడు ప్రజాభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణిపై కట్టుకథలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వంపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. 'ఒకరు కథనం రాశారు, మరొకరు లేఖ రాశారు, ఇంకొకరు విచారణకు ఆదేశించారు, ఈ ముగ్గురికీ ఉన్న సంబంధం ఏంటి' అని డిప్యూటీ




### టెండర్లు రద్దు చేయడమంటే..

# అవినీతి జరిగినట్లే

### అసలు విషయాలు భట్టి ఎందుకు దాస్తున్నారు

### సిఎం రేవంత్ బావమరిది విషయంలోనూ దాపరికాలు

### ఎక్స్ వేదికగా మండిపడ్డ బిఆర్ఎస్ నేత హరీష్ రావు

**హైదరాబాద్,జనవరి24 వెలుతురు:**
బొగ్గు కుంభకోణం విషయంలో అవినీతి ఆరోపణలు రావడంతో నైనీ టెండర్ రద్దు చేశారంటే, స్కాం జరిగినట్లేనని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు.నైనీ వ్యవహారంలో మంత్రి భట్టి మసిబూసి మారేడు కాయ చేస్తున్నారని ఆరోపించారు. సింగరేణిలో సోలార్ స్కాం చేసిన ఆరోపణలపై మౌనం ఎందుకు వహిస్తున్నారని ఆరోపించారు. శనివారం హరీష్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. రేవంత్ రెడ్డి బావమరిది కోసమే ఈ తతంగమంతానని విమర్శించారు. బొగ్గు కుంభకోణంలో అవినీతి

# సొంత చెల్లెలే ఫోన్ ట్యాప్ బారిన పడ్డారు

### కవిత ఆరోపణలకు సమాధానం చెప్పాలి

### కెటిఆర్ తీరుపై మండిపడ్డ మహేశ్ గౌడ్

**హైదరాబాద్,జనవరి24 వెలుతురు:**
ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభుత్వంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చేస్తున్న విమర్శలపై పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఘాటుగా స్పందించారు. వ్యక్తిగత హననం జరుగుతోందని కెటిఆర్ అనడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. రాజ్యాంగ పరిధిలోనే విచారణ సాగుతోందని స్పష్టం చేశారు. రాజకీయ కక్ష సాధింపు ధోరణి ఉంటే అధికారంలోకి



## కుటుంబ సభ్యుల ఫోన్లనే ట్యాప్ చేయించిన ఘనుడు కెటిఆర్

### కవిత విమర్శలకు సమాధానం చెప్పాలి: మంత్రి సీతక్క

**మహబూబాబాద్,జనవరి24 వెలుతురు:**
సొంత చెల్లెనే మోసం చేసిన వ్యక్తి కేటీఆర్ అని మంత్రి సీతక్క విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు పోయి



వెలుతురు

## హిందువులు ఐక్యంగా ఉండాలి

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 24:**
హిందువులు ఐక్యంగా ఉండాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు, శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ మైదానంలో నిర్వహించిన విరాట్ హిందు సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఠాధిపతుల ఆశీర్వచనం తీసుకున్నారు. అనంతరం శ్రీ కమలానంద భారతి స్వామీజీతో మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరూ బాగుండాలని హిందువులు కోరుకుంటారని కానీ మనకు అన్యాయం జరిగితే ఎవరు ముందుకు రారని అన్నారు. హిందువుల ఐక్యత చాటుతు ధర్మ బద్దంగా ముందుకు సాగాలని సూచించారు. హిందూ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. హిందువుల కోసం ఇలాంటి వేదికలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.

## యధాతథంగా టిహబ్ కార్యాలయం

కార్యాలయాలను టీహబ్‌కు మారుస్తున్నారనే వార్తలను ఖండించారు. టీహబ్‌లో ఇతర ఆఫీసులు ఉండకూడదని ఆదేశించారు. అలాంటి ఆలోచనలు అధికారులు విరమించుకోవాలన్నారు. అద్దె భవనాల్లోని ప్రభుత్వ ఆఫీసులను ఇతర ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని సీఎం సూచించారు. టీ హబ్ ను స్టార్టప్ కేంద్రంగా కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆఫీసులను టీ హబ్‌కు మారుస్తున్నట్లు వస్తున్న వార్తలపై ముఖ్యమంత్రి స్పందించారు. అమెరికా పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుకు ఫోన్ చేసి మాట్లాడారు. అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ ఆఫీసులను అందుబాటులో ఉన్న ఇతర ప్రభుత్వ భవనాలకు మార్చాలని సూచించారు.

## దేశవ్యాప్తంగా 18వ రోజ్‌గార్ మేళా

**న్యూఢిల్లీ,జనవరి24 వెలుతురు:**
దేశవ్యాప్తంగా శనివారం జరిగిన 18వ రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ 61,000 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించారు. కొత్తగా వివిధ శాఖల్లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చిన వారికి నియామక పత్రాలను మోదీ వర్చువల్‌గా అందజేశారు. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశవ్యాప్తంగా 45 కేంద్రాల నుంచి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. మొత్తం నియామకాల్లో 49,200.. హోంమంత్రిత్వ శాఖ, పారామిలిటరీ దళాలకు సంబంధించినవని తెలిపారు. మహిళా కానిస్టేబుల్స్ భారీగా నియమితులవు తున్నారని, గత 11 సంవత్సరాల్లో ప్రభుత్వం అనేక సౌలభ్య చర్యలు తీసుకున్నందు వల్ల ఇది సాధ్యమైందని వివరించారు. బీఎస్ఎఫ్ మహిళా దళాలు సరిహద్దుల్లో జీరో లైన్ వద్ద ఉద్యోగాలు చేస్తున్నాయని, రిపబ్లిక్ డే పరేడ్‌లో సీఆర్‌పీఎఫ్ పురుష దళానికి మహిళా అసిస్టెంట్ కమాండెంట్ నాయకత్వం వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. రోజ్‌గార్ మేళా కార్యక్రమం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ నిబద్ధతను చాటి చెబుతోందని మోదీ పేర్కొన్నారు. ఈ మేళాల ద్వారా ఇప్పటివరకూ 11 లక్షలకు పైగా నియామక పత్రాలు విడుదల చేశారు. వివిధ మంత్రిత్వ శాఖలు.. హోం వ్యవహారాలు, ఆరోగ్యం, ఆర్థిక సేవలు, ఉన్నత విద్య విభాగాలతోపాటు ఇతర శాఖల్లో ఈ నియామకాలు జరిగాయి. దేశవ్యాప్తంగా ఉన్న యువత ఈ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగ నియామక పత్రాలు స్వీకరించారు.

## మేడారం దర్శించిన మంత్రి పొన్నం

గద్దెలను దర్శించుకుని అమ్మవార్లకు దండం పెట్టుకున్నారు. అమ్మవార్లకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించుకున్నారు. భక్తుల రద్దీ నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఇప్పటికే ప్రభుత్వం అన్ని ఏర్పాట్లూ చేసింది. తాజాగా మేడారం జాతర పరిసరాలకు సంబంధించిన డ్రోన్ దృశ్యాలు విడుదలయ్యాయి.

## కుటుంబ సభ్యుల ఫోన్లనే ట్యాప్ చేయించిన ఘనుడు కెటిఆర్

సిగ్గు లేకుండా మాట్లాడొద్దని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇంటి అల్లుడు ఫోన్నే ట్యాపింగ్ చేశారని కేసీఆర్ బిడ్డా కవిత ఆరోపిస్తుంది.. బీఆర్ఎస్ నేతలు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. శనివారం సీతక్క మహబూబాబాద్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజల గోసను అర్థం చేసుకొని సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 24 గంటలోనే మహిళలకు ఫ్రీబస్ ఏర్పాటు చేశామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయడం తప్పా బీఆర్ఎస్ నాయకులకు ఇంకో పని లేదని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని చురకలంటించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్లు దోచుకుందని ఆరోపించారు. పదేండ్లలో బీఆర్ఎస్ రాష్టాన్ని అప్పుల పాలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు పదువులు శాశ్వతం కాదు.. పనులు శ్వాశతమన్నారు. మేడారంపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని సమ్మక్క సారక్క తల్లులు చూసుకుంటారని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.

## టెండర్లు రద్దు చేయడమంటే..అవినీతి జరిగినట్లే

జరగలేదని సూటిగా చెప్పలేక, విషయాలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. నైనీ టెండర్ రద్దు చేయడమే అవినీతికి నిదర్శనమని, అదే తరహాలో పిలిచిన మిగిలిన టెండర్లను ఎందుకు రద్దు చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బొగ్గు కుంభకోణంలో అవినీతి జరగలేదని చెప్పకుండా బీటింగ్ అరౌండ్ ద బుష్ లా ఏదో చెప్పి, మసిబూసి మారేడు కాయ చేసారు. మీరెన్ని సాకులు చెప్పినా మీ కాంగ్రెస్ పాలనలో బొగ్గు కుంభకోణం జరిగింది నిజం. అందులో రేవంత్ రెడ్డి బామ్మర్ది రింగ్ మెన్ గా పాత్ర పోషించింది నిజం. నేను సూటిగా అడుగుతున్నా. ఏ స్కాం జరగకుంటే నైనీ టెండర్లను రద్దు చేస్తున్నట్లు ఎందుకు ప్రకటించారు? నిన్న బయటపెట్టిన మరో కుంభకోణం.. సోలార్ పవర్ స్కాం గురించి ఎందుకు ఒక్క మాట కూడా ప్రెస్ మీట్ లో మాట్లాడలేదని నిలదీశారు. నైనీని రద్దు చేసినట్లే మిగతా అన్ని టెండర్లను ఎందుకు రద్దు చేయడం లేదు? సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధనను బిఆర్ఎస్ మీద నెట్టే ప్రయత్నం చేయడం వల్ల నిజాలు అబద్దాలు అయిపోవు. జరిగిన స్కాంలు, స్కీంలుగా మారిపోవని స్పష్టం చేశారు. సైట్ విజిట్ నిబంధనను 2018లోనే మొదలైందని చెప్పి, దానికి కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఉదాహరణలుగా చెప్పి ఏం చెప్పదలుచుకున్నారు? అది తప్పు కాకుంటే నైనీ ఎందుకు రద్దు చేసినట్లు? ఇదే సైట్ విజిట్ విధానం సింగరేణిలో కూడా అమలు చేసామని ఇప్పటికైనా ఒప్పుకున్నందుకు ధన్యవాదాలని అన్నారు. భట్టి గారూ. మీరంటే నాకు చాలా గౌరవం. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తిపై విచారణ జరగాలంటే సిట్టింగ్ జడ్జీ లేదా కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సీబీఐ మాత్రమే చేయగలవు అన్న ఉద్దేశ్యంతోనే లేఖ రాసాను. మీరు నిజంగా రేవంత్ రెడ్డి, అతని బావమరిది కుంభకోణం మీద నిష్పక్షపాతంగా విచారణ జరిపిస్తాను అని హామీ ఇస్తే మీకూ లేఖ రాయడానికి సిద్దమని హరీష్‌రావు స్పష్టం చేశారు.

## సొంత చెల్లెలే ఫోన్ ట్యాప్ బారిన పడ్డారు

రాగానే చర్యలు ఉండేవని వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కెటిఆర్ ముందు ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. ఇద్దరి మధ్య సంభాషణ వినడం వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని అన్నారు. కెటిఆర్ వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని కీలక వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ కుటుంబం అలీబాబా 420 దొంగల మాదిరిగా దోపిడీకి పాల్పడిందని మహేశ్ గౌడ్ తీవ్రవిమర్శలు గుప్పించారు. బిఆర్ఎస్ స్టువర్ట్ పురం దొంగల బ్యాచా మారిందన్నారు. ఆరనీకుమా ఈకార్తీకదీపం అనే ముందు, మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ దీపం ఆరిపో కుండా చూసుకోవాలని సెటైర్లువేశారు. ఫోన్ ట్యాపింగ్పై కెటిఆర్ మాట్లాడటం పూర్తిగా హాస్యా స్పదమన్నారు. తోడబుట్టిన చెల్లెలు కవిత ఫోన్ ట్యాప్ చేశారని గగ్గోలు పెడుతుంటే ఇప్పటివరకు సరైన సమాధానం చెప్పలేదని గుర్తు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు చాలాతీవ్రమైనదని, దీనిని ఉద్యమ కేసులతో పోల్చడం సరికాదని స్పష్టం చేశారు. అధికారులకు కూడా పరిమితులు ఉంటాయని అన్నారు. కాళేశ్వరం అవినీతి పై కెసిఆర్ కుటుంబంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్ను తాను నేరుగా ప్రశ్నిస్తున్నానని చెప్పారు. అలాగే బిజెపి నేతలపై ఉన్న ఇడి కేసులు ఎందుకు పెండింగ్లో ఉన్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ కీలక ప్రశ్న లేవనెత్తారు. దేశ భద్రతకు ముప్పుగా మారే శక్తులపై మాత్రమే ఫోన్ ట్యాపింగ్ జరుగు తుందని, అలాంటప్పుడు సినిమావాళ్లఫోన్లు ట్యాప్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. నక్సలైట్లతో లావాదేవీలు జరుగుతున్నాయన్న అనుమానంతో తన ఫోన్ను కూడా ట్యాప్ చేశారని తెలిపారు. కెసిఆర్ కుటుంబంలో తగాదాలకు అసలు కారణం వాటాల పంపకంలో తేడాలేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ పాలనలో కేవలం మూడు నెలల్లోనే 547 ఫోన్లు ట్యాప్ అయ్యాయని ఆరోపించారు. తన మిత్రుడి ఫోన్ కూడా ట్యాప్ అయ్యిందని తెలిపారు.

# సింగరేణి రికార్డులన్నీ వెంటనే సీజ్ చేయండి

దోపిడీకి సంబంధించిన రికార్డులన్నీ తక్షణమే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆ రికార్డులను తారుమారు చేసే ప్రమాదం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఈరోజు కోర్టు కేసుల విచారణకు హాజరయ్యేందుకు హైదరాబాద్ వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కొద్దిసేపు బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు గణేశ్ తదితరులతో కలిసి విలేకరులతో ఇష్టాగోష్టిగా ముచ్చటించారు. బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం, నేడు కాంగ్రెస్ పాలనలో మంత్రులు, దళారులు సింగరేణిని దోచుకుంటున్నది వాస్తవమేనన్నారు. కాంగ్రెస్ అవినీతిపై హరీష్ రావు లేఖ రాస్తే... బీఆర్ఎస్ అవినీతిపై కూడా విచారణ జరుపుదామా? అని మంత్రి భట్టి చెబుతూ టైంపాస్ చేసుకుంటున్నారే తప్ప విచారణ మాత్రం జరపడం లేదన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే 2014 నుండి ఇప్పటి వరకు సింగరేణిలో గనుల కేటాయింపు, జరిగిన దోపిడీపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తాము తెలంగాణలో జరిగిన దోపిడీపై మాట్లాడుతుంటే... ప్రజల దృష్టిని మళ్లించేందుకు గుజరాత్ గురించి మాట్లాడుతూ పసలేని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. “సింగరేణి కార్మికులు పోరాటాలు చేసి తెలంగాణ సాధించుకుంటే... ఉమ్మడి రాష్ట్రంలో కంటే ఎక్కువ గనుల దోపిడీ ఇప్పుడు కొనసాగుతోంది. కేసీఆర్ పాలనలో సింగరేణిలో దోచుకున్న సొమ్ముతోనే బీఆర్ఎస్ పార్టీని ఇన్నాళ్లు నడిపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకుల పుణ్యమా? అని రూ.42 వేల కోట్ల సింగరేణి సొమ్మును దారి మళ్లించి ఆ సంస్థను నష్టాల్లోకి నెట్టారు. జీతాల కోసం బ్యాంకుల వద్ద ఓడీ తెచ్చుకునే దుస్థితి కల్పించారు. ఎన్నికలకు ముందు సింగరేణిని లాభాల్లోకి తెస్తామంటారు.... అధికారంలోకి వచ్చాక ఆ సొమ్మునంతా దారి మళ్లించడం ఈ రెండు పార్టీలకు పరిపాటైంది. సింగరేణి ప్రజలు, కార్మికులు రెండు పార్టీల తీరును చూసి అసహ్యించుకుంటున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ తోడు దొంగలే”అని దుయ్యబట్టారు. వారం రోజుల తరువాత సింగరేణి భాగోతాన్ని దారి మళ్లించేందుకు మరో అంశాన్ని ఈ రెండు పార్టీలు తెరపైకి తెస్తారని, ప్రజలు ఈ పార్టీల వ్యవహారాన్ని గమనిస్తున్నారని చెప్పారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక మేయర్, మున్సిపల్ ఛైర్మన్ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. “ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్ ను సాక్షిగా పిలిచామని మంత్రులు చెబుతుంటే విచారణకు పిలిచామని సజ్జనార్ చెబుతున్నారు. ఏది నిజం? ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్, కేసీఆర్ లకు కాంగ్రెస్ ప్రభుత్వం క్లీన్ చిట్ ఇస్తోందా? కేటీఆర్, హరీష్ సహా అందరినీ సాక్షిగా పిలిస్తే... అసలు ఫోన్ ట్యాపింగ్ దోషులెవరు? ఫోన్ ట్యాపింగ్ దొంగలను సాక్షులుగా పిలవడమేంటి?”అని ప్రశ్నించారు. సిట్ విచారణను ప్రత్యక్షంగా, పరోక్షంగా మంత్రులు ప్రభావితం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా సిట్ అధికారులకు నిజాయితీ, నిబద్ధతతో విచారణ జరిపే స్వేచ్ఛ ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఒత్తిడికి లొంగి విచారణ చేస్తే సిట్ అధికారులకు ఉన్న క్రెడిబిలిటీ పోతుందని చెప్పారు. అధికారంలో ఉన్నంత కాలం ప్రజల సొమ్మును దోచుకుని అరాచకాలకు పాల్పడ్డ కేసీఆర్ కుటుంబానికి అన్నీ లొట్టపీసు కేసుల్లాగే కన్పిస్తాయని ఎద్దేవా చేశారు. ఎన్ని అరాచకాలు, అవినీతి చేసినా కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయలేదనే ధీమా కేసీఆర్ కుటుంబంలో ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరే ఇందుకు నిదర్శనమని అన్నారు. “ఫోన్ ట్యాపింగ్ కేసులో నన్ను విచారణకు పిలిచి నా ఫోన్ ట్యాప్ అయ్యిందని, మావోయిస్టు జాబితాలో నా పేరును చేర్చారని చెప్పారు. మరి అందుకు కారకులైన వారిపై ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు? కాంగ్రెస్ స్కాంలు బయటపడుతున్నప్పుడల్లా ఫోన్ ట్యాపింగ్ కేసుతో డ్రామాలాడుతున్నారు. కేటీఆర్ పెద్ద సంసారి అయినట్లు మాట్లాడుతున్నారు. ఎన్ని కుటుంబాలను, ఎంత మంది జీవితాలను నాశనం చేశారో తెలియదా? నిజాం అరాచకాలను మరువలేదు... కేటీఆర్ చేసిన అరాచకాలను కూడా మర్చిపోలేం. కేటీఆర్ లో ఇంకా అహంకారం తగ్గలేదు”అని అన్నారు. తాను ఫోన్ ట్యాపింగ్ చేయలేదంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మీడియా ప్రస్తావించా “ఇదే విషయాన్ని కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన దేవుడి ముందు కేసీఆర్, కేటీఆర్ ప్రమాణం చేసేందుకు సిద్ధమా?”అంటూ సవాల్ విసిరారు. “మావోయిస్టుల జాబితాలో హీరోయిన్లు, వ్యాపారులతోపాటు బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేల ఫోన్ నెంబర్లను చేర్చింది నిజం కాదా? ఆఖరికి కేసీఆర్ బిడ్డ, అల్లుడి ఫోన్లను కూడా ఆ జాబితాలో చేర్చి ఫోన్ ట్యాపింగ్ చేయించలేదా? ఇంకా సిగ్గులేకుండా దేశ భద్రత కోసం ఫోన్ ట్యాపింగ్ చేశామని చెబుతారా?”అని ప్రశ్నించారు. తాను గతంలో కేటీఆర్ పై సవాల్ విసిరితే లీగల్ నోటీసులంటూ డ్రామాలాడారని, పోనీ ఆ లీగల్ నోటీసులకైనా కట్టుబడి ముందుకు సాగుతారా? అంటే... మధ్యలోనే పారిపోయే పరికిపంద అని ఎద్దేవా చేశారు. రోహింగ్యాలు 2014కు ముందే రోహింగ్యాలు పాతబస్తీలోకి అక్రమంగా ప్రవేశించారని మీడియా అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. “అప్పటి నుండి రోహింగ్యాలు రేషన్ కార్డులు, ఓటర్ కార్డులిచ్చి పెంచి పోషిస్తోంది కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులే. బీఆర్ఎస్ పాలనలో నాటి హోంమంత్రి రోహింగ్యాలకు ఇండ్లు మంజూరు చేసి వాటిని ప్రారంభించారు. రాష్ట్ర పాలకులే ఓటు బ్యాంకు కోసం రోహింగ్యాలకు వంతపాడుతుంటే... శాంతిభద్రతలను కాపాడేదెవరు?”అని ప్రశ్నించారు. సింగరేణిపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో టైంపాస్ చేయకుండా తక్షణమే సింగరేణి అవకతవకలకు సంబంధించిన రికార్డులన్నీ వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆలస్యమయ్యే కొద్ది ఆ రికార్డులన్నీ తారుమారు చేసే ప్రమాదముందని అనుమానం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సింగరేణికి చెల్లించాల్సిన రూ.42 వేల కోట్లు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## సింగరేణిపై దుష్ప్రచారం... కట్టుకథలు

సీఎం ప్రశ్నించారు. సింగరేణి అటానమస్ సంస్థ అని, అన్ని నిర్ణయాలు వారే తీసుకుంటారని భట్టి తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రావడం, విచారణ జరిపించడాన్న స్వాగతిస్తున్నామని చెప్పారు. సింగరేణిలో తాను వచ్చాకే సైట్ విజిట్ నిబంధన వచ్చిందని ప్రచారం చేస్తున్నారని, నిజాలు బయటకు రావాలని, ప్రజలకు తెలియాలని చెప్పుకొచ్చారు. 2018లోనే సైట్ విజిట్ నిబంధనను కోల్ ఇండియా తీసుకొచ్చిందని, 2021లో ఎన్ఎమ్‌డీసీ కూడా అమలు చేసిందని డిప్యూటీ సీఎం వెల్లడించారు. 2023లో సింగరేణిలోనూ సైట్ విజిట్ కండీషన్ అమల్లోకి వచ్చిందని, సీఎమ్‌పీడీఐ డాక్యుమెంట్‌లో సైట్ విజిట్ తప్పనిసరని ఉందని చెప్పారు. 2018, 2021లో డిప్యూటీ సీఎం భట్టి లేడని, కాంగ్రెస్ లేదని ఆయన గుర్తు చేశారు. దేశంలోని పలు కేంద్ర, రాష్ట్ర సంస్థలు సైట్ విజిట్ అమలు చేస్తున్నాయన్నారు. రైల్వే, హిందుస్థాన్ కాపర్స్, గుజరాత్ ఇండస్ట్రీస్ పవర్ కంపెనీ, మహారాష్ట్ర ప్రభుత్వ టెండర్లలోనూ ఈ నిబంధన ఉందని భట్టి పేర్కొన్నారు. సైట్ విజిట్ ఎక్కడా లేదన్నట్టు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దురుద్దేశంతో రాసిన ఓ కథనం ఆధారంగా ఒక నేత లేఖ రాశారని, అపోహలు పెరుగుతాయని వెంటనే టెండర్లు రద్దు చేశామని భట్టి తెలిపారు. నైనీ కోల్ బ్లాక్‌లకు బీఆర్ఎస్ హయాంలోనే టెండర్లు పిలిచారని, దేశంలో ఏ మైనింగ్ యాక్టివిటీలోనూ డీజిల్ సప్లయ్ చేసే పరిస్థితి లేదని చెప్పారు. 2022లో నైనీ బ్లాక్ టెండర్లలో డీజిల్ విధానం మార్చారని వెల్లడించారు. సింగరేణి 25 టెండర్లలో 20 బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 5 టెండర్లే జరిగాయని ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటివరకు కాంగ్రెస్‌కు సంబంధించిన ఎవరికీ టెండర్లు రాలేదని అన్నారు. సృజన్‌రెడ్డితో సీఎంకు సంబంధాలున్నాయన్న వార్తల్లో నిజం లేదన్నారు. సృజన్‌రెడ్డి కంపెనీ శోధ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ అని, ఎండీ దీప్తి రెడ్డి కందాల కూతురు అని, సృజన్‌రెడ్డి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అల్లుడని భట్టి వివరించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుకు అసలు ఏం కావాలని, కేంద్రానికి ఎందుకు లేఖలు రాస్తున్నారని ఉపముఖ్యమంత్రి ప్రశ్నించారు. 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన అన్ని టెండర్లపై విచారణ జరపాలని తనకు లేఖ రాయాలన్నారు. తాడిచర్ల నుంచి నైనీ వరకు అన్నింటిపై దర్యాప్తు చేద్దామని అన్నారు. సీఎం రేవంత్ రాగానే చర్చించి విచారణకు ఆదేశిస్తామని చెప్పారు. తాను ఆస్తులు కూడబెట్టుకోవడానికి రాజకీయాల్లో రాలేదని, బొగ్గు బావుల్లో ఏ రాబందులను వాలనివ్వనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తెలంగాణకు ఆత్మగా ఉన్న సింగరేణిపై కొన్ని కట్టుకథలు వస్తున్నాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. సింగరేణి ఉద్యోగుల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు. సింగరేణిలో మొత్తం 25 కాంట్రాక్టులు జరిగితే.. 20 టెండర్లు బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని మంత్రి వివరించారు. తెలంగాణ కు ఆత్మ సింగరేణి అని అన్నారు. అలాంటి సింగరేణిపై కట్టుకథలు.. కొన్ని లేఖలు.. కొన్ని రివ్యూ లు వచ్చాయని మండిపడ్డారు. 42 వేల మంది సింగరేణి ఉద్యోగుల.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు 20 వేల మంది నీ మానసికంగా దెబ్బతీసేలా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా పెట్టుబడులు రాకుండా.. కట్టుకథల విషపు రాతలు.. తొలిపలుకు రాతలు.. తప్పుడు ప్రచారం.. రాష్ట్ర ప్రభుత్వం పై కావాలని కథనాలు రాస్తున్నారు.

రోజుకో కథ వండి వారిస్తున్నారని భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా సింగరేణికి సంబంధించిన ఆస్తుల్ని కాపాడాల్సినటువంటి వ్యక్తిగా వీటన్నింటిని చూస్తూ ఉంటే ఏ రాబందులు ఏ గద్దలు ఏ దోపిడి దారుల ప్రయోజనాల కోసమో ఈ కథనాలన్నీ వస్తున్నట్లుగా కనిపిస్తుందన్నారు. ఇటువంటి రాతలతో తెలంగాణకు సంబంధించినటువంటి అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ పైన నిందలు మోపే క్రమంలో ఈ రాష్టానికి సింగరేణికి నష్టం చేస్తున్నారన్న సంగతి మర్చిపోవద్దని గుర్తు చేశారు. సింగరేణి నిర్ణయం మంత్రుల దగ్గరికి రాదు.. అటానమస్ సంస్థ ఇది. మంత్రి మండలి దగ్గరకు కూడా రాదు.. ఇంగితం ఉన్న.. విజ్ఞానం ఉన్న వారు ఇలా రాయరు అని తెలిపారు. పారదర్శకంగా ఉండాలి అనుకోవడమే కాదు.. పారదర్శకంగా ఉండాలి అని వెంటనే టెండర్ రద్దు చేయాలి అని చెప్పానని అన్నారు. హరీష్ లేఖ రాయడం.. కిషన్ రెడ్డి విచారణ చేపట్టడం.. మంచిది అయ్యిందన్నారు. కిషన్ రెడ్డి చర్యలను స్వాగతిస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం.. అడ్డగోలుగా ప్రచారం చేసే వాళ్ల బతుకు బయట పడాలని అనుకున్నానని అన్నారు.గత డాక్యుమెంట్ల ఆధారంగానే సింగరేణి టెండర్లు పిలిచింది.. నిజం ఇలా ఉంటే.. భట్టి విక్రమార్క చేసినట్టుగా కథనాన్ని వండి వార్చారని మండిపడ్డారు.

## అందరి బాగోతాలను బయటపెడతాం

కూడా ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహిస్తామని ప్రకటించారు. శనివారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని అక్రమాలకు పాల్పడిన సంఘటనలపై ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీతో మంత్రి పొంగులేటి సమావేశం నిర్వహించారు. విచారణలో ఎదురైన అంశాలు,ఎవరి పాత్ర ఎంత? తెరవెనుక ఎవరైనా ఉన్నారా? రెవెన్యూ అధికారుల పాత్ర ఏమైనా ఉందా? వంటి అంశాలపై కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కమిటీ ప్రాథమిక నివేదికను పరిశీలించి మరికొన్ని సలహాలు సూచనలు చేస్తూ మరింత లోతైన విచారణ జరిపి తుది నివేదికను సమర్పించాలని సూచించారు. ధరణి పోర్టల్ ప్రారంభమైనప్పటినుంచి 35వేల లావాదేవీలు జరిగాయని ఇందులో ప్రాథమికంగా 4,848 లావాదేవీల్లో లోటుపాట్లు జరిగినట్లు గుర్తించడం జరిగిందని అయితే విచారణ తర్వాత 1109 డాక్యుమెంట్లకు సంబంధించి సుమారు నాలుగు కోట్ల రూపాయిలు ప్రభుత్వానికి చెల్లింపు జరగలేదని కమిటీ సభ్యులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆనాటి ప్రభుత్వం అనాలోచితంగా ఎలాంటి ముందుచూపు లేకుండా ఒక కుట్రపూరితంగా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకొని కొంతమంది అక్రమాలకు పాల్పడితే భూభారతి పోర్టల్ ద్వారా ఆడిట్ నిర్వహించి అక్రమాలను గుర్తించి తక్షణమే ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేపట్టామని తెలిపారు. ఇందుకు సంబంధించి తొమ్మిది జిల్లాల్లోని 35 మండలాల్లో అక్రమాలకు పాల్పడిన 48 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే ప్రతిపక్షంలో ఉన్న ఓ నాయకుడు వెయ్యి కోట్ల అవినీతి అని, మరో నాయకుడు పదివేల కోట్లు అని ఇంకొక్కరు భూభారతి పోర్టల్ అవినీతిమయమని నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇదిలావుంటే ఇప్పటికే మొదటి విడతలో నాలుగు వేల మంది శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్సులు జారీ చేయగా ఆదివారం నాడు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో మరో రెండు వేల మందికి లైసెన్సులు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ లైసెన్స్‌డ్ సర్వేయర్లతో రాష్ట్రంలో నక్షా లేని 373 గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, ఇంటిలిజెన్స్ అదనపు డిజి విజయ్‌కుమార్ ,ఉన్నతస్థాయి కమిటీ సభ్యులు డిఐజీ ఎమ్. సుభాషిని, సిఎమ్ఆర్‌వో మకరంద్, ఏసీబీ ఎస్పీ సింధు శర్మ, సైబర్ క్రైమ్ డిఎస్పీ ఎ. సంపత్, ఎన్ఐసి ప్రతినిధి శ్రీనివాస్ , హోంశాఖ సలహాదారు పి. శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌పై కెటిఆర్ అనుచిత భాష

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైన కేటీఆర్ మాట్లాడుతున్న భాష సరిగా లేదని మతి లేకుండా మాట్లాడుతున్నారని మంత్రి పొంగులేటి మీడియా సమవేశంలో విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలు వ్యక్తిగతంగా తాను రిఫరెండంగా భావిస్తున్నానని అన్నారు. ఇప్పటికే రెండుసార్లు కేటీఆర్ రిఫరెండం అన్నారు. మళ్లీ ఇప్పుడు రిఫరెండం అంటున్నారు. ఇంతకు ముందు జరిగిందే ఈ ఎన్నికల్లో జరుగుతుంది. ఆనాడు సోయి లేకుండా ఇష్టం వచ్చినట్లు జిల్లాలను ఏర్పాటు చేసి ఇప్పుడు అగ్నిగుండం చేస్తామని మతిలేని మాటలు మాట్లాడుతున్నారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా శాస్త్రీయ పద్ధతిలో ప్రజామోదంతో జిల్లాలను పునర్ వ్యవస్థీకరిస్తామన్నారు. బట్టకాల్చి మీద వేయడమే ప్రతిపక్ష పార్టీ పని అన్నట్లుగా ప్రధాన ప్రతిపక్షం వ్యవహరిస్తోంది. మా రెండేళ్ల పాలనలో ఏ తప్పు జరిగిందని మాట్లాడుతున్నారు.

వారి పాలనలో అక్రమాలు జరిగినట్లుగానే ఇప్పుడు కూడా అలాగే జరుగుతున్నాయని భ్రమపడుతున్నారు. ఇంకా అధికారంలో ఉన్నట్లుగా వారి వ్యవహార శైలిఉంది. అధికారంలోకి వస్తామని పగటికలలు కంటున్నారు. ఒక్కో అవినీతి బయటకు వస్తోందని అన్నారు. ధరణి పోర్టల్ ద్వారా భూములు కబ్జా చేసిన వారిని, రిజిస్ట్రేషన్ చలానా సొమ్ము కాజేసిన వారిని వదిలేది లేదని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. పోర్టల్‌ను అడ్డం పెట్టుకొని గత ప్రభుత్వంలోని పెద్దలు భూములు కాజేశారు. సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాం. కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థతో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాం. అనేక అవినీతి, అక్రమాలు జరిగినట్టు నివేదికలో స్పష్టమైందని మంత్రి అనన్నారు. ధరణి పోర్టల్ ప్రారంభమైనప్పటి నుంచి 35 వేల లావాదేవీలు జరిగాయి. 4,848 లావాదేవీల్లో లోటుపాట్లు జరిగినట్లు గుర్తించాం. 9 జిల్లాల్లోని 35 మండలాల్లో అక్రమాలకు పాల్పడిన 48 మందిపై క్రిమినల్ కేసులు. ఫోరెన్సిక్ నివేదికను పరిశీలించిన తర్వాత మిగిలిన 31 జిల్లాల్లో కూడా నిర్వహిస్తాం అని మంత్రి పొంగులేటి తెలిపారు.

## 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

ఈనెల 27న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. పార్లమెంటు బ్జడెట్ సమావేశాలకు ముందు సంప్రదాయం ప్రకారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 27వ తేదీన పార్లమెంట్‌లోని మెయిన్ కమిటీ రూమ్‌లో ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందని అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో చేపట్టనున్న లెజిస్లేటివ్, ఇతర అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. జనవరి 28న ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు ప్రారంభమవుతాయి. జనవరి 28తో ప్రారంభమయ్యే తొలి విడత బ్జడెట్ సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. రెండో విడత బ్జడెట్ సమావేశాలు మార్చి 9న తిరిగి ప్రారంభమై ఏప్రిల్ 2న ముగుస్తాయి. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారంనాడు కేంద్ర బ్జడెట్ 2026-27ను ఉభయసభల్లోనూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెడతారు. సీతారామన్ వరుసగా ప్రవేశపెడుతున్న తొమ్మిదవ బ్జడెట్ ఇది. ఫిబ్రవరి 2 నుంచి 4వ తేదీ వరకూ రాష్ట్రపతి బ్జడెట్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ఉంటుంది. దీనితో పాటు వికసిత్ భారత్ శిక్షా అధిష్టాన్ బిల్లు-2025, ది సెక్యూరిటీస్ మార్కెట్ కోడ్-2025, రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు-2024పై సభలో చర్చ ఉంటుంది. ఈ బిల్లులను తదుపరి పరిశీలన కోసం పార్లమెంటరీ స్థాయీ సంఘానికి లేదా సెలెక్ట్ కమిటీలకు పంపనున్నారు. కాగా, గత శీతాకాల సమావేశాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్రం తీసుకువచ్చిన వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్(గ్రామీణ్) చట్టంపైనా పార్లమెంటులో చర్చ జరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం చేసిన ఈ మార్పుపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించడంతో పాటు కొత్త చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ప్రచారం సాగిస్తోంది.

https://epaper.velthuru.com



వెలుతురు

# నాయకుడిగా ఎదగాలనుకునే వ్యక్తికి స్పష్టమైన దృష్టి, గొప్ప లక్ష్యం, దృఢ సంకల్పం మరియు సమర్థవంతమైన వ్యూహం అనివార్యం

**- తెలంగాణ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రసన్న కుమార్ శర్మ**

**హైదరాబాద్ వెలుతురు జనవరి 24:**



నాయకుడిగా ఎదగాలనుకునే వ్యక్తికి స్పష్టమైన దృష్టి, గొప్ప లక్ష్యం, దృఢ సంకల్పం మరియు సమర్థవంతమైన వ్యూహం అనివార్యమని తెలంగాణ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ శర్మ అన్నారు.దనాయకుడు తన రాజకీయ ప్రస్థానంలో తాను ఎంచుకున్న నాయకులు, మిత్రులు తన ఆశయాలకు, విలువలకు ఎంతవరకు అనుకూలంగా ఉన్నారో ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వ్యక్తిగత కలలను ప్రజాసేవ ఆశయాలుగా మలుచుకుని, నిజాయితీగా పనిచేసే వారితో కలిసి ముందుకు సాగితేనే రాజకీయంగా నిలదొక్కుకోవచ్చని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఉన్నత పదవులు, బాధ్యతలు పొందాలంటే కష్టాలకు భయపడకుండా పనిచేయాల్సి ఉంటుందని, అలాగే తనకు మద్దతుగా ఉన్న పెద్ద నాయకులు నిజంగా ఎంతవరకు సహకరిస్తున్నారు అన్న విషయాన్ని కాలానుగుణంగా అంచనా వేయడం అవసరమని ఆయన స్పష్టం చేశారు. నాయకుడు చెప్పే ప్రతి మాట, చేసే ప్రతి పని నమ్మకంతో కూడినదిగా ఉండాలని, వ్యక్తిగత ప్రయోజనాలకు అతీతంగా పార్టీలోనూ ప్రజాజీవితంలోనూ నిష్పాక్షికంగా, నిజాయితీతో పనిచేసినప్పుడే ఆశించిన గమ్యాన్ని చేరుకోవచ్చని తెలిపారు. రాజకీయాల్లో జాగ్రత్తగా అడుగులు వేస్తూ, ప్రజాసేవనే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని ప్రజలతో మమేకమై స్నేహపూర్వకంగా పనిచేస్తే పార్టీ స్థాయిలోనే కాక ప్రభుత్వ స్థాయిలో కూడా తప్పకుండా మంచి ఫలితాలు వస్తాయని శ్రీ ప్రసన్న కుమార్ శర్మ అన్నారు.

# 14 ఏళ్లు సింగరేణిని దోచిన బీఆర్ఎస్‌కు ఇప్పుడు అకస్మాత్తుగా "నైతికత" గుర్తొచ్చిందా?

**- హరీష్ రావు లేఖ రాజకీయ డ్రామా మాత్రమే**

**-మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయిలపల్లి**

**హైదరాబాద్ వెలుతురు జనవరి 24:**



సింగరేణి కోల్ మైన్స్ టెండర్ల అంశంపై బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి రాసిన లేఖ, అలాగే నిన్న మీడియాకు చేసిన వ్యాఖ్యలు రాజకీయ డ్రామా, బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నం, ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్ర మాత్రమే అని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయిలపల్లి తీవ్రంగా విమర్శించారు. 14 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో సింగరేణి సంస్థను రాజకీయ కాంట్రాక్టర్ల ఏటీఎంగా మార్చిన వారు ఇప్పుడు అకస్మాత్తుగా "స్కామ్" అంటూ మాట్లాడటం అత్యంత హాస్యాస్పదం అని ఆమె ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పాలనలో సింగరేణి సంస్థలో కోల్ బ్లాక్ కేటాయింపుల్లో అవకతవకలు, ఓవర్‌బర్డెన్ టెండర్లలో మానిప్యులేషన్, రాజకీయ కాంట్రాక్టర్ల రాజ్యం, కమీషన్ల వ్యవస్థ, సింగరేణి లాభాలను కొద్ది మంది జేబుల్లోకి మళ్లించిన చరిత్ర అన్నీ తెలంగాణ ప్రజలకు తెలిసిన నిజాలే అని ఆమె పేర్కొన్నారు. అలాంటి బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన పారదర్శక టెండర్ విధానాన్ని భరించలేక, ఆరోపణల రాజకీయానికి దిగడం వారి అసలైన భయాన్ని స్పష్టంగా బయటపెడుతోంది అని డా. రేఖ బోయిలపల్లి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిలో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజాస్వామ్య నియంత్రణ తీసుకొచ్చింది. దీంతో పాత దోపిడీ వ్యవస్థ కూలిపోవడంతో బీఆర్ఎస్‌కు గుండెల్లో మంట మొదలైందని ఆమె వ్యాఖ్యానించారు. [illegible] విధానం పారదర్శకతకు ప్రతీక. బీఆర్ఎస్ టెండర్ సంస్కృతి దోపిడీ రాజకీయాలకు నిదర్శనం. హరీష్ రావు గారు ఆరోపణలు చేయడానికి ముందు తమ పాలనలో జరిగిన కోల్ మైన్స్ లావాదేవీలపై, తమ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన కాంట్రాక్టులపై, సింగరేణి నష్టాలకు బాధ్యులెవరో తెలంగాణ ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ బీఆర్ఎస్ కాంట్రాక్టర్ల ఆస్తి కాదు .తెలంగాణ ప్రజల సంపద. కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శక పాలన, జవాబుదారీ పాలన, ప్రజా ధనం రక్షణ ఈ మూడు మూల సూత్రాలతో ముందుకు సాగుతోందని ఆమె తెలిపారు. బీఆర్ఎస్ దోపిడీ రాజకీయాలకు కాలం చెల్లింది. తెలంగాణలో ఇక ప్రజాపాలన ప్రారంభమైంది అని డా. రేఖ బోయిలపల్లి స్పష్టం చేశారు.

# ఫర్నీచర్ మాల్‌లో అగ్నిప్రమాదంపై మంత్రి పొంగులేటి దిగ్భ్రాంతి

**- సహాయక చర్యలు ముమ్మరం చేయాలని సూచన**

**- సంఘటనపై పూర్తిస్థాయి నివేదికకు ఆదేశం**

**- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**హైదరాబాద్ వెలుతురు జనవరి 24:**





నాంపల్లి స్టేషన్ రోడ్ ఫర్నిచర్ మాల్‌లో శనివారం జరిగిన భారీ అగ్ని ప్రమాదంపై రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈమేరకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ తో ఫోన్‌లో మాట్లాడిఅగ్ని ప్రమాదానికి గల కారణాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంటలు వ్యాపించకుండా పక్క భవనాలు ఖాళీ చేయాలని ఆదేశించారు. పోలీస్, ఫైర్ అధికారుల సమన్వయంతో సహాయక చర్యలు వేగవంతం చేయాలన్న మంత్రి పొంగులేటి అదనపు ఫైర్ ఇంజిన్స్‌తో మంటలు అదుపులోకి తీసుకురావాలని ఆదేశించారు. అంతేగాక ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్ తో మాట్లాడి ఘటనా స్థలానికి వెళ్లాలని ఘటనపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బాధితులను వెంటనే ఆదుకోవాలని అధికారులకు సూచించారు.

## ప్రధానమంత్రి ఆదేశాల మేరకు... 'వికసిత్ భారత్ 2047' సాధన లక్ష్యంగా నిర్దిష్ట కాలపరిమితిలో ఉద్యోగ మేళాలు

**- చాంద్రాయణగుట్టలోని సీఆర్‌పీఎఫ్ గ్రూప్ సెంటర్‌లో 18వ విడత ఉద్యోగ మేళా**

**- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**










**హైదరాబాద్ వెలుతురు 24 జనవరి, 2026:**

కేంద్ర ప్రభుత్వం 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించే ప్రయత్నాల్లో భాగంగా అన్ని మంత్రిత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడానికి నిర్దిష్ట కాలపరిమితితో నియామక ప్రక్రియలను చేపడుతోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని చాంద్రాయణగుట్టలో గల సీఆర్‌పీఎఫ్ గ్రూప్ సెంటర్‌లో శనివారం నిర్వహించిన 18వ విడత ఉద్యోగ మేళాలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రాల్లో నియామక ప్రక్రియ క్రమబద్ధీకరణ, వేగవంతం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు 2022 నుంచి రోజ్‌గార్ మేళాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. "కొత్తగా ఉద్యోగాల్లో నియమితులైన యువత వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తారు" అని ఆయన అన్నారు. ప్రభుత్వ రంగంలో ఖాళీలను భర్తీ చేయడమే కాకుండా... అంకుర సంస్థలను ప్రోత్సహించడం, కొత్త పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా ప్రైవేట్ రంగంలోనూ ఉపాధి కల్పనను పెంచడంపై కేంద్రం దృష్టి సారించిందని ఆయన తెలిపారు. "ప్రస్తుత ప్రపంచ అనిశ్చితుల మధ్య ప్రపంచ దేశాలకు భారత్ నమ్మకమైన గమ్యస్థానంగా ఉంది. ఆయా దేశాల నుంచి వచ్చే కొత్త పెట్టుబడులు మన దేశంలో ఉద్యోగాలను సృష్టించడంలో సహాయపడతాయి" అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 213 మంది అభ్యర్థులకు కేంద్ర మంత్రి నియామక పత్రాలను అందజేశారు. సీఆర్‌పీఎఫ్‌లో 179, ఎస్ఎస్‌బీలో 5, ఐటీబీపీలో 16, బీఎస్ఎఫ్‌లో 5, ఐఎఫ్ఎల్‌యూలో 1, ఐఐటీ–హైదరాబాద్‌లో 3, బ్యాంక్ ఆఫ్ బరోడాలో 1, విద్యా మంత్రిత్వ శాఖలో 3 ప్రొఫెసర్ పోస్టులు వీటిలో భాగంగా ఉన్నాయి. ఉద్యోగం పొందిన వారిలో 15 మంది మహిళలు ఉన్నారు. సౌత్ జోన్ మెడికల్ ఐజీ గణేష్ చంద్ర పాడి, హైదరాబాద్ సెంటర్ డీఐజీ ఉదయ భాస్కర్ బిల్లా, కమాండెంట్ మోహన్ దాస్ కోబ్రుగాడే సహా సీనియర్ సీఆర్‌పీఎఫ్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 18వ రోజ్‌గార్ మేళాను దేశవ్యాప్తంగా 45 ప్రదేశాల్లో నిర్వహించారు. దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి కొత్తగా నియమితులైన 61,000 మంది అభ్యర్థులు... హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆరోగ్యం–కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల విభాగం, ఉన్నత విద్యా విభాగం సహా భారత ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాల్లో చేరనున్నారు.

# యువతకు భరోసా, ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చే వేదిక ఉద్యోగ మేళా

## హైదరాబాద్‌లోని నేషనల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ అకాడమీలో (ఎన్ఐఎస్ఏ) 18వ విడత ఉద్యోగ మేళా





**హైదరాబాద్, వెలుతురు 2026 జనవరి 24**

హైదరాబాద్‌లోని హకీంపేటలో ఉన్న నేషనల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ అకాడమీలో (ఎన్ఐఎస్ఏ) శనివారం నాడు జరిగిన 18వ ఉద్యోగ మేళాకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ హాజరయ్యారు. వివిధ కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, విభాగాలకు కొత్తగా ఎంపికైన వారికి ఆయన నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ బండి సంజయ్ మాట్లాడుతూ.. దేశ యువత పట్ల ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీకి అపారమైన శ్రద్ధ, ప్రేమ ఉన్నాయన్నారు. ఇంతకు ముందు నిర్వహించిన 17 ఉద్యోగ మేళాల ద్వారా యువతకు 11 లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను ప్రభుత్వం అందించిందని ఆయన పేర్కొన్నారు. 18వ ఉద్యోగ మేళాలో భాగంగా దేశవ్యాప్తంగా మరో 61,000 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు ఉద్యోగ మేళా అనేది భరోసా, ఆత్మవిశ్వాసం, బలాన్ని ఇచ్చే వేదికగా నిలుస్తుందని.. ఇది వారు చదువులు, వృత్తిని అంకితభావంతో కొనసాగించేలా ప్రేరేపిస్తుందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్‌ను ప్రకటిస్తూ సకాలంలో నియామకాలను చేపడుతోందని ఆయన తెలిపారు. ఒక్క ఆరోపణ కూడా లేకుండా 11 లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను అందించడం.. నియామక ప్రక్రియ పారదర్శకత, నిష్పక్షపాత, విశ్వసనీయతను తెలియజేస్తోందని ఆయన అన్నారు. కేవలం జీతం కోసమే కాకుండా దేశం, సమాజానికి అంకితభావం, స్ఫూర్తితో సేవ చేయాలని ఎంపికైన కొత్త ఉద్యోగులను శ్రీ బండి సంజయ్ కుమార్ కోరారు. వికసిత్ భారత్ – 2047 దార్శనికతతో దేశాన్ని అభివృద్ధి చెందినదిగా మార్చేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ జాతీయ లక్ష్యాన్ని సాధించడంలో కొత్త ఉద్యోగులు చురుగ్గా సహకరించాలని పిలుపునిచ్చారు. కొత్తగా ఎంపికైన 61,000 మంది ఉద్యోగులకు నియామక పత్రాలను పంపిణీ చేయడానికి దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో 18వ ఉద్యోగ మేళాను నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎన్ఐఎస్ఏలో మొత్తం 238 మంది అభ్యర్థులు నియామక పత్రాలను అందుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో ఉద్యోగ మేళాలను ఉద్దేశించి ప్రసంగించారు. నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు ఈ ఉద్యోగాన్ని పొందేందుకు కష్టపడ్డ తీరు, అనుభవాలను పంచుకున్నారు. వేగవంతమైన, నిష్పక్షపాతమైన, పారదర్శకమైన నియామక ప్రక్రియ పట్ల కేంద్ర ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐఎస్ఏ డైరెక్టర్ శ్రీ డీ.పీ. పరిహార్, ఎన్ఐఎస్ఏ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ అనిల్ దామోర్ పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్త రగడకు నాంది పలికిన కాంట్రాక్టర్లు...!

**- మొద్దు నిద్ర వదలకుంటే సీఎం కాన్వాయ్ అడ్డుకు పిలుపు...!**

**- కాంట్రాక్టర్ల జీవితంతో ప్రభుత్వ చలగాటం...!**

**- 350 కోట్లకు పైగా ప్రభుత్వ బకాయిలు...!**

**- బలిపీఠంపై 500మంది కాంట్రాక్టర్ల జీవితాలు...!**

**- గత ప్రభుత్వంపై నెపం...! ప్రస్తుత ప్రభుత్వ పైశాచికం...!**

**- పోస్ట్ మ్యాన్లమంటూ చేతులెత్తేసిన కలెక్టర్లు....!**

**- ఎవరినీ అడగలేక రాష్ట్ర వ్యాప్తంగా బడులకు తాళం..?**

**- గత మూడేళ్లుగా కాంట్రాక్టర్లకు మొండి చెయ్యి....!**

**- చావే శరణ్యం అనే పరిస్థితి లో కాంట్రాక్టర్ల కుటుంబాలు...!**

**- కోట్ల రూపాయాల మిత్తిల భారంతో ఆత్మహత్యలకు యత్నం...!**






**హైదరాబాద్ వెలుతురు జనవరి 24, 2026:**

తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టర్ల బ్రతుకులు అగమ్యగోచరంగా మారాయి. మన ఊరు మన బడి కార్యక్రమం పేరు మీద గత ప్రభుత్వం దాదాపుగా 500 పాఠశాలల భవనాలకు ఆన్లైన్ టెండర్లు పిలవగా అనేకమంది చిన్న చిన్న కాంట్రాక్టర్లు ఆన్లైన్ లో టెండర్లు వేసి పనులు దక్కించుకొని శరవేగంగా పనులు పూర్తి చేశారు. అయితే పనులు పూర్తి అయిన వెంటనే మూడు నెలల్లో డబ్బులు ఇస్తామని ఆశ చూపి వారి జీవితాలను అడియాషాలు చేసింది గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం. పోనీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయినా వీరిని అందుకుంటుందేమోనని ఎంత ఎదురు చూసినా ఒంటె పెదవికి నక్క ఆశించిన చందంగా వారి జీవితాలతో చదరంగం ఆడుతుంది ఈ ప్రభుత్వం. ఇక కలెక్టర్లను కాళ్ళు మొక్కినా కనికరం రాకపోవటంతో సీఎం రేవంత్ రెడ్డిని, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్కని సైతం కలిసి వారి గోడును వెళ్ళబోసుకున్నారు. అయినా చలించక పోవటంతో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలకు తాళంవేసే సాహసానికి సైతం తెరలేపారు బాధిత కాంట్రాక్టర్లు. అయినా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేకపోవటం విడ్డూరం. ఇదిలా ఉంటే వీరు నిర్మించిన పాఠశాల భవనాలకు రంగులు వేసిన బడా కాంట్రాక్టు కంపెనీలకు మాత్రం ఎప్పటి బిల్లులు అప్పుడు ఇచ్చినట్టుగా కూడా తెలవటం విశేషం. అంటే ఈ ప్రభుత్వ పెద్దలు కొందరు బడా కంపెనీలతో దోస్తాన్ బ్రతుకు దెరువుకు అడుగులు వేసిన చిన్న కాంట్రాక్టర్ల జీవితాలకు అసలు బిల్లులు ఇవ్వకపోగా వడ్డీల భారం మోపటంతో వారి జీవనమే అత్యంత దారుణం అనేది కాంట్రాక్టర్ల వర్ణించలేని వడ్డీల వ్యధకు ఆత్మర్పనలే అత్యంత కీలకం అనే దుస్సాహసం సైతం లేకపోలేదనటం వారి అసహన పరిస్థితికి అర్ధం అని వారు చెప్పటం వారి దయనీయ పరిస్థితికి నిదర్శనం అని చెప్పవచ్చు. ఇంత జరిగినా అడ్మినిస్ట్రేషన్ లో అందలం పై ఉన్న కలెక్టర్లు సైతం మేము పోస్ట్ మ్యాన్లమే అని చేతులెత్తేయటం దారుణం అనేది ఈ వ్యతిరేఖతకు నాంది అని చెప్పవచ్చు. ఎందుకంటే రాష్ట్ర వ్యాప్తంగా 33జిల్లాలలో పనిచేసిన కాంట్రాక్టర్ ల టెండర్ ప్రక్రియ తదనంతరం ప్రతి కలెక్టర్ పనుల శరవేగంపై ప్రతి నిత్యం వీడియో కాన్ఫరెన్స్ ల్లో అనేక సందర్భాలలో ప్రగల్భాలు సైతం పలికిన పరిస్థితులు అనేకం అనేది కాంట్రాక్టర్ల వాదన. ఇప్పటికైనా ప్రభుత్వం దిగి వచ్చి బిల్లులు చెల్లిస్తేసరి లేకుంటే ఖచ్చితంగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన సెగలతోపాటు పాఠశాలల ముందు వారి జీవితాలను అర్పించేందుకు సైతం వెనకడుగు వేయబోము అనేది అందరి వాదన.

## నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్‌లో ఫర్నీచర్ స్టాక్

**- అందుకే మంటలు ఆర్పడానికి ఇబ్బందులు**


**- అగ్నిప్రమాదంపై ఫైర్ డీజీ విక్రమ్ సింగ్ మాన్**

**హైదరాబాద్,జనవరి24 వెలుతురు:**

తీవ్ర కలకలం రేపిన నాంపల్లి ఫర్నిచర్ షాపు అగ్నిప్రమాదంపై ఫైర్ డీజీ విక్రమ్ సింగ్ మాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారంమీడియాతో మాట్లాడుతూ.. ఇది చాలా పెద్ద ప్రమాదమని.. మంటలు అదుపు చేయడం చాలా కష్టంగా మారిందని అన్నారు . ఫైర్ సిబ్బంది, రెస్క్యూ టీమ్స్ చాలా కష్టపడి మంటలను అదుపులోకి తెచ్చాయని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ లో మొత్తం స్టాక్ స్టోర్ చేశారని ప్రమాద తీవ్రత పెరగడానికి ఇదే కారణమని విక్రమ్ సింగ్ మాన్ అన్నారు. బేస్మెంట్ 1,2 పార్కింగ్ కోసం ఉపయోగించాలి..కానీ బిల్డింగ్ యాజమాన్యం నిబంధనలను పాటించలేదని అన్నారు. తమతో పాటు ఎన్డీఆర్ఎఫ్ కూడా సహాయక చర్యలో పాల్గొంటుందని..మరో రెండు గంటలో రేస్క్యూ పూర్తి అయ్యే అవకాశం ఉందని అన్నారు. బస్మెంట్ లోనికి వెళ్ళడానికి మార్గం లేదని.. అదుకే ఆలస్యమైందని అన్నారు. బేస్మెంట్ లోకి వెళ్లేందుకు మార్గం లేకపోయినా డ్రిల్ చేసుకుంటూ బ్రేక్ చేసి వెళ్తున్నామని అన్నారు. రెస్క్యూ ఆపరేషన్ ప్రమాదం గురించి పూర్తి సమాచారం తెలియజేస్తామని అన్నారు విక్రమ్ సింగ్ మాన్. ఇదిలా ఉండగా.. సెల్లార్ లో చిక్కుకున్నవారిని బయటికి తెచ్చేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చిందన్నారు.

# సంపాదకీయం.. తల్లిదండ్రులూ.....తస్మాత్ జాగ్రత్త !

భారతీయ విద్యావిధానం మనిషి మేధావిని భాషించేలా..ప్రపంచాన్ని శాసించేలా ఉండేది. అన్నిరంగాల్లో విద్యార్థులను ఆరితేరేలా చేసే మన విద్యావిధానం పాతపడి పోయింది. ఎందుకంటే దానిని పాతరేశారు. బ్రిటిషర్ల హయాంలో మెకాలే విద్యావిధానంతో మన విద్యావ్యవస్థ భ్రష్టుపట్టిపోయింది. అందుకే సమాజం లో నైపుణ్యత, నాణ్యత లేని విద్యను గడిస్తున్న విద్యార్థులు కోకొల్లలుగా పుట్టుకు వస్తున్నారు. వారికి నైపుణ్యాలు లేక ఎక్కడా రాణించడం లేదు. ఒళ్లు వంచి పనిచేసేందుకు ముందుకు రావడం లేదు. దీంతో మనదేశంలో కోటళ్లల్లో నిరుద్యోగులు పెరిగి పోతున్నారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో అవకాశాలు దండిగా ఉన్నా..బిటెక్, ఎంటెక్‌లు చదివిన వారంతా ఇలాంటి పనులకు రాలేకపోతున్నారు. చదువు వేరు వృత్తి వేరు అన్న విధంగా ఆలోచించే ధోరణి కానరావడం లేదు. భారతీయుల మేధస్సు అమోఘం, అద్భుత మని ప్రపంచం ఎప్పుడో గుర్తించింది. ఇప్పటికీ విదేశాల్లో రాణిస్తున్నది కూడా మనవారే. ముఖ్యంగా ఇంగ్లీష్, మ్యాథ్, సైన్స్ తదితర రంగాల్లో అద్భుత ప్రదర్శనను కనబరుస్తున్నాం. అయితే ఈ దిశగా మానవవనరులను అభివృద్ధి చేసుకునేలా విద్యావిధానం రావడం లేదు. సమాజంలో విలువలు పడిపోవడానికి, యువతలో నైపుణ్యాలు లేకపోవడం కూడా విద్యావిధాన లోపంగానే గుర్తించాలి. అత్యాధునిక ఫోన్లు, ఇంటర్నెట్, సోషల్ మీడియా ప్రభావంతో విద్యార్థుల్లో నైపుణ్యత కొరవడింది. ప్రతిదానికి గూగుల్‌లో వెతికేస్తున్నారు. అలాగే గంటలతరబడి సెల్ ఫోన్లకు అతుక్కు పోతున్నారు. అలవాట్లో భాగంగా యువత పోర్న్ వీడియోలు తిలకి స్తున్నారు. జూదాలకు బానిసలు అవుతున్నారు. అర్థాంతరంగా తనువులు చాలిస్తున్నారు. నిజానికి ఇదో సామాజిక రుగ్మత. దీనిని మార్చాలంటే అక్షరాభ్యాసం నుంచే క్రమశిక్షణ అలవర్చాలి. విద్యారంగాన్ని బలోపేతం చేయాలి. విలువలతో కూడిన విద్యను నేర్పాలి. లేకుంటే మరింతగా సమాజం దెబ్బతినగలదు. ఎందుకంటే ప్రస్తుతం పిల్లలంతా సెల్ ఫోన్లకు అలవాటు పడ్డారు. చిన్న పిల్లవాడిని బుజ్జగించడానికి, అన్నం పెట్టడానికి కూడా సెల్ ఫోన్ వాడేస్తున్నాం. దీంతో పిల్లల్లో మానసిక పరిపక్వత లోపించి, తరగతి గదిలో పరధ్యానంగా వుండిపోతున్నారు. ఆటస్థలంలోనూ నిశ్శబ్దంగా వుంటున్నారు. చురుకుగా, రాటులేదలే కపోతున్నారు. పాఠాలు ఇప్పుడు చాలా చోట్ల స్క్రీన్ల మీద చెబుతు న్నారు. పిల్లలు వీటిని చూస్తూ టీచర్ల వైపు చూడ్డమే మానేశారు. వారితో సంభాషించడం లేదు. పరస్పర అవగాహన లోపిస్తోంది. దీంతో పిల్లలు టీచర్లు ఒకరికి ఒకరు దూరమైపోతున్నారు. తీరిక సమయాల్లో పిల్లలు వాళ్లలో వాళ్లు కూడా మాట్లాడు కోవడం మానేస్తున్నారు. ఇప్పటి పిల్లలది ఏదో ఒక కొత్త లోకమనిపిస్తోంది. మన కుర్రకారు యవ్వనమంతా అశాంతి, చిరాకు, ఆందోళన, ఒంటరి తనాలతో నిండిపోతోంది. తరగతి గది, బడి వాతావరణమంతా యాంత్రికంగా మారింది. పుస్తకాలూ చదవకుండా, గ్రంథపఠనం లేకుండా, పరిసరాల పై అవగాహన లకుండా, చుట్టూ ఏం జరుగుతుందో తెలియకుండా చదివేసి పట్టాలు పుచ్చుకుంటున్నారు. మన తినే అన్నం ఏ ధాన్యం ద్వారా వస్తుందో కూడా తెలియడం లేదు. పాలు ఎలా వస్తాయో తెలియడం లేదు. సెల్‌ఫోన్ పిచ్చిలో పడి మనిషికి మనిషికీ మధ్య అనుబంధాన్ని కోల్పోతున్నారు. నిజానికీ దేశంలోని పిల్లలందరికీ విజ్ఞానం దక్కాలి. వాళ్ల సామర్థ్యాలన్నీ వెలికి రావాలి. వారి మేధస్సుకు పదును పెట్టాలి. ఇవన్నీ కూడా పాఠశాలలో బోధనా తీరుతో..అదికూడా మన ప్రాచీన పద్ధతుల ద్వారానే సాధ్యం అవుతుంది. దీనికి ప్రభుత్వాలదే ప్రధాన బాధ్యత. పాలకుల ఓటు బ్యాంక్ రాజకీయాలకు విద్యావ్యవస్థ బలయిపోతోంది. చిన్ననాటి నుంచే కులాల కుంపట్లను రాజేస్తున్నాం. ఇక కులరహిత సమాజం ఎక్కడ పోతుందన్న ఆలోచన చేయడం లేదు. మనం మన పిల్లలకు కావలసిందంతా ఇస్తున్నామనుకుంటున్నాం. విస్తృత ప్రపంచాన్ని వారి ముందు తెరిచి పెడుతున్నామనుకుంటున్నాం.కానీ అది ఎలాంటి విపరిణామాలకు దారితీస్తున్నదో గ్రహించడం లేదు. నగరాల్లో ఉన్న సెంట్రల్ సిలబస్, కేంబ్రిడ్జ్ వంటి స్కూళ్లతో పోల్చుకుంటే ఇప్పటికీ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకే కొంత జనరలం నాలెడ్జ్ అబ్బుతోంది. సెల్‌ఫోన్ కారణంగా మన పిల్లలు మానసిక రుగ్మతకు లోనవుతున్నారు. దీనికితోడు పిజ్జాలు, బర్గర్లు, చిప్స్, కూల్ డ్రింక్స్ లాంటి చెత్త తిండి వల్ల ఊబకాయం పెరిగి అనేక రకాల రోగాలు చేరుతున్నాయి. టీనేజర్లలో ఆత్మహత్యా ప్రయత్నాలు పెరిగాయి. ఒక అధ్యయనం ప్రకారం ప్రతి ముగ్గురు బిడ్డల్లో ఒకరికి కంటి సమస్య తలెత్తు తోంది. ఒకరకంగా ఇదంతా మనం తెచ్చిపెట్టుకున్న సమస్య. ఎక్కువ కాలం ఫోన్లపై గడపడం, బ్లూ లైట్లు, నిద్ర లేమి, ఆటల కొరత ఇవన్నీ మనం కోరి తెచ్చుకొన్న ఉపద్రవాలు. కంటి జబ్బులతో ఇది ఆగడం లేదు. ఈ ఫోన్ల పుణ్యమా అని మన పిల్లలు డ్రగ్స్ బారిన పడుతున్నారు. హింసాత్మకంగా మారుతున్నారు. పోర్న్ వీడియోలకు బానిసలవుతున్నారు. వారి ప్రవర్తనలో తీవ్రమైన మార్పులొస్తున్నాయి. బస్సుల్లో, రైళ్లలో ప్రయాణించే మన చంటిపిల్లలు కూడా ఫోన్లకు అతుక్కుపోతున్నారు. కిటికీ లోంచి బయటికి చూడ్డం లేదు. అక్కడ వారికే కొత్త లోకమూ కనపడ్డం లేదు. విచిత్రంగా పసిబిడ్డలకు కూడా ప్రపంచం మూసుకుపోతోంది. ఇంతకంటే విషాదం మరోటి ఉండదు. కోవిడ్ రోజుల్లో మనం చెప్పిన ఆన్‌లైన్ పాఠాలు కూడా వారిని మరింతగా ఫోన్లకు బానిసల్ని చేశాయి. మనకు తెలియకుండానే మన పిల్లలు మానసికంగా బలహీనులై పోయారు. టెక్నాలజీ ఏదో గొప్పదనీ, దీన్ని చిన్నప్పటి నుంచే పిల్లలకందించాలనీ మనమనుకుంటే అది పిల్లల్ని బడికి, కుటుంబానికి, చివరకు స్వతంత్ర ఆలోచనలకు కూడా దూరం చేసింది. ఇప్పుడు కోవిడ్ లేదు. అయినా సెల్ ఫోన్ల జాడ్యం మాత్రం కొనసాగుతోంది. దీనికి దూరం చేయడం కోసం పిల్లల్లో మానసిక పరివర్తనకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. సమతు ఆహారం ఇవ్వాలి. వ్యాయామం, నడకను ప్రోత్సహించాలి. ఇలా మనమంతా మన ప్రాచీన అలవాట్లను ముందుకు తెచ్చుకుంటే తప్ప మనుగడ సాగించడం కష్టం. తల్లిదండ్రులు ఈ బిజీ లైఫ్‌లో పిల్లల మనుగుడ గురించి ఆలోచించడం లేదు. ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పాఠశాలల్లో వ్యాపారధోరణి పెరిగింది. అందుకే మనమే మారాలి. పిల్లల కోసం సమయం కేటాయించాలి. ఇంటినుంచే మార్పు రావాలి.




## అమెరికాను కుదిపేస్తున్నమంచు తుఫాన్

**- ఎమర్జెన్సీ ప్రకటించిన పలు రాష్ట్రాలు**

**- 4,800 విమాన సర్వీసులు రద్దయినట్లు వెల్లడి**



**వాషింగ్టన్,జనవరి24( వెలుతురు):**

అమెరికాను భారీ మంచు తుపానుతాకింది. దీంతో పలు రాష్ట్రాల్లో భారీస్థాయిలో మంచు, వర్షంతోపాటు అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రస్తుతం టెక్సాస్, ఓక్లహోమాపై మంచు తుపాను పంజా విసురుతోంది. మంచు తుపాను కారణంగా అమెరికాలోని 20 కోట్ల మందికి పైగా ప్రజలు ప్రభావితం కానున్నట్లు అధికారులు వెల్లడించారు. అవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని హెచ్చరికలు జారీ చేశారు. ఈ భీకర తుపాను కారణంగా పలు రాష్ట్రాల్లో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలిగినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. శనివారం నాటి 3,200 విమాన సర్వీసులు, ఆదివారం నాటి 4,800 విమాన సర్వీసులు రద్దయినట్లు సైలట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ ఫ్లైట్‌అవేర్ వెల్లడించింది. మున్ముందు ఈ పరిస్థితి మరింత తీవ్రతరమయ్యే అవకాశం ఉండడంతో పెద్దసంఖ్యలో రవాణా సర్వీసులకు అంతరాయం కలగొచ్చని అంచనా వేసింది. వాతావరణ హెచ్చరికలతో అమెరికాలోని రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. కెంటకీ, వర్జీనియా, కాన్సస్, ఆర్కాన్సాస్, జార్జియా, మిసిసిపి సహా పలు రాష్ట్రాలు ఎమర్జెన్సీ విధించాయి. మిసిసిపి, ఫ్లోరిడా వంటి దక్షిణాది రాష్ట్రాల్లోనూ ప్రమాదకర చలి వాతావరణం ఉంటుందని.. మిస్సోరి, ఇల్లినోయిాలలోనూ భారీ మంచు కురిసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ప్రతికూల వాతావరణం కారణంగా అనేక ప్రాంతాల్లో రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడనుందని, వాహనదారులు మంచులోనే చిక్కుకుపోయే ప్రమాదం ఉందని, అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. ఇది ఈ దశాబ్దిలోనే అతి తీవ్రమైనదిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## డోనాల్డ్ ట్రప్ నిర్ణయాలతో మార్కెట్లలో అనిశ్చితి

**- బంగారం ధరలకు అదే కారణమంటున్న నిపుణులు**

**న్యూఢిల్లీ,జనవరి24( వెలుతురు):**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలతో ఇన్వెస్టర్లు సురక్షిత పెట్టుబడి సాధనాలైన బంగారం, వెండి వైపు మళ్లుతున్నారు. దీంతో, వీటికి డిమాండ్ అంతకంతకూ పెరుగుతూ ధరలు చుక్కలనంటుతున్నాయి. అన్ని దేశాల్లో ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. భారత్‌లో గురువారం తగ్గినట్టే తగ్గిన ధరలు శుక్రవారం ఒక్కసారిగా భగ్గుమన్నాయి. 10 గ్రాముల మేలిమి బంగారం రూ.2800 మేర, కిలో వెండి రూ.20 వేల మేర పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం 6.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,59,720గా ఉంది. 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం రూ.1,46,410 వద్ద కొనసాగు తోంది. విజయవాడ, వైజాగ్‌లల్లో కూడా ధరలు దాదాపుగా ఇదే స్థాయిలో కొనసాగుతున్నాయి. ముంబైలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం అత్యల్పంగా రూ.1,54,320 వద్ద ట్రేడవుతోంది. నగరంలో వెండి ధరలు కూడా శుక్రవారం అమాంతం పెరిగాయి. ప్రస్తుతం కిలో వెండి రూ.3.60 లక్షలుగా ఉంది. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా ధరలు తారస్థాయికి చేరుకున్నాయి. ఔన్స్ 24 క్యారెట్ బంగారం స్పాట్ ధర 4,989 డాలర్లు చేరింది. ఔన్స్ వెండి ధర 103 డాలర్ల వద్ద తచ్చాడుతోంది. అమెరికా కేంద్ర బ్యాంకు ఫెడరల్ రిజర్వ్‌పై ట్రంప్ మరోమారు విమర్శలు గుప్పించడంతో మార్కెట్ సెంటిమెంట్ దెబ్బతింది. దీంతో, ప్రభుత్వ బాండ్స్, కరెన్సీలను కాదనుకుంటున్న ఇన్వెస్టర్లు సురక్షిత పెట్టుబడి సాధనాలైన బంగారం, వెండి వైపు మళ్లుతున్నారు. ఫలితంగా ధరలు ఊహించని రీతిలో పెరుగుతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఇక పారిశ్రామికంగా ఉపయోగించే వెండి ధరల్లో పెరుగుదల బంగారాన్ని మించిపోతోంది. గత 12 నెలల్లో సిల్వర్ ధరలు 200 శాతం మేర పెరగ్గా బంగారం ధరలు 80 శాతం మేర పెరిగాయి.

## చైనాకు బలైపోతావ్ జాగ్రత్త !

**- కెనడాను హెచ్చరించిన ట్రంప్**



**వాషింగ్టన్,జనవరి24( వెలుతురు):**

మిసైల్ రక్షణ వ్యవస్థ గోల్డెన్న్ డోమ్ ఏర్పాటు ప్రతిపాదనలను కెనడా వ్యతిరేకిస్తుండటంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదో ఒక రోజు కెనడా చైనాకు బలైపోతుందని వ్యాఖ్యానించారు. చైనాతో దౌత్య, వాణిజ్య బంధాల బలోపేతానికి కెనడా ప్రయత్నిస్తున్న తరుణంలో ట్రంప్ ఈ హెచ్చరిక చేయడం గమనార్హం. గ్రీన్‌లాండ్‌కు రక్షణగా గోల్డెన్ డోమ్ ఏర్పాటును కెనడా వ్యతిరేకిస్తోంది. కెనడాకూ ఈ వ్యవస్థతో రక్షణ లభించే అవకాశం ఉన్నా అడ్డుకుంటోంది. ఇది చాలదన్నట్టు వారు చైనాతో వాణిజ్యానికి మొగ్గుచూపుతున్నారు. ఒప్పందం కుదిరిన మొదటి సంవత్సరం లోనే వారు చైనాకు ఆహారమైపోతారని తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్ ద్వారా ట్రంప్ హెచ్చరించారు. అమెరికా భద్రతకు గ్రీన్‌లాండ్ కీలకంగా మారిందని చెబుతున్న ట్రంప్ అక్కడకు కూడా గోల్డెన్ డోమ్ రక్షణను విస్తరిస్తామని చెబుతున్నారు. అయితే, కెనడా మాత్రం ట్రంప్ ప్రతిపాదనను వ్యతిరేకిస్తోంది. గోల్డెన్ డోమ్ ప్రతిపాదన తమ ప్రాదేశిక సమగ్రతను ఉల్లంఘించేలా ఉందని అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. చైనాతో వాణిజ్య సంబంధాలు మెరుగుపరుచుకునేందుకు కూడా కెనడా ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో ట్రంప్ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలను కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కెనడా, అమెరికాల మధ్య కొంత కాలంగా అసలేమాత్రం పొసగని విషయం తెలిసిందే. ఇక దావోస్ వేదికగా జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం సమావేశాల్లో ఇరు దేశాల మధ్య ఎడం మరింత పెరిగింది. ట్రంప్ సారథ్యంలోని అమెరికా ప్రభుత్వ తీరును కెనడా ప్రధాని కార్నీ ఎండగట్టారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో చట్టబద్ధ నియమాలకు కాలం చెల్లినట్టు కనిపిస్తోందని అన్నారు. దీంతో, ట్రంప్ కూడా అంతేఘాటుగా స్పందించారు. ఇంతకాలం అమెరికా ఇచ్చే అనేక ఉచితాలను అనుభవించిన కెనడా కాస్తంత కృతజ్ఞతతో మసులుకోవాలని అన్నారు. కానీ వారిలో కృతజ్ఞత కనిపించట్లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. తను ప్రతిపాదించిన గో÷-డలెన్ డోమ్‌తో కెనడాకు కూడా రక్షణ లభిస్తుందని అన్నారు. మిసైల్ దాడుల నుంచి రక్షణ కోసం అమెరికా ప్రభుత్వం గతేడాది తొలిసారిగా ఈ రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ఇజ్రాయెల్ ఏర్పాటు చేసుకున్న ఐరోన్ డోమ్ వ్యవస్థ స్ఫూర్తితో ఈ ప్రాజెక్టును ప్రతిపాదించారు. మొదట్లో దీన్ని ఐరన్ డోమ్ ఆఫ్ అమెరికాగా మీడియాలో పేర్కొన్నప్పటికీ ఆ తరువాత ప్రభుత్వం గో÷-డలెన్ డోమ్‌గా పేరు మార్చింది. ఇందుకు అయ్యే ఖర్చులో కొంత భాగాన్ని కెనడా ప్రభుత్వం భరిస్తే ఆ దేశానికి రక్షణ కల్పిస్తామని తెలిపింది.

## గణతంత్ర వేడుకల్లో తెలంగాణ ప్రత్యేకత

**- పరేడ్‌లో ఒగ్గుడోలు ప్రదర్శనకు అనుమతి**

**- ఢిల్లీ వేదికగా ప్రాక్టీస్ చేస్తున్న కళాకారులు**

**న్యూఢిల్లీ,జనవరి24( వెలుతురు):**

దేశ రాజధాని ఢిల్లీలో ఈ ఏడాది జరిగే 77వ గణతంత్ర వేడుకుల్లో ఈసారి తెలంగాణ బిడ్డలు ప్రత్యేకంగా నిలవబోతున్నారు. రాష్ట్రపతి, ప్రధాని, ఇతర దేశాధిపతుల ముందు తెలంగాణకే సొంతమైన కళారూపాన్ని ప్రదర్శించనున్నారు. ఇప్పటి వరకు ఎన్నో కళారూపాలు రిపబ్లికే డేలో పాల్గొన్నా, తొలిసారి ఒగ్గుడోలు విన్యాసానికి చోటు దక్కింది. ఈ ప్రదర్శన కోసం సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నుంచి ప్రఖ్యాత ఒగ్గు డోలు కళాకారుడు డాక్టర్ ఒగ్గు రవి బృందానికి ఆహ్వానం అందింది. దీంతో ఒగ్గు రవి నేతృత్వంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 30 మంది కళాకారులు ఈనెల 8నే ఢిల్లీకి చేరుకున్నారు. ఎముకలు కొరికే చలిలో దాదాపు 15 రోజులుగా కర్తవ్యపథ్ పై ప్రాక్టీస్ చేస్తున్నారు. సుమారు వంద మంది కళాకారులు దేశంలోని వివిధ కళారూపాలతో కలిపి, ఏక్ భారత్ అనే కాన్సెప్ట్ తో కళారూపాన్ని ప్రదర్శించనున్నారు. త్రివిధ దళాలు, పారా మిలటరీ బలగాలు, ఢిల్లీ పోలీస్ కంటింజెట్లకు ఏమాత్రం తీసిపోకుండా, కేవలం తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్‌సిసి విద్యార్థులు ఈసారి కవాతు చేయబోతున్నారు. ఎపి, తెలంగాణ నుంచి మొత్తం 133 మంది పాల్గొంటున్నారు. ఈ టీంను కవాడీ గూడకు చెందిన బీటెక్ మూడో ఏడాది విద్యార్థి భరత్ లీడ్ చేయబోతున్నాడు. డిసెంబర్ 27 న ఢిల్లీ వచ్చిన ఈ టీం దాదాపు నెల రోజులుగా కర్తవ్య పథ్ పై కవాతు చేస్తోంది. భారత గణతంత్ర దినోత్సవాల్లో తొలిసారిగా భారతీయ సినిమా అపూర్వమైన రీతిలో జాతీయ దృష్టిని ఆకర్షించనుంది. ప్రముఖ చలనచిత్ర దర్శకుడు సంజరు లీలా భన్సాలీ కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కోసం సినీ శకటాన్ని రూపొందించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ ఉత్సవాల్లో ప్రముఖ సినీ దర్శకుడు ఈ ప్రత్యేక సినీ శకటానికి ప్రాతినిధ్యం వహించడం విశేషం. 'భారత్ గాథ' అనే భావనతో తీసుకువస్తున్న ఈ శకటానికి కొత్తగా స్వరపరిచిన, ప్రముఖ గాయని శ్రేయా ఘోషల్ ఆలపించిన పాట తోడవుతుంది. జీవన సాంస్కృతిక కథనంగా సినిమా పట్ల భన్సాలీ దార్శనికతకు ఇదొక తార్కాణంగా నిలుస్తుంది.




## సైబర్ నేరగాళ్ల ఉచ్చులో హైదరాబాదీలు

**మయన్మార్-థాయి సరిహద్దుల్లో ముగ్గురు వ్యక్తులు**

**వ్యవహారాన్ని విదేశాంగ మంత్రి దృష్టికి తీసుకెళ్లిన అసద్**

**హైదరాబాద్,జనవరి24( వెలుతురు):**



విదేశాల్లో మంచి ఉద్యోగం ఇప్పిస్తామన్న సైబర్ నేరగాళ్ల మాటలు నమ్మి, హైదరాబాద్ కు చెందిన ముగ్గురు యువకులు థాయ్ ల్యాండ్- మయన్మార్ సరిహద్దులో చిక్కుకు పోయారు. యువకుల్లో ఒకరు ఉస్మాన్‌నగర్‌కు చెందిన వారు కాగా మరో ఇద్దరు మౌలాలీ, బంజారాహిల్స్‌లకు చెందిన వారు. బాధిత కుటుంబీకుల కథనం ప్రకారం.. ఆన్‌లైన్ ఇంటర్వ్యూలు నిర్వహించి, ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని నమ్మించిన సైబర్ ముఠా.. వీరిని 15 రోజుల క్రితం థాయ్‌లాండ్‌కు రప్పించుకుంది. అక్కడకు వెళ్లిన తర్వాత ఉద్యోగం ఇవ్వకుండా, మయన్మార్ సరిహద్దుల్లోని నిర్బంధ శిబిరాల్లో ఉంచి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. ఇదే విషయాన్ని బాధితులు తమ తల్లిదండ్రులకు సమాచారం అందించారు. బాధితుల్లో ఓ యువకుని తల్లి రెండు రోజుల క్రితం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీని కలిసి తన కుమారుడిని రక్షించాలని వేడుకుంది. దీనిపై స్పందించిన ఎంపీ.. విషయాన్ని విదేశాంగ మంత్రి జయశంకర్ దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌తో పాటు దక్షిణ భారత దేశం నుంచి మొత్తం 16 మంది ఇలాగే సైబర్ మోసగాళ్లు చేతిలో మోసపోయి అక్కడే చిక్కుకున్నారని, వారందరనీ సురక్షితంగా భారత్‌కు రప్పించాలని కోరారు.

# నిద్రావస్థలో మెదక్ జిల్లా రేగోడ్ మండల విద్యాశాఖ

**- గిరిజన విద్యార్థుల భవిష్యత్తుతో అధికారుల చెలగాటం!**

**- కలెక్టర్, డిఇఓ స్పందించాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం (బిహెచ్ఎస్ఎస్) డిమాండ్**



హైదరాబాద్ వెలుతురు జనవరి 24: మెదక్ జిల్లా, రేగోడ్ మండలంలోని పెద్దతండ డీఎస్టీ ప్రాథమిక పాఠశాలపై అధికారుల పర్యవేక్షణా లోపము, ఉపాధ్యాయుల నిర్లక్ష్యం వెరసి గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసానికి శాపంగా మారింది. పెద్దతండా డీఎస్టీ పాఠశాలలో కొనసాగుతున్న ఉపాధ్యాయుల నిర్లక్ష్యం, జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారి స్కూల్ క్యాంప్లెక్స్ హెడ్మాస్టర్ ల పర్యవేక్షణా లోపం క్షమించరానిదని బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ అన్నారు. ఒక వైపు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి గారు ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణలో విద్యారంగాన్ని తీర్చి దిద్దుతున్నామని, అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని అంటున్నారు. ఇంకో వైపు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి స్వంత ఇలాకాలో అధికారుల పర్యవేక్షణ లోపం, క్షేత్రస్థాయిలో విద్యాశాఖ వైఫల్యం కారణంగా గిరిజన విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడుతోంది. జాతీయ రహదారికి 15 కిమీ దూరంలో రాష్ట్ర రాజధానికి 60 కిమీ దూరంలో ఉన్న రేగోడ్ మండలంలోని గిరిజన గ్రామంపెద్ద తండాలో దాదాపు 900 జనాభా ఉంది. ఇక్కడి ప్రాథమిక పాఠశాలలో 45 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఈ పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులకు గాను ఒక ఉపాధ్యాయుని పోస్టు ఖాళీగా ఉందని, ఇద్దరు ఉపాధ్యాయుల్లో ఒక ఉపాధ్యాయురాలు జులై 2025 నుండి దీర్ఘకాలిక సెలవులో ఉన్నారు. ఇంకో ఉపాధ్యాయుడు సెప్టెంబర్ 2025 నుండి ఉన్నత విద్యాభ్యాసం కోసం స్టడీ లీవు పెట్టారని అప్పటినుండి అనగా గత సంవత్సరం జూలై నుండి రెగ్యులర్ ఉపాధ్యాయులు లేకపోవడంతో డిప్యూటేషన్ ఉపాధ్యాయులతోనే స్కూలు నడుస్తుందని కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నెల్లుట్ల ప్రేమ్ ప్రసాద్ రావు తెలిపారు. ఎంఇఓ గురునాథ్ కు ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదు. డిప్యూటేషన్ పై ఉన్న ఉపాధ్యాయులు కూడా ఇష్టానుసారంగా వ్యవహరించడం, పాఠశాలకు సకాలంలో రాకపోవడం అనేది ఏదో ఒక్కరోజు సమస్య కాదనీ, గత కొన్ని నెలల తరబడి ఇదే తంతు కొనసాగుతోందని పెద్ద తండా గ్రామ సర్పంచ్ సంగ్యా నాయక్ తెలిపారు. దానికి విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణా లోపమే ప్రధాన కారణమని, ఇట్లా ఉంటే మా గిరిజన విద్యార్థుల భవిష్యత్తు ఏమి కావాలని ఆవేదన వ్యక్తం చేశారు. నెలల తరబడి ఉపాధ్యాయులు గైర్హాజరవుతున్నా మండల విద్యాధికారి ఎందుకు మౌనంగా ఉంటున్నారని,గిరిజన విద్యార్థుల పట్ల అధికారులకు నిర్లక్ష్యం ఎందుకని, ఉన్నతాధికారుల తనిఖీలు కేవలం పట్టణ ప్రాంతాలకే పరిమితమా? అని వారు ప్రశ్నించారు. కావున తక్షణమే జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి, విధులకు వెళ్లని ఉపాధ్యాయులపై మరియు వారిని నియంత్రించడంలో విఫలమైన మండల విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) డిమాండ్ చేస్తుంది. జిల్లాలోని పాఠశాలల పర్యవేక్షణ లోపంలో విద్యాశాఖ అధికారి నిర్లక్ష్యం కూడా కనిపిస్తుందని తక్షణమే జిల్లా కలెక్టర్ ఈ విషయం పై స్పందించి, విధులకు వెళ్లని ఉపాధ్యాయులపై మరియు వారిని నియంత్రించడంలో విఫలమైన జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖాధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని తండా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## డబ్బులు పంచే రాజకీయ నాయకులను ఎన్నికలలో పోటీ చేయకుండా అనర్హులుగా ఎలక్షన్ కమిషన్ ప్రకటించాలి

**- డబ్బుకు ఓటు అమ్ముకుంటే నీ ఆత్మను అమ్ముకున్నట్టే**

**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**




హైదరాబాద్ వెలుతురు జనవరి 24: జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ఈరోజు హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సెంటర్ ఫర్ బెటర్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాజకీయల్లో పెరుగుతున్న ధన బలం పాత్ర అనే అంశశీపై జెట్టి శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికల్లో ధనం యొక్క ప్రాధాన్యత పెరగడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు.డబ్బున్నోడే రాజకీయాలలో పోటీ చేయాలి అనే విధంగా ఈ యొక్క రాజకీయ నాయకులను ఆయా పార్టీలు తయారు చేశాయి. డబ్బులు పంచే రాజకీయ నాయకులను ఎలక్షన్ కమిషన్ ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హులుగా ప్రకటించాలి.మరియు ఓటు హక్కును రద్దు చేయాలి. అంతేకాకుండా ఓటర్లు కూడా ఎవరు ఎక్కువ డబ్బులు ఇస్తారా అనే ఆలోచన విధానం విడనాడి ఓటు అనే ఆయుధాన్ని సమాజం కోసం పనిచేసే వ్యక్తికి వినియోగించాలని అన్నారు. డబ్బుకు ఓటు అమ్ముకుంటే నీ ఆత్మను అమ్ముకున్నట్టే అని తెలిపారు.

## యువతకు ఉపాధి,ఉద్యోగాలు కల్పించడం కోసం,వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి

***జిల్లా ఉపాధి కార్యాలయాల ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలని కోరుతూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఉపాధి శిక్షణ శాఖ ఎం.దాన కిషోర్ ని కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్***



హైదరాబాద్ వెలుతురు జనవరి 24: తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని ,జిల్లా కేంద్రాల్లో ఉన్నటువంటి ఉపాధి కార్యాలయాలను మెరుగుపరిచి వాటి ద్వారా నిరుద్యోగులకు ఎప్పటికప్పుడు ఉపాధి అవకాశాల సమాచారం ఇవ్వాలని కోరుతూ సచివాలయంలో కార్మిక,ఉపాధి, శిక్షణ మరియు కర్మాగారముల ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఏం.దాన కిషోర్ గారికి బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ విన్నవించారు. యువతకు స్వయం ఉపాధి కల్పించడంలో భాగంగా స్వయం ఉపాధి కల్పించడానికి యువతకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా నేలకొల్పాలని వాటి ద్వారా రాష్ట్రంలో ఉన్నటువంటి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాగుల కనకయ్య గౌడ్, పల్లె రాజశేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.ద

## రోడ్డు పనులపై సమీక్ష జరిపిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



హైదరాబాద్ వెలుతురు జనవరి 24: రాజ్ మహల్ లో గత కొన్ని రోజుల క్రితం భారత మాజీ క్రికెటర్ , ప్రస్తుత క్యాబినెట్ మంత్రి అజరుద్దీన్ వారి యొక్క తాత , తండ్రి సమాధి అక్కడే ఉండడంతో విచ్చేసినప్పుడు స్థానికులు అక్కడ రోడ్డు పరిస్థితి బాలేదని తెలియజేయడంతో వెంటనే రోడ్డు, డ్రైనేజ్ పనులను చేపడతామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. మంత్రి అజారుద్దీన్ ఇచ్చిన హామీ మేరకు రోడ్డు పనులు ఇటీవల ప్రారంభమయ్యాయి. శనివారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ అక్కడికి వెళ్లి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తాజ్ ఖాన్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహేష్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయం కోసం కర్పూరీ ఠాకూర్ చేసిన కృషి మరువలేనిది

**- కర్పూరీ ఠాకూర్ 102వ జయంతి సందర్భంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**




హైదరాబాద్ వెలుతురు జనవరి 24: బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయం కోసం కర్పూరీ ఠాకూర్ చేసిన కృషి మరువలేనిదని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు.కర్పూరీ ఠాకూర్ 102వ జయంతి సందర్భంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ అనగారిణ ప్రజల అభ్యున్నతి,సమానత్యం,సాధికారత కోసం తిరుగులేని నిబద్ధతతో కృషి చేశారని విద్యకు ప్రాధాన్యత నిస్తూ బీహార్ రాష్ట్రంలో అనేక పాఠశాలలను, కళాశాలలను స్థాపించి విద్యా వ్యాప్తికి ఎంతో కృషి చేశారు.భూస్వాముల వద్ద భూములు, ప్రభుత్వం వద్ద భూములు పేదలకు పంచితేనే ఆర్థిక, సామాజిక సమానత్వం వస్తుందని నమ్మి, కర్పూరి ఠాకూర్ అందుకు శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో గూడూరు భాస్కర్ ఇంద్రం రజక బండిగారి రాజు ఆవుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## పేద విద్యార్థులకు అన్యాయం చేస్తున్న ప్రైవేట్ మెడికల్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

**- లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున్న ఆందోళనలు చేస్తాం**

**- బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామిగౌడ్**



వెలుతురు, హైదరాబాద్ జనవరి 24 : పేద విద్యార్థులకు దక్కల్సిన మెడికల్ విద్యను దూరం చేసే కుట్ర పనుతున్న ప్రైవేట్ మెడికల్ కాలేజీలపై రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి గౌడ్ అన్నారు. శనివారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో ఏర్పాటు చేసి న విలేకరుల సమావేశంలో స్వామిగౌడ్ మాట్లాడుతూ టీఏ ఎఫ్ఆర్సీని అడ్డం పె ట్టుకోని ఎ కేట గిరి కన్వీనర్ సీట్ల ఫీజు కేవలం 60 వేల రూపాయలు ఉన్న ఫీజు ను ఏకంగా 9-15 లక్షల వరకు పెంచ డం సరికాదని హెచ్చరించారు. బిసి, ఎస్సి, ఎస్టీ విద్యార్థులకు దక్కల్సిన మెడికల్ విద్యను దూరం చేసే కుట్ర పనుతున్న ప్రైవేట్ మె డికల్ కాలేజీల యాజమా న్యాల పైన కఠినమైన చర్యలు తీసుకోవా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీని పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రైవేట్ మెడికల్ కాలేజిలా మాఫియాను అరిక ట్టాలని అదేవిధంగా ప్రైవేట్ మెడి కల్ కాలేజీలలో కనీసపు అర్హతలు లేని ఫేక్ ప్రొఫెసర్లతో టీచింగ్ చెప్పిస్తూ, మౌలి క వసతులు, ల్యాబ్స్ వసతి లేకుండ నడి స్తున్న ప్రైవేట్ మెడికల్ కాలేజిలా యాజ మాన్యాల పైన చట్ట పరమైన చర్యలు తీ సుకొని యధావిధిగా పాత ఫీజు ప్ర కారం అనగా అరవై వేల రూపాయ ల ఫీజును కొనసాగించి పేద విద్యార్థులకు న్యా యం చేకూర్చాలని రాష్ట్ర ప్రభుత్వా న్ని బొల్లెపల్లి స్వామి గౌడ్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల పక్షాన అనులకూలమైన నిర్ణయం తీసుకో కుండ కేవలం ప్రైవేట్ మెడికల్ కాలేజీలా యా జమాన్యల మెప్పు కోసం పనిచేస్తే రాష్ట్ర ప్రభుత్వం పై పెద్ద ఎత్తున్న పోరాటం చే యటానికి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ప్రభు త్వాన్ని స్వామి గౌడ్ హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో మహేష్, శ్రవ ణ్, విగ్నేష్, వికాస్,శివ, రాజ్ కుమార్, పవ న్, సుభాష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొ న్నారు.

## గవర్నర్ తేనెటి విందుకు మురళీమోహన్ రాజుకు ఆహ్వానం

**- మురళీమోహన్ రాజుకు తేనేటి విందుకు ఆహ్వానం అందడం పట్ల పలువురు ప్రముఖులు అభినందనలు**



వెలుతురు, హైదరాబాద్ జనవరి 24 : ప్రముఖ కవి, రచయిత పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్య క్షుడు కే.మురళీ మోహన్ రాజుకు గవర్న ర్ తో కలిసి తేనేటి విందు తీసుకు నేందు కు అధికారికంగా ఆహ్వానం అందింది. ఈ మేరకు శనివారం కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భాన్ని పురస్కరించు కొని విజయవాడలోని లోక్ భవన్ నందు జరిగే గవర్నర్ తేనేటి విందు కార్యక్రమా నికి యువజన సర్వీసుల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గత 19 సంవత్సరాల నుం డి శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో యువతకు ఉపయోగపడే ఎన్నో స్ఫూర్తి దయాకమైన కార్యక్రమాలు నిర్వహించి, జిల్లా కలెక్టర్ ద్వారా ఎన్నిక చేసిన పినాకి ని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్య క్షుడు, యువ కవి మురళీమోహన్ రాజు కు గవర్నర్ కార్యాలయం నుండి తేనేటి విందుకు పిలుపు లభించింది. కాగా తెలు గు రాష్ట్రాల్లో కూడా సాంస్కృతిగా కార్య క్రమం నిర్వహించి ఎంతో పేరు ప్రఖ్యాత లు పొందారని అన్నారు. ఈ సందర్భం గా మురళీమోహన్ రాజు వెళ్ళి కార్యక్ర మంలో పాల్గొంటానని తెలిపారు. గవర్న ర్ తో కలిసి తేనేటి విందు తీసుకునేం దుకు మురళీ మోహన్ రాజుకు ఆహ్వా నం అందడం పట్ల పలువురు ప్రముఖు లు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, కవు లు, రచయితలు, స్వచ్ఛంద సేవా సంస్థ ల నిర్వాహకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఉత్తమ డ్రైవర్‌గా జన్నపాల స్వామి కి సన్మానం

నార్కట్‌పల్లి వెలుతురు జనవరి 24: నార్కట్‌పల్లి ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు డ్రైవర్ జన్నపాల స్వామి ప్రయాణికులకు ఎల్లప్పుడూ సురక్షితమైన ప్రయాణాన్ని అందిస్తూ, సమయపాలనతో ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేరుస్తూ ఉత్తమ సేవలు అందిస్తున్నారు. ఆయన అందిస్తున్న నిబద్ధత, క్రమశిక్షణ మరియు బాధ్యతాయుత సేవలను గుర్తించిన ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు మరియు సిబ్బంది ఆయనను ఉత్తమ డ్రైవర్‌గా గుర్తించి సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, జన్నపాల స్వామి ఇతర డ్రైవర్లకు ఆదర్శప్రాయంగా నిలుస్తూ, ఆర్టీసీ ప్రతిష్ఠను పెంచుతున్నారని ప్రశంసించారు. ఇలాంటి డ్రైవర్లు ఉండటం వల్ల ప్రజలకు ఆర్టీసీపై మరింత విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో అధికారులు, సిబ్బంది మరియు ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.







## నోపా సేవలు అభినందనీయం

**- ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ బి జగదీష్ బాబు**









హనుమకొండ వెలుతురు జనవరి 24 : హనుమకొండలోని జయకృష్ణ నర్సింగ్ హోమ్ సెమినార్ హాల్లో క్యాలెండర్ ఆవిష్కరణ నోపా అధ్యక్షులు ఎలమందల కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ బి జగదీష్ బాబు మాట్లాడుతూ నోపా (నాయి బ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) సుదీర్ఘకాలంగా నాయి బ్రాహ్మణ సమాజానికి విశేష కృషి చేస్తుందని, క్షేత్రస్థాయిలో విద్య, ఆత్మగౌరవం , స్వావలంబన పెంపొందించడం కోసం వారు చేస్తున్న కృషి అభినందనీయం అని కొనియాడారు. రాష్ట్రస్థాయిలో ఒక ఇంటలెక్చువల్ ఫోరం ఏర్పాటు చేసి మన సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కార మార్గాలు చూపాలన్నారు.విశిష్ట అతిథిగా హాజరైన ఎక్సైజ్ సిఐ పంబి.తాతాజీ మాట్లాడుతూ ప్రతి సమాజంలో ఉన్నతంగా ఎదిగిన వారు సమాజ అభివృద్ధి కోసం కొంత సమయాన్ని కేటాయించాలని నోపా వారు చేస్తున్న కృషికి సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు. దేవాదాయ శాఖ అధికారిని మడిపల్లి సునీత మాట్లాడుతూ మన సమాజ ఆత్మ గౌరవ ప్రతీకగా నిలుస్తున్న క్యాలెండర్ గత 15 సంవత్సరాలుగా ముద్రించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సదయ్య, రిటైర్డ్ డిటి.చంద్రశేఖర్, రిటైర్డ్ వార్డెన్ వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఫిట్టర్ చిక్కుల వెంకటయ్య, ఉద్యమారి బిక్షపతి, నోపా బాధ్యులు ఉల్లెందుల వెంకటేశ్వర్లు, జంపాల యాకయ్య, నాగవెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఆరుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూకం బాలరాజ్ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బుడిగల పరమేష్ ఎన్నిక



మంచాల వెలుతురు జనవరి 24: మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు ఈ సమావే శంలో కాంగ్రెస్ పార్టీ గ్రామకమిటీ యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులను నూతనంగా ఎన్నుకు న్నారు కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామ నూతన కమిటీ అధ్యక్షులు నూకం బాలరాజు ముదిరాజ్ ప్రధానకార్యదర్శిగా చిందం శ్రీశైలం ఉపాధ్యక్షులుగా రావుల మహేష్ జోగు జగన్ కోశాధికారిగా ఊదరి నర్సింహా కార్యదర్శులుగా చెనమోనిశంకర్ కోరేశ్రీను ఆరుట్ల గ్రామ యూత్ కాంగ్రెస్ కమి టీ అధ్యక్షుడుగా బుడిగల పరమేష్ ప్రధాన కార్యదర్శిగా చీమర్ల గణేష్ ఉపాధ్యక్షులుగా ఆడెపు మధు ఆమంచ జగన్ ఆరుట్లగ్రామ సోషల్ మీడియా కమిటీ కన్వీనర్లుగా పంబాల సంజీవరావు దూసరి రాజు బుస్సువంశీ మంకు యాదయ్య నియమించారు ఈకార్యక్రమంలో మాజీ ప్రజా ప్ర తినిధులు వాటి సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువుగట్టు ఆలయంలో భక్తుల నమ్మకానికి ద్రోహం నకిలీ రసీదుల గుట్టురట్టు..

**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 24:**
తెలంగాణలో రెండవ అతిపెద్ద శైవ క్షేత్రంగా విరజిల్లుతున్న శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం చెరువుగట్టు దేవాలయంలో ఈ యొక్క ఆలయానికి తెలుగు రాష్ట్రాల్లోని భక్తులు అధిక సంఖ్యలో దర్శనమిస్తారు. ఆలయానికి ఒక ప్రత్యేకత ఏమిటంటే. కొలిసిన వారికి కొండంతదేవుడుగా వరమిస్తాడని ఈ దేవస్థానానికి వచ్చే భక్తులకు నమ్మకం. దేవస్థానానికి వచ్చే భక్తులు నిత్యశీఅన్నదానం రూపంలో డబ్బు రూపేనా గాని, వస్తురూపమైన గాని, కానుకలు సమర్పించిన దోపిడీ దార్ల వ్యవహారంలో అధికారులు సొమ్ము చేసుకుంటున్న తీరు వర్ణాతీతం, ఈ ఆలయానికి ఆదాయం ఘనంగా వస్తున్న, అభివృద్ధి మాత్రం శూన్యం... వినోత్నంగా అన్నదాన నకిలీ రసీదులు ముద్రించి, ఆదాయానికి గండి కొడుతున్నారని భక్తులు వాపోతున్నారు. దేవస్థానం చైర్మన్గా రెండు రోజులు కాలేదు కావున, 5000 టికెట్ ఇవ్వంగా, వెయ్యి రూపాయలు మాత్రమే దేవస్థానానికి చేరుతుంది. అదేవిధంగా మల్లయ్య 2800 ఇవ్వగా 1000 రూపాయలు మాత్రమే దేవస్థానం చేరుకుంది. ఈ దేవస్థానానికి దొంగలు ఎవరో, దోషులెవరు, అన్న విధంగా. చెరువుగట్టు గ్రామ ప్రజలు చర్చించుకున్నారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వార్డు సభ్యులకు ఘన సన్మానం

**జనగాం జిల్లా దేవరుప్పుల జనవరి 24(వెలుతురు)**







దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సర్పంచ్ కొండ ఊర్మిల మల్లారెడ్డి మాట్లాడుతూ పాఠశాల లో ఏ సమస్యలైనా నా దృష్టికి తీసుకువచ్చినట్లయితే నా సహకారం ఎల్లప్పుడూ పాఠశాల అభివృద్ధి కొరకై పాటుపడతానని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండ ఊర్మిళ మల్లారెడ్డి ఉప సర్పంచ్ జోగు అనిల్ ప్రధానోపాధ్యాయురాలు సుచిత్ర ఆనంద్ ఉపాధ్యాయ బృందం వార్డు సభ్యులు మేడరాజు కొంగర జ్యోతి తాళ్లపల్లి వేణు పాలడుగు నవనీత కొండ అనిల్ అటికం స్రవంతి అన్నారపు అలివేలు మేకపోతుల నరసింహ రాపాక యాదగిరి గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## వెలుతురు తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన మునుగోడు తహసీల్దార్



**మునుగోడు జనవరి 24 (వెలుతురు):**
మునుగోడు తహసీల్దార్ కార్యాలయంలో శనివారం రోజు వెలుతురు క్యాలెండర్ లను ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.నరేష్, కంచర్ల వెంకన్న, రేవల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు





**గుండాల జనవరి24(వెలుతురు):**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని ఆయా గ్రామాలలో జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గుండాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు వివిధ ఆటల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెంచా పరుగు,పరుగు పందెం తదితర క్రీడా పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన బాలికలను ప్రథమ,ద్వితీయ బహుమతులకు ఎంపిక చేశారు.అనంతరం బాలికలతో వారి హక్కులు,సంరక్షణ, భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.బాలికలు అన్ని రంగాలలో ముందుకు రావాలని, ఆత్మవిశ్వాసంతో తమ లక్ష్యాలను సాధించాలని వక్తలు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ యామిని, అనంతారం సర్పంచ్ పెండ్యాల వినోద్, సూపర్వైజర్ షమీం, యాకూబ్ పాషా బేగం, గుండాల హైస్కూల్ హెచ్ఎం చంద్రకళ, అనంతరం హై స్కూల్ హెడ్మాస్టర్ పునర్వసు,అంగన్వాడీ టీచర్లు సునీత,లక్ష్మి, ఉప్పలమ్మ,స్వప్న, రేణుక, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాతల సహకారం మరువలేనిది సర్పంచ్ గర్దాస్ విక్రమ్



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 24:**
ప్రాథమిక పాఠశాల (గడీలబడి )లో విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల లకు దీటుగా ఉండాలనే సర్పంచ్ గర్దాస్ విక్రమ్ కోరిక మేరకు ధాతలు సింగణబోయిన యశోద జ్ఞాపకార్థం వారి కుమారుడు సింగణబోయిన కరుణాకర్ యాదవ్ 35 మంది విద్యార్థులకు టై, బెల్ట్, షూస్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ నల్లజయసుధ స్వామి, వార్డ్ మెంబెర్ లు, యువనాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్ ,సీనియర్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## కిష్టాపురంలో 'ప్రజా బాట' కార్యక్రమం

**మునుగోడు, జనవరి 24 (వెలుతురు):**
మండలంలోని కిష్టాపురం గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో 'ప్రజా బాట' కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు గ్రామ ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎదుర్కొంటున్న విద్యుత్ సంబంధిత సమస్యలను పరిశీలించి,వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ 'ప్రజా బాట' కార్యక్రమాన్ని అమలుచేస్తోందని నేతలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కిష్టాపురం గ్రామ సర్పంచ్ మాలుగు శ్రీను, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, విద్యుత్ శాఖ అధికారులు ఏఈ నరేందర్ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్లు శంకరయ్య, బిక్షపతి, లైన్మెన్ లింగస్వామి, జేఎల్ఎం రమేష్, ఆర్టిజన్స్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 25న ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి క్యాలెండర్ ఆవిష్కరణ

**- సంస్థ రాష్ట్ర చైర్మన్ నవోదయ సిద్ధు**

**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 24 :**
సంగారెడ్డి జిల్లా :- ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ (ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి) 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్ను ఈ నెల 25వ తేదీన బషీరాబాద్ ప్రెస్ క్లబ్లో ఉదయం 9 గంటలకు ఆవిష్కరించనున్నట్లు ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నవోదయ సిద్ధు తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ మత్స్యకార సంఘాల సమాఖ్య లిమిటెడ్ శ్రీ మెట్టు సాయికుమార్, గాలి వినోద్ కుమార్, జడ్జి నిమ్మ నారాయణ, హై కోర్టు న్యాయవాది పుట్ట పద్మారావు, నేషనల్ చైర్మన్ ఇందిరాక్రాంతి రాజేష్ కిరణ్, ప్రొఫెసర్ స్వామి దాస్, హై కోర్టు అడ్వైజర్ నరీన్, ప్రొఫెసర్ వెంకట్ దాస్, ప్రొఫెసర్ స్వామిదాస్, నేషనల్ ప్రధాన కార్యదర్శి బిట్ల ప్రభాకర్, ప్రొఫెసర్ నేషనల్ ప్రధాన కార్యదర్శి క్రాంతి కిరణ్ హాజరుకానున్నారని పేర్కొన్నారు మానవ హక్కుల పరిరక్షణలో సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఈ క్యాలెండర్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, మానవ హక్కుల కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు పాల్గొననున్నారని తెలిపారు. కావున సంబంధిత వర్గాలన్నీ అధిక సంఖ్యలో పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## యూరియా ఆన్ లైన్ యాప్ రద్దు చేయాలి

**- రైతుల ఆందోళన.**

**- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురిజ రామచంద్రం.**



**మునుగోడు, జనవరి 24 (వెలుతురు):**
తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో రైతులు ధర్నా,రాస్తారోకో నిర్వహించారు. యూరియా పంపిణీకి తీసుకువచ్చిన ఆన్లైన్ యాప్ ను రద్దు చేసి, గతంలో మాదిరిగానే సొసైటీలు,ఫర్టిలైజర్ షాపుల్లో యూరియాను అందించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి గురిజ రామచంద్రం డిమాండ్ చేశారు.యాప్ కారణంగా స్మార్ట్ ఫోన్లు, ఇంటర్నెట్,భాషా సమస్యలతో రైతులు యూరియాను సకాలంలో పొందలేకపోతున్నారని తెలిపారు. వరి నాట్లు పూర్తై నెల రోజులు గడిచిన యూరియా అందుబాటులో లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సానిక తహసిల్దార్ నేలపట్ల నరేష్, మండల వ్యవసాయ అధికారిని పద్మజకు మెమోరాండం అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలుగురి నరసింహ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బండమీది యాదయ్య(చల్మెడ సర్పంచ్), మందుల పాండు,సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను,జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి,బి.లాలు, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు సతీష్ కుమార్, మండల కార్యవర్గ సభ్యులు ఈదులకంటి కైలాస్, దుబ్బ వెంకన్న,ముంత నరసింహ,బైరుగొండ వెంకన్న,కురుమర్తి ముత్తయ్య,బి.నరసింహ, నందిపాటి అశోక్,జి. నరసింహ, సత్యనారాయణ, కట్ట.లాలు,జి.నరేందర్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఉదయ్ కుమార్,కట్కూరి లింగస్వామి,మిర్యాల యాదయ్య,బి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## జహీరాబాద్ లోని 27వ వార్డులో నీటి ఎద్దడికి చెక్

**- 9ఉదారత చాటుకున్న బిఆర్ఎస్ యువ నాయకుడు నామ రవి కిరణ్...**

**జహీరాబాద్ వెలుతురు జనవరి 24:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని 27 వ వార్డ్ సుభాష్ గంజ్ స్టేడియం వెనుకాల గల ప్రాంతంలో మంచినీటి సమస్య ఉందని రానున్న వేసవికాలం దృష్ట్యా నీటి ఎద్దడి రాకుండా ఒక మంచి నీటి బోరును వేయించాలని స్థానిక ప్రజలు బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నామ రవి కిరణ్ గారిని కోరగా వెంటనే స్పందించిన నామ రవి కిరణ్ తన స్వంత డబ్బులతో వారు కోరిన ప్రాంతంలో కొత్త బోరును వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ యాకూబ్, మైనార్టీ అధ్యక్షుడు గోరిమియా సికిందర్, నాయకులు నసీర్, నరేష్ రెడ్డి, నవాబ్ వార్డు ప్రజలు పాల్గొన్నారు. తాము అడిగిన వెంటనే తమ సమస్యను తీర్చినందుకు స్థానికులు నామ రవి కిరణ్ కి ధన్యవాదాలు తెలియజేశారు

## ప్రాథమిక పాఠశాలకు ఆర్థిక సహాయం

**మునుగోడు, జనవరి 24 (వెలుతురు):**



మునుగోడు గ్రామ ఉప సర్పంచ్ ఉప్పునూతల సుగుణమ్మ యాదయ్య గ్రామాభివృద్ధి దిశగా సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.శనివారం గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీదేవిగూడెం ప్రాథమిక పాఠశాలకు విద్యార్థుల అవసరాల నిమిత్తం రూ.6,000 విలువైన సౌండ్ బాక్స్, వైర్లెస్ మౌత్ పీస్ ను ఆమె అందజేశారు.అలాగే 12వ వార్డు మెంబర్ సద్దల కళ్యాణి శ్రీశైలం పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల పంపిణీ కోసం రూ.3,000 నగదు విరాళాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల సహకారంతో విద్యార్థుల్లో చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధి, విద్యాభివృద్ధికి నిరంతరం తోడ్పాటు అందిస్తున్న ప్రజాప్రతినిధులను గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గుంటుక ధన భార్గవి, ఉపాధ్యాయులు గొడ్డటి నరసింహ,మిర్యాల మురళి,కట్ట వెంకన్న, గ్రామస్తులు ఉప్పునూతల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# జనరల్ వార్తలు

## జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా న్యాయ చైతన్య సదస్సు

**కుషాయిగూడ, జనవరి 24 వెలుతురు:**






తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మరియు మల్కాజ్గిరి జిల్లా జడ్జి బాల భాస్కర్ ఆదేశాల మేరకు, జాతీయ బాలికల దినోత్సవం (నేషనల్ గర్ల్ చైల్డ్ డే) సందర్భంగా కుషాయిగూడలోని సాయి సుధీర్ విద్యాసంస్థలో న్యాయ చైతన్య సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినిలకు బాల్య వివాహాల నిరోధక చట్టం2006, వరకట్న నిషేధ చట్టం, ప్రీ కాన్సెప్షన్ అండ్ ప్రీ నాటల్ డయాగ్నొస్టిక్ టెక్నిక్స్ యాక్ట్1994తో పాటు రాష్ట్ర ప్రభుత్వం బాలికల కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సదస్సులో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ వెంకటరమణ, గోపాల్ రెడ్డి, గౌరిత, సమాధుల్లాహ్, ధనజ పాల్గొని విద్యార్థినిలకు చట్టాల ప్రాముఖ్యతను వివరించారు. అలాగే డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్ మీరా రాణి, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ మహాలక్ష్మిమమ్మతో పాటు ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి / కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మేడ్చల్మల్కాజ్గిరి జిల్లా సంస్థ సత్తు రవీందర్, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. బాలికల హక్కుల రక్షణ, విద్యా ప్రాధాన్యత మరియు చట్టపరమైన అవగాహన ప్రతి విద్యార్థినికి అవసరమని వక్తలు ఈ సందర్భంగా తెలిపారు.

## తపస్ టిపీయుఎస్ మంచాల మండల శాఖ క్యాలెండర్ ఆవిష్కరణ



**మంచాల వెలుతురు జనవరి 24:**
మంచాల మండలం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మంచాల మండలం క్యాలెండర్ ఆవిష్కరణ మండల అధ్యక్షులు రావుల శివకుమార్ గారి ఆధ్వర్యంలో మండల విద్యాధికారి రాందాస్ సార్ మరియు ఎంపీడీవో కార్యాలయం సూపరిండెంట్ గారి చేతుల మీదు గా ఆవిష్కరించారు ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యద ర్శి పూజారి రమేషతెలంగాణ రాష్ట్రమీడియా కో కన్వీనర్ సత్తారి రాజి రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రావు ఉదారి నరసింహ మండల సహ అధ్యక్షులు రవీందర్ రావు కాంప్లెక్స్ కన్వీనర్లు వెంకటేష్ బాల రాజు ఎంపీడీవో కార్యాలయం సీని యర్ అసిస్టెంట్ సీఆర్పిలు జగదీష్ గారు గిరీష్ తదితరులు పాల్గొన్నా రు

## దోమకొండలో పెన్షన్లు పంపిణీ పరిశీలించిన మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 24**
కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని దుబ్బ బంగ్లాలో శనివారం పెన్షన్ పంపిణీ ప్రక్రియను మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ పరిశీలించారు. ఏడుగురు సిబ్బందితో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయించారు. దోమకొండలో 3258 పింఛన్లు వివిధ గ్రామాలలో 7245 మండలం మొత్తం కలిపి పింఛన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పోస్ట్ మాస్టార్ సురేష్ కు, గడి కోట ట్రస్ట్ చైర్మన్ బాబ్జి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళలకు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పెన్షన్ ప్రక్రియను కొనసాగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## విజ్ఞాన్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం



**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 24:**
జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో బాగంగా శనివారం రోజున ఆదిలాబాద్ జిల్లా , బోథ్ మండలం కేంద్రం లోని విజ్ఞాన్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ప్రముఖ అతిథులుగా ఎస్. శ్రీనివాస్ డి టి ఓ, మహమూద్ హుస్సేన్ బోత్ ఎంఈఓ , జి. ప్రదీప్ కుమార్ గౌడ్ ఎం వి ఐ డాక్టర్. నవీన్ రెడ్డి మెడికల్ ఆఫీసర్ , గురుస్వామి సీఐ , తిరుపతి ,ట్రస్మా ప్రైవేట్ పాఠశాలల సంఘం జిల్లా నాయకులు వి ఆదినాథ్ దేవేందర్ పటాస్కర్ , పురుషోత్తమ్ రెడ్డి కరస్పాండెంట్ గారు పాల్గొన్నారు అలాగే ఎం. స్వేత , ఏ ఎం బి ఐ హెల్త్ డిపార్ట్మెంట్ వారు, మండల విద్యాశాఖ సిబ్బంది , స్కూల్ టీచర్లు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని , విద్యార్థులు రోడ్డు భద్రతపై వ్యాసరచన, ప్రసంగం, రంగోలి మరియు నాటికలు అనే నాలుగు అంశాలలో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా అతిథులు రహదారి భద్రత ప్రాముఖ్యతపై మాట్లాడుతూరోడ్డు సంకేతాల (సంజ్ఞల) గురించి తెలుసుకోవటం ఎంతో అవసరం,మనం రోడ్డుపై వెళ్తున్నప్పుడు నిత్యం అనేక రకాల రోడ్డు సంకేతాలను చూస్తుంటాం. అందులో కొన్ని దారి చూపేవైతే, మరికొన్ని సమాచారాన్ని అందించేవి, ఇంకొన్ని డ్రైవర్లను అప్రమత్తం చేసివిగా ఉంటాయి. ముఖ్యంగా జీబ్రా క్రాసింగ్ రోడ్డు వద్ద ఎలా ఉంటుందో మరియు ఎలా దాటాలో తెలియజేయడం జరిగింది.మైనర్లు వాహనాలు నడపకూడదని విద్యార్థులకు స్పష్టంగా అవగాహన కల్పించారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వాడకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు.ఆరోగ్య శాఖ సిబ్బంది విద్యార్థులకు అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక చికిత్స గురించి మరియు జూ= ఎలా చేయాలో తెలియజేయడం జరిగింది .పోటీలలో విజేతలైన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. అనంతరం రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ఆరుట్ల గ్రామం ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**- ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షుడిగా జిలామోని శ్రీనివాస్ ముదిరాజ్ నియామకం**



**మంచాల వెలుతురు జనవరి 24:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పాత ముదిరాజ్ సంఘం కమిటీ కాలపరిమీతి తీరినందున నూతన కమిటీని వేయడం జరిగింది ఈ కా ర్యక్రమం రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ కార్పొరేషన్ ఇంచార్జ్ తలారి సతీష్ చంద్ర ముదిరాజ్ జిల్లా ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు కావలి వెం కటేష్ ముదిరాజ్,నియోజకవర్గం పె ద్దలు దసరమోనినాగేష్ ముదిరాజ్ పిడుగు నర్సింహముదిరాజ్ అదేవిదంగా ఆరుట్ల గ్రామ ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్ గార్లతోపాటుగా మత్స్యశాఖఅధ్యక్ష కమిటీ సభ్యులు,ఆలయకమిటీల అధ్యక్ష కమిటీ సభ్యుల యువజన విభాగం మరియు మాజీ ప్రస్తుత ప్రజాప్రతి నిధిల సంఘం మాజీ కమిటీ అధ్యక్ష కమిటీ సభ్యుల మరియు కులసం ఘ పెద్దల పర్యవేక్షణలో నూతన క మిటీని ఎన్నుకోవడం జరిగిందిఈక మిటీ ముదిరాజ్ సంఘ భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా మన ఐక్య తనిఉనికినిఉన్నతిని సంఘసభ్యుల లో ఎప్పటికప్పుడు చైతన్యం నింప డం కోసం,బలాన్ని బలగాన్నిప్రేరేపి స్తూగ్రామానికి,మండలానికి జిల్లా కిమన రాష్ట్రనికి సంఘ సభ్యుల భావప్ర కటనను వివరించడం జరిగిందినూ తన కమిటీ వివరాలు ఆరుట్లముది రాజ్ సంఘ నూతన అధ్యక్షుడిగాజిలమోని శ్రీనివాస్ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శిగా నూకంలక్ష్మయ్య ముదిరాజ్ కోశాధికారిగాపొలమోని మారయ్య ముదిరాజ్ ఉపాధ్యక్షులుగా గుడ్డిమల్లి రాజుముదిరాజ్ దా సరమోని రమేష్ ముదిరాజ్ కార్యవ ర్గ సభ్యులుగా తలారి కృష్ణముదిరా జ్ నూకం బాలయ్య ముదిరాజ్ గుడ్డిమల్లి శ్రీనివాస్ ముదిరాజ్ కావలి యాదయ్య ముదిరాజ్ దాసరమోని పాండరి ముదిరాజ్ గార్లతో నూతన కమిటీని ఏర్పాటు చేసి విధివిధానా లను పెట్టడం జరిగింది వారికిముది రాజ్ సంఘం సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పెద్దలు యువకులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు

## మంచాల చెరువు కట్టపై ఎలాంటి వ్యాపార దుకాణాలు ఏర్పాటు చేయరాదు

**- గ్రామపంచాయతీ హెచ్చరిక బోర్డు ఏర్పాటు**



**మంచాల వెలుతురు జనవరి 24:**
మంచాల మండలం మంచాల గ్రా మంలోని పోల్కమ్మ చెరువు ఆరుట్లకు వెళ్ళేదారిలో కట్టపై ఎలాంటి కిరాణా షాపులు కానీ ఏలాంటి డబ్బాలు తోపుడు బండ్లు కానీ పెట్టవద్దని మంచాల కార్యదర్శి ఆధ్వర్యంలో బోర్డు పెట్టడం జరిగింది ఎవరైనా పెట్టినచో చట్టపరమైన చర్యలు తప్పవని మంచాల కార్యదర్శి తెలియజేయడం జరిగింది

## కామారెడ్డి జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 24**
సమీకృత జిల్లా అధికారుల సముదాయం (×ణుజ), కామారెడ్డిలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అధ్యక్షతన శనివారం క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 అమలుపై ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు డాక్టర్లతో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేయకుండా నిర్వహిస్తున్న ఆసుపత్రులపై ఫైన్, పెనాల్టీలు విధిస్తూ నోటీసులు జారీ చేయాలని డీఎంహెచ్ఓ ను ఆదేశించారు. అలాగే అన్‌రిజిస్టర్డ్ ఆసుపత్రుల నివేదికలను డీఆర్ఏ కమిటీకి సమర్పించి, జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ ఆమోదం మేరకు చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది ఆసుపత్రికి వచ్చిన రోగుల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని, రోగులకు సరైన చికిత్స అందించాలని సూచించారు. రోగుల నుంచి వసూలు చేసే ఫీజులు రిజిస్ట్రేషన్ సమయంలో డీఆర్ఏ కమిటీకి సమర్పించిన ప్రైస్ లిస్ట్ , ప్రొసీజర్ల ప్రకారమే వసూలు చేయాలని ఆదేశించారు. అనుమతి పొందిన ఆసుపత్రుల్లో డాక్టర్లు లేదా సిబ్బంది మార్పులు జరిగితే వాటిని తప్పనిసరిగా జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీకి తెలియజేయాలని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలో డాక్టర్లకు ఉన్న గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని, మానవతా దృక్పథంతో రోగులకు సేవలందించాలని, ఫీజుల విషయంలో స్పష్టత పాటించాలని సూచించారు. డాక్టర్లకు ఏవైనా సమస్యలు ఉంటే ఐఎంఏ అసోసియేషన్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు ప్రతినిధిత్వం అందించవచ్చని తెలిపారు. డీఎంహెచ్ఓ డాక్టర్ విద్యా మాట్లాడుతూ, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం నిబంధనలు ఉల్లంఘించిన ఆసుపత్రులపై రూ.50,000 నుండి రూ.5 లక్షల వరకు జరిమానా విధించడంతో పాటు, అవసరమైతే సీజ్ చేయడం, క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతినెల డీఎంహెచ్ఓ కార్యాలయానికి స్కానింగ్ రిపోర్టులు, సి-సెక్షన్ రిపోర్టులు, అబార్షన్ రిపోర్టులు తదితర అవసరమైన నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కొన్ని ఆసుపత్రుల యాజమాన్యాలు, తామే రిపోర్టర్లమని చెప్పుకొని పత్రికలు, యూట్యూబ్ చానళ్ల పేరుతో కొందరు ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ఏ ఆసుపత్రికి సంబంధించిన విషయాలు ప్రచురించే ముందు ఆసుపత్రి యాజమాన్యం లేదా డాక్టర్ల వివరణ తీసుకున్న తర్వాతే ప్రచురించాలని కోరారు. ఈ సమావేశంలో శిరీష (పీఓడీఆర్ఏ), డాక్టర్ వెంకట్ స్వామి, డెమో వేణుగోపాల్, చలపతి (హెచ్ఓ) తదితర అధికారులు, ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు డాక్టర్లు పాల్గొన్నారు.

## రామ్‘ అనే పేరున్నందుకే ‘వి.బి.జి. రామ్ జీ‘ చట్టాన్ని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్

### బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి





**రామడుగు వెలుతురు జనవరి 24:**
ఉపాధి హామీ పథకంలో విప్లవాత్మక మార్పులు తెస్తూ, కూలీల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ‘వికసిత భారత్ గ్యారెంటీ (ఎదీ+) రామ్ జీ - 2025‘ చట్టాన్ని కేవలం అందులో ‘రామ్‘ అనే పేరున్నందుకే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడం ఆ పార్టీ దివాళాకోరుతనానికి నిదర్శనమని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మండిపడ్డారు. రామడుగు మండల కేంద్రంలో బీజేపీ వికసిత భారత్ మండల కన్వీనర్ సంటి జితేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి కార్యశాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఏ మంచి పని చేపట్టినా అడ్డుపడటమే కాంగ్రెస్ అలవాటుగా మార్చుకుందని కృష్ణారెడ్డి విమర్శించారు. రాఫెల్ యుద్ధ విమానాలు, ఆర్టికల్ 370 రద్దు, రామమందిర నిర్మాణం, స్వచ్ఛ భారత్, వందే భారత్ రైళ్లు, నూతన న్యాయ సంహిత వంటి చారిత్రాత్మక నిర్ణయాలను వ్యతిరేకించిన కాంగ్రెస్‌ను దేశ ప్రజలు ఇప్పటికే తిరస్కరించారని, కేవలం మూడు రాష్ట్రాలకే పరిమితం చేసినా ఆ పార్టీ తీరు మారలేదని ఎద్దేవా చేశారు. కూలీలకు ఏటా 125 రోజుల పని కల్పించే చట్టబద్ధమైన గ్యారెంటీ, పనిచేసిన 15 రోజుల్లోపే నేరుగా ఖాతాల్లోకి వేతనాల జమ, దేశవ్యాప్తంగా ఉపాధి హామీ బడ్జెట్‌ను రూ. 86 వేల కోట్ల నుంచి రూ. 1.50 లక్షల కోట్లకు పెంచడం జరిగిందని తెలంగాణకు అదనంగా రూ. 346 కోట్ల నిధులను కేటాయించి ఉపాధి కూలీలకు కేంద్రం అండగా నిలబడిందని ఆయన పేర్కొన్నారు. డిజిటల్ హాజరు ద్వారా అవినీతికి తావులేకుండా అర్హులైన కూలీలకు సరైన వేతనం అందుతుందని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2004 నుంచి 2014 వరకు కేవలం 1,89 వేల కోట్ల రూపాయలు ఉపాధి పనికి కేటాయిస్తే నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం 2014 నుంచి 2024 వరకు 8 లక్షల కోట్ల రూపాయలు కేటాయించిందని ఈ విషయాలన్నీ వివరిస్తూ ఉపాధి హామీ చట్టంపై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని బీజేపీ కార్యకర్తలు గ్రామగ్రామాన తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధికి, భూగర్భ జలాల పెంపునకు, మౌలిక వసతుల కల్పనకు ఈ చట్టం ఎంతో దోహదపడుతుందని వివరించారు. కూలీల కడుపు కొట్టేలా వ్యవహరిస్తున్న కాంగ్రెస్‌కు రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పోచంపెల్లి నరేష్, మండల ఉపాధ్యక్షులు కాడే నర్సింగమ్, కళ్లెం శివ, వెంకట్రావుపల్లి ఉపసర్పంచ్ బద్ధం లక్ష్మారెడ్డి, వికసిత భారత్ మండల కో-కన్వీనర్ బండారి శ్రీనివాస్, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవల్లి రామ్, లక్ష్మణ్, అధికార ప్రతినిధి వంచ మనోజ్, సీనియర్ నాయకులు జిట్టవేని అంజిబాబు, శెవెళ్ల అక్షయ్, దయ్యాల వీరమల్లు, పురంశెట్టి మల్లేశం, గోపు అనంత రెడ్డి, కుమ్మరి అనిల్, బీర్ల అనిల్ మరియు బూత్ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 57 డివిజన్లో కలిసికట్టుగా బిజెపి ఆశావాహుల ప్రచారం..

**- టికెట్ కంటే పార్టీ ముఖ్యం పార్టీ కోసం పనిచేస్తాం...**
**- ఆశావాహుల్లో టికెట్ ఎవరికిచ్చినా పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటాం...**



**కరీంనగర్ వెలుతురు జనవరి 24:**
కరీంనగర్ నగర పాలక సంస్థలోని 57 డివిజన్ (గణేష్ నగర్ , దుబివాడ) లో భారతీయ జనతా పార్టీ టికెట్ ఆశిస్తున్న పార్టీ నేతలందరు శనివారం రోజున కలిసికట్టుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నేతలు, డివిజన్ పార్టీ టికెట్ ఆశావాహులు మాట్లాడుత జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో 57 వ డివిజన్ నుంచి పోటీ చేయాలనే ఆసక్తి ఎంతోమందికి ఉందని , పార్టీ టికెట్ ఆశావాహుల సంఖ్య డివిజన్లో అధికంగా ఉందన్నారు. టికెట్ కోసం తీవ్రమైన పోటీ ఉన్న, . బిజెపిలో పనిచేసే తామంతా పార్టీ ఆదేశానుసారం , నిర్ణయం ప్రకారం నడుచుకుంటామన్నారు. టికెట్ కోసం కంటే బీజేపీ కోసం పనిచేసే కమిటెడ్ కార్యకర్తలు , నాయకులు ఇక్కడి డివిజన్లో ఉన్నారన్నారు. డివిజన్లో పార్టీ మరింత బలోపేతం చేయడానికి పనిచేస్తామని, ఆశావాహుల్లో టికెట్ ఎవరికిచ్చినా సమిష్టి కృషిచేసి పార్టీఅభ్యర్థిని గెలిపించుకుం టామని వారు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో కళ్లెం కవిత వాసుదేవ రెడ్డి, తనకు సాయి ప్రియ (సాయి కృష్ణ), కొలిపాక రమ్యశ్రీ శ్రీనివాస్, జంగాలపల్లి శ్యామల కుమార్ బొడ్ల ఆగమ్మ (శ్రీరాములు)., కొత్తకొండ అరుణ్ కుమార్, సోమ మహేష్ దేవిశెట్టి నవీన్ కుమార్, పంకిర్ల రవీందర్, గుంటుక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గంగోరిగూడెం అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం



**మునుగోడు, జనవరి 24 (వెలుతురు):**
మండలంలోని గంగోరిగూడెం గ్రామ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోపగోని పాపయ్య గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే చదువుపై ఆసక్తి కలిగితే పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని తెలిపారు. విద్య ప్రతి ఒక్కరి జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో గోపగోని మంజుల,లింగయ్య, అంగన్వాడి టీచర్, చిన్నారుల తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి లో లిటిల్ స్కాలర్ స్కూల్లో ఏర్పాటు చేసిన రేడియో హౌస్ ను సందర్శించిన ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 24**




కామారెడ్డి పట్టణంలోని లిటిల్ స్కాలర్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన రేడియో హౌస్‌ను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ శనివారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా రేడియో హౌస్‌లోని విద్యార్థులు నిర్వహించిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పాల్గొని, విద్యార్థులకు ప్రోత్సాహకరమైన సందేశాలు అందించారు. ఈ



సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, మాట్లాడే నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో ఇలాంటి రేడియో హౌస్ కార్యక్రమాలు ఎంతో కీలకమని మహమ్మద్ అలీ షబ్బీర్ పేర్కొన్నారు. పుస్తకాల చదువుతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ కూడా అవసరమని, చిన్న వయసులోనే మీడియా పరిజ్ఞానం అలవర్చుకోవడం భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. లిటిల్ స్కాలర్ స్కూల్‌లో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం యాజమాన్యం, ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని ప్రశంసించారు. ఈ దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో కష్టపడి చదవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. చివరిగా విద్యార్థులను ఆయన ఆత్మీయంగా అభినందించి, ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పున్న రాజేశ్వర్, పండ్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 24**
యువత చదువుతో పాటు క్రీడల్లోనూ ఉత్సాహంగా పాల్గొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పిలుపునిచ్చారు. శనివారం కామారెడ్డిలోని బ్యాడ్మింటన్ అకాడమీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అకాడమీలోని సౌకర్యాలను పరిశీలించి, క్రీడాకారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని శారీరక శ్రమ అవసరం ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలని కోరారు. సమయం దొరికినప్పుడల్లా క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని పేర్కొన్నారు. దైనందిన జీవితంలో వ్యాయామం కేవలం క్రీడలే కాకుండా, ప్రతిరోజూ వ్యాయామం, వాకింగ్, మరియు జాగింగ్ వంటివి అలవాటు చేసుకోవాలని సూచించారు. ఇవి మనల్ని అనారోగ్యాల బారి నుండి రక్షించి, ఆరోగ్యంగా ఉంచుతాయని ఆయన వివరించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడలను కెరీర్‌గా లేదా అభిరుచిగా ఎంచుకోవాలని, తద్వారా క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు. క్రీడలకు ప్రభుత్వ ప్రోత్సాహం రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు మరియు క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, గ్రామీణ స్థాయిలోని ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అకాడమీలోని క్రీడాకారుల ఉత్సాహాన్ని చూసి ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో వారు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ నిర్వాహకులు, స్థానిక నాయకులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు

## జహీరాబాద్‌లో చైనా మాంజ ప్రమాదం

**- నాలుగేళ్ల బాలుడికి తీవ్ర గాయాలు...**



**జహీరాబాద్ వెలుతురు జనవరి 24:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో చైనా మాంజ మరో విషాద ఘటనకు కారణమైంది. ఫరీద్‌నగర్ కాలనీకి చెందిన మహమ్మద్ అసద్ అనే నాలుగేళ్ల బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. బాలుడి తండ్రి చాంద్ పాషా బైక్‌పై బాలుడిని ముందు కూర్చోబెట్టుకుని ఇంటికి వెళ్తున్న సమయంలో, అకస్మాత్తుగా గాలిలో ఎగురుతున్న చైనా మాంజ బాలుడి మెడకు చుట్టుకుంది. దీంతో బాలుడి మెడపై తీవ్ర గాయం ఏర్పడి భారీగా రక్తస్రావం జరిగింది. వెంటనే బాలుడిని జహీరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం కర్ణాటక రాష్ట్రం బీదర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలుడి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. చైనా మాంజ నిషేధం ఉన్నప్పటికీ అక్రమ విక్రయాలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చైనా మాంజ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కామారెడ్డి అభివృద్ధియే నా ధ్యేయం

### రూ. 65.80 కోట్లతో అమృత్ 2.0 పనులకు షబ్బీర్ అలీ శంకుస్థాపన









**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 24**
కామారెడ్డి పట్టణ ప్రజల తాగునీటి కష్టాలను తీర్చి, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కామారెడ్డి పట్టణంలో అమృత్ 2.0 (అమృత్ 2.0) పథకం కింద రూ. 65 కోట్ల 80 లక్షల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన ఘనంగా శంకుస్థాపన చేశారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పెరిగిన జనాభాకు అనుగుణంగా తాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు నాలుగు నూతన భారీ వాటర్ ట్యాంకుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇస్లాంపుర కాలనీ: 5 లక్షల లీటర్ల సామర్థ్యం (రూ. 1.02 కోట్లు) లిటిల్ స్కాలర్ స్కూల్ ప్రాంతం: 5 లక్షల లీటర్ల సామర్థ్యం (రూ. 1.03 కోట్లు) గ్రీన్ సిటీ కాలనీ: 5 లక్షల లీటర్ల సామర్థ్యం (రూ. 1.02 కోట్లు) డ్రైవర్స్ కాలనీ: 5 లక్షల లీటర్ల సామర్థ్యం (రూ. 1.02 కోట్లు) వీటితో పాటు పట్టణంలోని వికాస్ నగర్ మరియు లింగాపూర్ వార్డులలో సిసి రోడ్ల నిర్మాణ పనులను కూడా ఆయన ప్రారంభించారు. అభివృద్ధే చరిత్రలో నిలుస్తుంది షబ్బీర్ అలీ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి.. మనుషులు కూడా శాశ్వతం కాదు. కానీ మనం చేసే అభివృద్ధి పనులు మాత్రమే కలకాలం నిలిచిపోతాయి. ప్రజల అవసరాలను గుర్తించి పని చేసినప్పుడే మన పేరు చరిత్ర పుటల్లో నిలుస్తుంది. రాజకీయం అనేది నీతిగా, నిజాయితీగా ఉండాలని, ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకోవడమే అసలైన విజయమని ఆయన పేర్కొన్నారు. నేను ఎప్పుడూ కుల మత రాజకీయాలకు దూరంగా ఉంటాను. అభివృద్ధి విషయంలో వివక్షకు తావు లేదు. అందరికీ సమానమైన ఫలాలు అందాలన్నదే నా ఆకాంక్ష అని స్పష్టం చేశారు. అభివృద్ధే నా గుర్తింపు కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, కేవలం మాటలతో కాకుండా పనులతోనే ప్రజల మెప్పు పొందుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్ మున్సిపల్. హౌసింగ్ బోర్డు వైశ్య సంఘం అధ్యక్షుడు మంచి రవి. పట్టణాధ్యక్షుడు పండ్ల రాజు. పుట్నాల శ్రీనివాస్. కారంగుల అశోక్ రెడ్డి. మాజీ కౌన్సిలర్ పాత కృష్ణమూర్తి. అధికారులు మరియు పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## కామారెడ్డి లో ట్రిబుల్ ఇంజన్ సర్కారు రావాలి

- **బీజేపీ కౌన్సిలర్ లను గెలిపించి బీజేపీ చైర్మెన్ చేస్తే మీాకా తో కలిపి ట్రిబుల్ ఇంజన్ సర్కారు వస్తుంది**
- **అప్పుడే ఏ ఆటంకం లేకుండా అభివృద్ధి అవుతుంది**
- **జిల్లాలో నాలుగు మున్సిపాలిటీల్లో బీజేపీ గట్టి పోటీ ఇస్తుంది**
- **కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి**





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 24**
రాబోయే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి లో ట్రిబుల్ ఇంజన్ సర్కారు రావాలనీ అన్నారు. ప్రతి వార్డులో బీజేపీ కౌన్సిలర్ లను గెలిపించి బీజేపీ అభ్యర్థిని చైర్మెన్ చేస్తే మీాకా తో కలిపి ట్రిబుల్ ఇంజన్ సర్కారు వస్తుందనీ అప్పుడు ఏ ఆటంకం లేకుండా అభివృద్ధి అవుతుందనీ అన్నారు. జిల్లాలో నాలుగు మున్సిపాలిటీల్లో బీజేపీ గట్టి పోటీ ఇస్తుందనీ ప్రతి వార్డులో బీజేపీ కార్యకర్త గెలుపు కోసం పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం పి బి బి పాటిల్, నిజామాబాద్ మాజీ ఎం ఎల్ ఏ ఎండల లక్ష్మీ నారాయణ, బాణాల లక్ష్మారెడ్డి, రాష్ట్ర నాయకులు వి మురళీధర్ గౌడ్, మాజీ అధ్యక్షురాలు అరుణ తార, నీలం చిన్నరాజులు, నరేందర్ రెడ్డి, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాలు రక్షణ కవచాలు

***దోమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబర్పేట్ గ్రామంలో 18 నూతన సిసి కెమెరాలను ప్రారంభించిన ఏఎస్పీ బి చైతన్య రెడ్డి***



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 24**
ప్రజా భద్రత మరియు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కామారెడ్డి ఏఎస్పీ శ్రీ బి. చైతన్య రెడ్డి ఐపిఎస్ తెలిపారు. శనివారం దోమకొండ మండలం



అంబర్పేట్ గ్రామంలో, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కింద ఏర్పాటు చేసిన 18 నూతన సీసీ కెమెరాలను ఏఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి మాట్లాడుతూ నేరాలను ముందుగానే అరికట్టడానికి సిసి కెమెరాలు ఒక ప్రభావవంతమైన సాధనమని, దొంగతనాలు, చైన్ స్నాచింగ్ మరియు వాహనాల దొంగతనాల నివారణలో ఇవి ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. ప్రజా భద్రత కోసం గ్రామస్తుల సహకారంతో ఇలాంటి నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం స్ఫూర్తిదాయకమని ఏఎస్పి అభినందించారు. ఏదైనా నేరం జరిగినప్పుడు సిసి కెమెరా ఫుటేజీ ద్వారా నిందితులను సులభంగా మరియు త్వరగా గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అంబర్పేట్ గ్రామం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోందని, ప్రతి గ్రామంలోనూ ఇలాంటి సిసి కెమెరాలను ఏర్పాటు చేసి నేర నిరోధంలో పోలీసు యంత్రాంగానికి తోడ్పాటు అందించాలని ఏఎస్పి కోరారు. ఈ కార్యక్రమంలో భిక్నూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్, దోమకొండ ఎస్సై ప్రభాకర్, ఎంపీడీఓ, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, 12 మంది వార్డ్ మెంబర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు మేలు చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం....!

- **మహాత్మాగాంధీ పేరుతో రాజకీయం చేయొద్దు.**
- **జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కర్**



**కరీంనగర్ వెలుతురు జనవరి 24:** పేద ప్రజలకు మేలు చేయడమే ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యం లోని కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని కరీంనగర్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు, విబిజి రాంజి జిల్లా కో కన్వీనర్ రంగు భాస్కర్ పేర్కొన్నారు. తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి అధ్యక్షతన శనివారం కొత్తపల్లి లో వీబిజీరాంజీకార్యక్రమం పై కార్యశాల నిర్వహించింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన భాస్కర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం లో చాలా లోటుపాట్లు ఉన్నాయని వాటిని సవరించకపోవడం వల్ల పథకం ఉద్దేశ్యం నీరుగారిపోతుందని అన్నారు. 100 రోజుల గ్యారంటీ తో పనులు చేయాలని చట్టంలో ఉన్నాకూడా అమలుపరచడం లో స్థానిక ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. పనులు చేసిన కూలీలకు సరైన సమయానికి డబ్బులు చెల్లించకపోవడం పై జవాబుదారీతనం లేదని అన్నారు. వ్యవసాయ పనులున్న సమయం లో ఉపాధి పనులు చేయడం వల్ల కూలీలకు, మరియు రైతులకు చాలా ఇబ్బందులు జరుగుతున్నప్పటికి ఈ విషయం పై గతం లోని ప్రభుత్వం అనగా యూ పి ఏ పట్టించుకోకపోవడం తో ప్రజలకు ఇబ్బందిగా మారిందని అన్నారు. ఈ సమస్య లపై దృష్టి సారించిన నరేంద్ర మోదీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని సవరణ చేయాల్సివచ్చిందని తెలిపారు. 100 రోజుల నుండి 125 రోజులకు పనులు కల్పించడం, అట్టి పనులకు సంబందించిన కూలీల డబ్బులను కూడా సరైన సమయం లో చెల్లించేలా చట్ట సవరణ చేశారని అన్నారు. ప్రతీ గ్రామం లో కూలీల తో, రైతులతో సమావేశాలు నిర్వహించి ప్రజలకు మేలు జరిగే కార్యక్రమంపై వివరించాలని తెలిపారు. మహాత్మా గాంధీ పేరుతో రాజకీయం చేసేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. నరేంద్ర మోదీ సారథ్యం లోని కేంద్ర ప్రభుత్వం స్వచ్ భారత్ లాంటి పథకాలకు మహాత్మా గాంధీ పేరును పెట్టిన విషయాన్ని గుర్తుచేసుకోవాలని అన్నారు. రోజువారీ కూలీపై ఆదారపడి పనిచేసుకునే కూలీలకు న్యాయం చేసే వీబి జీ రాం జీ గ్రామీన్ పథకం పై తప్పుడు ప్రచారం చేయవద్దని సూచించారు. పథకం పై విస్తృతమైన ప్రచారం చేయాల్సిన భాద్యత బీజేపీ కార్యకర్తలపై కూడా ఉన్నదని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఈసి మెంబర్ లు అంబటి తిరుపతి రాజు, బూట్ల శ్రీనివాస్, కార్యక్రమ కన్వీనర్ లు చింతం శ్రీనివాస్, ఎర్రోజు లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు తమ్మనవేణి రాజు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్, ఓబీసి మోర్చా జిల్లా ఈసి మెంబర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, బిజెవై ఎం అధ్యక్షులు గద్దం అరుణ్, కిసాన్ మోర్చా నాయకులు కానుగంటి మధుకర్ రెడ్డి, దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి, వేల్పుల ఓదయ్య, రామిడి మహేందర్ రెడ్డి, ఈశ్వరా చారి, పిట్టల మహేష్, జంగ సునీల్ రెడ్డి, కాల్వ శ్రీనివాస్, నరేష్, కోతి రాజు, బుడిగె మహేష్, కామెర శ్రీనివాస్, సుగుణాకర్, జక్కోజు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై అవగాహనతోనే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం

**- ఎస్ఎస్కె ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ పోటీలు...**





**జహీరాబాద్ వెలుతురు, జనవరి 24:**
విద్యార్థులు నిరంతరం పోటీ పరీక్షలు, వివిధ కాంపిటీషన్లలో పాల్గొనడం ద్వారా తమలోని ప్రతిభను వెలికి తీయగలరని, అలాంటి అవకాశాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని శ్రామిక సంక్షేమ కేంద్రం (ఎస్ఎస్కె) కన్వీనర్ సాయి కిరణ్ గౌడ్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సంతోష్ అన్నారు. అలాగే ప్రతి ఒక్కరికీ భారత రాజ్యాంగంపై అవగాహన ఉండటం ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రామిక సంక్షేమ కేంద్రం, మహేంద్ర దత్తగిరి కాలనీ క్లస్టర్ కమిటీ ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలోని విద్యార్థినీ విద్యార్థులకు వివిధ రకాల పోటీ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పోటీల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే ప్రయత్నం చేయడంతో పాటు, రాజ్యాంగ విలువలు, హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సాయి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయస్సు నుంచే పోటీ పరీక్షలకు అలవాటు పడితే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగడం సులభమవుతుందని అన్నారు. రాజ్యాంగాన్ని తెలుసుకోవడం ద్వారా సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి మార్గం సుగమమవుతుందని పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సంతోష్ మాట్లాడుతూ చదువుతో పాటు అదనపు కార్యకలాపాలు కూడా విద్యార్థుల సర్వాంగ అభివృద్ధికి దోహదపడతాయని, పోటీలలో పాల్గొనడం వల్ల నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని తెలిపారు. రాజ్యాంగంపై అవగాహన, పోటీ పరీక్షల ప్రాధాన్యతపై ఎస్ఎస్కె నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తోందని, భవిష్యత్తులో మరిన్ని బహుముఖ కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ముందుకు వెళ్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు ప్రేమ్ చందర్, అశోక్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఎస్కె బాధ్యులు భార్గవ్, మహేశ్వర్, పులిందర్, శ్రీకాంత్ తదితరులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మేడారం జాతరకు తరలుతున్న జనం

**- తెలంగాణలో అతి ముఖ్యమన జాతర**



**ములుగు,జనవరి24( వెలుతురు):**
ములుగు జిల్లా మేడారం జాతరకు ప్రజలు తరలి వెళుతున్నారు. గద్దెలను దర్శించుకుని, అమ్మవారికి బంగారం సమర్పించుకోవడం ఆనవాయితీ. గిరిజన జాతర అయినప్పటికీ కులమతాలకు అతీతంగా అంతా ఇక్కడి రావడం ఆనవాయితీ. తెలంగాణ జతారలో కొన్ని మాత్రమే ప్రముఖంగా కనిపిస్తాయి. సమ్మక్క సారక్క జాతర అనేది ములుగు జిల్లా తాడ్వాయి మండలానికి చెందిన మేడారంలో జరిగే ఒక గిరిజన జాతర. ఈ జాతర తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందింది. వివిధ రాష్ట్రాల నుంచి పది కోట్ల మందికి పైగా హాజరవుతారని అంచనా. ములుగు జిల్లా కేంద్రం నుండి 44 కిలోమీటర్ల దూరంలో తాడ్వాయి మండలంలో ఉన్న మారుమూల అటవీ ప్రాంతమైన మేడారంలో దట్టమైన అడవులు, కొండ కోనల మధ్య ఈ చారిత్రాత్మకమైన జాతర ఈనెల 28–31 తేదీల మధ్య జరుగుతుంది. సమస్త గిరిజనుల సమారాధ్య దేవతలు, కష్టాలు కడతేర్చే కలియుగ దైవాలుగా, ఆపదలో ఉన్నవారిని ఆదుకునే ఆపద్భాందవులుగా, కేవలం తెలంగాణలోనే గాక అఖిల భారతదేశంలోనే వనదేవతలుగా పూజలందుకుంటున్నారీ సమ్మక్క–సారక్క . ఈ జాతర గిరిజన సాంప్రదాయ రీతుల్లో జరుగుతుంది. పొరుగు రాష్టాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిషా, చత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాల నుండి కూడా లక్షల కొద్దీ తండోపతండాలుగా తరలి వస్తారు. కోడి పందేలు, జూదం, పేకాట, అస్లీల నత్యాలు హోరెత్తించే పందెం రాయుళ్లకు, బెట్టింగ్ బంగార్రాజులకు, అల్టా కల్చర్ కు భిన్నంగా తెలంగాణ సంస్కతి వైభవాన్ని చాటి చెప్పే విధంగా జాతరలు జరుగుతున్నాయి. బోనాలు కావచ్చు, బతుకమ్మ కావచ్చు ఇదే ఓవలోకి వస్తాయి.

# తెలంగాణ జాగృతి సింహ గర్జన

**- స్థానిక ఎన్నికల బరిలో దిగేలా మాస్టర్ ప్లాన్**

**- ఫార్వర్డ్ బ్లాక్ సింహం గుర్తు పై పోటీ**





**హైదరాబాద్,జనవరి24( వెలుతురు):**
రాజకీయంగా బలపడడానికి అసవరమైన రీతిలో జాగృతి అధ్యక్షురాలు కవిత అడుగులు వేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఇందుకు అవసరమైన విధంగా పునాదులు వేయాలని చూస్తున్నారు. ఇందులో భాగంగా స్థానిక ఎన్నికల్లో నిలబడాలన్న దిశగా వ్యూహం వేస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ జాగృతి నేతలు స్థానిక సంస్థల ఎన్నికల బరిలోకి దిగనున్నారు. మున్సిపాలిటీలతోపాటు జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికల్లోనూ సింహం గుర్తుతో పోటీ చేయాలని తెలంగాణ జాగృతి నాయకత్వం నిర్ణయించింది. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీతో సంప్రదింపులు పూర్తి చేసిన తెలంగాణ జాగృతి నాయకత్వం.. ఆ పార్టీకి చెందిన సింహం గుర్తుతో ఎన్నికల బరిలోకి దిగాలని నిర్ణయించింది. ఇటీవల జరిగిన చర్చల్లో ఈ అంశంపై ఏఐఎఫ్‌బీ పార్టీ, తెలంగాణ జాగృతి మధ్య సయోధ్య కుదిరినట్లు తెలుస్తోంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇప్పటికే రాజకీయ పార్టీ రిజిస్ట్రేషన్ పక్రియలో వేగం పెంచారు. అయితే, పార్టీ రిజిస్ట్రేషన్ పూర్తి కావడానికి రెండు నుంచి మూడు నెలల సమయం పట్టే అవకాశం ఉందని అంచనా. ఈలోపు రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలతోపాటు జిల్లా, మండల పరిషత్ ఎన్నికల్లోనూ ఏఐఎఫ్‌బీ సింహం గుర్తుతో బరిలోకి దిగాలని జాగృతి నాయకత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ జాగృతి నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆమె వల్ల ప్రధానంగా నష్టపోయేది బిఆర్ఎస్ పార్టీయే. ఇది కాంగ్రెస్‌కు లాభించగలదు. అలాగే బిజెపికి కొంత దెబ్బతినగలదని అంటున్నారు.

# అమెరికాలో దారుణ ఘటన

**- కుటుంబ తగాదాలతో నరమేథం**

**- భారత సంతతి వ్యక్తి కాల్పుల్లో భార్య మరో ముగ్గురు హతం**

**న్యూయార్క్,జనవరి24( వెలుతురు):**
అమెరికాలో భారత సంతతికి చెందిన నలుగురు వ్యక్తులు హత్యకు గురయ్యారు. కుటుంబ తగాదాల వల్ల ఓ వ్యక్తి తన భార్యతో పాటు బంధువులను కాల్చి చంపాడు. జార్జియాలోని లారెన్స్‌విల్లే నగరంలో అమెరికా కాలమానం ప్రకారం శుక్రవారం ఉదయం జరిగిన ఈ ఘటనకు సంబంధించి విజయ్ కుమార్ (51)ను పోలీసులు అరెస్టు చేశారు. మీడియా కథనాల ప్రకారం.. కాల్పుల విషయం పోలీసులకు ఫోన్‌కాల్ ద్వారా సమాచారం అందింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకోగా.. అక్కడ నలుగురు భారత సంతతి వ్యక్తులు విగత జీవులుగా పడి ఉండటాన్ని గుర్తించారు. కుటుంబ తగాదాల వల్లే విజయ్‌కుమార్ వారిని కాల్చి చంపాడని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. మృతులను కుమార్ భార్య మీను డోగ్రా (43), బంధువులు గౌరవ్ కుమార్ (33), నిధి చందర్ (33), హరీష్ చందర్(38)గా గుర్తించారు. కాల్పుల సమయంలో ఇంట్లో ముగ్గురు పిల్లలు ఉన్నారని, ఆత్మరక్షణ కోసం వారు ఒక గదిలో దాక్కున్నారని పోలీసులు తెలిపారు. వారిలో ఒకరు తమకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతోనే.. విషయం వెలుగులోకి వచ్చిందన్నారు. పిల్లలను సురక్షితంగా వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు వివరించారు. దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామన్నారు. ఇక, ఈ ఘటనపై అట్లాంటాలోని భారత కాన్సులేట్ జనరల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. నిందితుడు అరెస్టయ్యాడని.. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని పేర్కొంది.

# కేవలం సినీ గ్రామర్‌తో విజయం సాధించలేరు

**- రాజకీయాల్లో రాణించడానికి సత్తా ఉండాలి**

**- అందరిని మించిన గ్లామర్ ప్రధాని మోడీది**

**- కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ఆసక్తికర వ్యాఖ్యలు**



**విశాఖపట్టణం,జనవరి24( వెలుతురు):**
సినిమా గ్లామర్‌తో మాత్రమే రాజకీయాల్లో విజయం సాధించడం సాధ్యం కాదని కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇక, దేశంలో సినీ స్టార్లను మించిన స్టార్ ప్రధాని నరేంద్ర మోడీ అని శ్రీనివాస్ వర్మ వ్యాఖ్యానించారు. విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ తర్వాత సినిమా గ్లామర్‌ను మాత్రమే ఆధారంగా చేసుకుని రాజకీయాల్లో రాణించిన ఉదాహరణలు లేవని స్పష్టం చేశారు. అయితే, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను బలమైన ప్రజా నాయకుడిగా శ్రీనివాస్ వర్మ అభివర్ణించారు. ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యల కోసం పోరాడే నాయకత్వం ఆయనదని ప్రశంసించారు. కూటమిగా కలిసిపోటీ చేయడం వల్లే ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధ్యమైందని తెలిపారు. మోడీ నాయకత్వంలోనే బీజేపీ దేశవ్యాప్తంగా విస్తరిస్తోందన్నారు. రాబోయే రోజుల్లో బెంగాల్, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా బీజేపీ విజయాన్ని సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాజకీయ పొత్తుల విషయంలో అగ్రనాయకత్వం చర్చించి తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. మరోవైపు, విశాఖ స్టీల్ ఎ÷–లాంట్ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం సమీక్షలు నిర్వహిస్తోందన్నారు. స్టీల్ ఎ÷–లాంట్‌పై ఉన్న ఆర్థిక భారం తగ్గించేందుకే అ÷ూఈ బలగాల ఉపసంహరణ జరిగిందని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 4న ఉక్కు శాఖ కార్యదర్శి విశాఖ స్టీల్ ఎ÷–లాంట్‌ను సందర్శించనున్నారని, అక్కడి పరిస్థితులపై సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. స్టీల్ ఎ÷–లాంట్‌ను కాపాడటానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి స్పష్టం చేశారు కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ..

# సొంత కుటుంబ సభ్యుల ఫోన్లూ ట్యాప్

**- తండ్రి కెసిఆర్ ఫోన్లను కూడా ట్యాప్ చేసిన ఘనుడు**

**- కెటిఆర్‌పై విరుచుకు పడ్డ మంత్రి వివేక్**



**మంచిర్యాల,జనవరి24( వెలుతురు):**
సొంత చెల్లె కవిత, బావ హరీశ్ రావు, తండ్రి కేసీఆర్ ఫోన్లను కూడా కేటీఆర్ ట్యాపింగ్ చేయించారని మంత్రి వివేక్ ఆరోపించారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా ఫోన్ ట్యాపింగ్ చేశారని మండిపడ్డారు. చెన్నూరు మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి శంకుస్థాపన చేశారు. సుమారు కోటి 25 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడిన ఆయన.. కేటీఆర్,కేసీఆర్ రిటైర్డ్ పోలీస్ అధికారులతో ఫోన్ ట్యాపింగ్ లకు పాల్పడ్డారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఫైర్ అయ్యారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ కుంభకోణాల్లో కోట్ల రూపాయల దండుకొని పేద ప్రజల నడ్డి విరిచారని విమర్శించారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎనికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. చెన్నూరు మున్సిపాలిటీనీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు వివేక్. సుమారు 500 కోట్ల నిధులతో మున్సిపాలిటీలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ పనులు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కోల్ బ్లాక్ టెండర్ లలో అక్రమాలు జరిగాయని ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయన్నారు. వారు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవన్నారు. టెండర్ పక్రియ చాలా పారదర్శకంగా జరుగుతుందన్నారు. కావాలనే కేటీఆర్, హరీశ్ రావులు ప్రభుత్వం పైన బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మంత్రి వివేక్ మండిపడ్డారు. కొత్త మైన్స్ వస్తేనే సింగరేణికి మనుగడ ఉంటుంది.. ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. త్వరలో రామకృష్ణ పూర్ లో కొత్త మైన్ రాబోతుందని ఆ ప్రాంతానికి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు.

# నాంపల్లి ఫర్నీచర్ షాపులో అగ్నిప్రమాదం

**- తక్షణమే మంటలను ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది**

**- భారీగా పొగ, మంటలు చెలరేగడంతో ట్రాఫిక్ జామ్**




**హైదరాబాద్,జనవరి24 ( వెలుతురు):**
హైదరాబాద్ నగరంలోని రద్దీ ప్రాంతమైన నాంపల్లిలో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఒక ఫర్నిచర్ షోరూమ్‌లో ఒక్కసారిగా చెలరేగిన మంటలు నిమిషాల వ్యవధిలోనే భవనం మొత్తానికి వ్యాపించాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నాంపల్లి ప్రధాన రహదారిపై ఉన్న ఒక నాలుగు అంతస్తుల కమర్షియల్ భవనంలో ఈ ప్రమాదం సంభవించింది. భవనం కింద ఉన్న సెల్లార్‌లోని హోల్‌సేల్ ఫర్నిచర్ షాపులో మొదట మంటలు ప్రారంభమయ్యాయి. లోపల ఫర్నిచర్ సామాగ్రి అధికంగా ఉండటంతో మంటలు వేగంగా పై అంతస్తుల వరకు వ్యాపించాయి. దట్టమైన పొగలు పరిసర ప్రాంతాలను కమ్మేయడంతో జనం పరుగులు తీశారు. ప్రమాద సమయంలో భవనంలో ఇద్దరు నుండి నలుగురు పిల్లలు చిక్కుకున్నట్లు వార్తలు రావడంతో ఒక్కసారిగా ఆందోళన నెలకొంది. అయితే, అగ్నిమాపక సిబ్బంది రాకముందే స్థానిక యువకులు సాహసించి భవనంలోకి వెళ్లి పిల్లలను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. భవనంలోని మిగిలిన కుటుంబాలను , పక్కనే ఉన్న రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లోని నివాసితులను అధికారులు వెంటనే ఖాళీ చేయించారు. మంటలను అదుపు చేసేందుకు నాలుగు ఫైర్ ఇంజన్లు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. అయితే, భవనం ఇరుకైన సందులో ఉండటం , చుట్టూ సెట్‌బ్యాక్స్ లేకపోవడంతో అగ్నిమాపక యంత్రాలు లోపలికి వెళ్లడానికి వీలు పడలేదు. దీంతో సిబ్బంది పక్కనే ఉన్న భవనాల గోడలపైకి ఎక్కి ప్రాణాలకు తెగించి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. ప్రధాన రహదారిపైనే ఈ ప్రమాదం జరగడంతో నాంపల్లి నుంచి అబిడ్స్ వెళ్లే మార్గంలో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. పరిస్థితిని గమనించిన ట్రాఫిక్ పోలీసులు వెంటనే వాహనాల రాకపోకలను ఇతర మార్గాల్లోకి మళ్లించారు. గంటల తరబడి శ్రమించిన అనంతరం అగ్నిమాపక సిబ్బంది మంటలను ప్రాథమికంగా అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో ఆస్తి నష్టం భారీగానే ఉన్నప్పటికీ, ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. నగరంలోని ఇరుకైన ప్రాంతాల్లో అగ్నిమాపక నిబంధనలు పాటించకపోవడం వల్ల ఇలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

# మేడారంలో స్త్రీశక్తి షాపుల ఏర్పాటు

**- నిత్యావసరాలు, ఆహార పదార్థాల స్టాల్స్**

**- రూ. 6 కోట్ల వ్యయంతో 565 షాపులు**

**ములుగు,జనవరి24 ( వెలుతురు):**
మహిళాభ్యున్నతికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నది. ప్రతి సందర్భాన్ని మహిళల ఆర్థిక చేకూర్పుకు అవకాశంగా మార్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. మేడారం మహాజాతరకు వచ్చే భక్తులకు అవసరమైన నిత్యావసర వస్తువులు, ఆహార పదార్థాలు విక్రయించుటకు ఇందిరా మహిళా శక్తి ద్వారా రూ. 6 కోట్ల వ్యయంతో 565 షాపులను ప్రభుత్వం రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా ప్రభుత్వం మంజూరు చేసింది. మొత్తం 37 లొకేషన్లలో 27 రకాల వ్యాపారాలను మహిళలు నిర్వహించనున్నారు. ఇందులో మేడారం చుట్టుపక్కల ప్రాంతాల్లో 464 యూనిట్స్, మేడారం రాక పోకలు జరిగే మార్గంలో 63 యూనిట్స్ ఏర్పాటు చేశారు. మిగిలిన యూనిట్స్ ఇతర చోట్ల నెలకొల్పారు. మంత్రి శ్రీమతి దనసరి అనసూయ– సీతక్క చొరవతో మేడారం జాతర సందర్భంగా ఏర్పాటుచేసిన స్టాల్స్ ద్వారా ఈ ప్రాంత సంఘాల మహిళలు లబ్ది పొందనున్నారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా ఇప్ప పువ్వు లడ్డులు, మిల్లెట్ లడ్డులు, రాగి లడ్డులు, పల్లీ లడ్డులు విక్రయ స్టాల్స్, ఇప్ప నూనె, కారం, పసుపు, మసాలా యూనిట్స్, రాగి జావ/టిఫిన్, రొట్టెల యూనిట్,



మి÷–లలెట్ షేక్, స్వీట్ కార్న్, పాప్ కార్న్, టీ స్టాల్స్, స్నాక్స్ స్టాల్స్, తెలంగాణ పిండి వంటలు, పచ్చళ్ళు, పూజా సామాగ్రీ విక్రయ స్టాల్స్ తో పాటు బేకరీ, బ్యాంబు చికెన్, చికెన్, క్లాత్ రెడీ మేడ్ డ్రెస్సెస్, గాజులు, బెల్లం, కొబ్బరికాయలు, పూలు, భోజన, అల్పాహార, కిరాణా జనరల్ స్టోర్, కూల్ డ్రింక్స్, పాలు, ఫాస్ట్ ఫుడ్, మొబైల్ ఫిష్ / కర్రీ అవుట్ లెట్, కోళ్ల విక్రయ అవుట్ లెట్, కోడి గుడ్ల స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్ ద్వారా ఆయా కుటుంబాలు ఆర్థికముగా అభివృద్ధి చెందనున్నాయి. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి పథకం అండగా నిలుస్తుంది.

# కాశ్మీర్‌లో మంచు దుప్పటి



**శ్రీనగర్,జనవరి24( వెలుతురు):**
జమ్మూకశ్మీర్‌లో భారీ హిమపాతం కురుస్తోంది. రెండ్రోజుల నుంచి విపరీతంగా మంచు కురుస్తుండటంతో పలు ప్రాంతాలు శ్వేతవర్ణంలోకి మారిపోయాయి. గందేర్బల్, రాజౌరీలోని ప్రాంతాలు, మాతా వైష్ణో దేవి ఆలయంపై దట్టమైన మంచు కప్పేసింది. కొన్ని ప్రాంతాల్లో మంచు అడుగుల మేర పేరుకుపోవడంతో యంత్రాల సాయంతో తొలగిస్తున్నారు. ప్రతికూల వాతావరణం కారణంగా పలు రోడ్లను మూసేశారు. కీలక ప్రాంతాల్లో రైల్వే సేవలను రద్దు చేశారు.

# మెడికల్ సూపర్ స్పెషాలిటీలో జిల్లా వాసికి 16వ ర్యాంక్

**అన్నమయ్య,జనవరి24( వెలుతురు):**
అన్నమయ్య జిల్లా కుర్రాడికి మెడికల్ నీట్ సూపర్ స్పెషాలిటీ లో 16వ జాతీయ ర్యాంకు వచ్చింది. అన్నమయ్య జిల్లా కె.వి పల్లి మండలం చిన్నకమ్మ ప్లలెకు చెందిన ఎం.వి.సాయి చరణ్ మెడికల్ నీట్ సూపర్ స్పెషాలిటీ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ అర్హత పరీక్షలో 16 వ ర్యాంకును సాధించినట్లు తెలిపారు. గతంలో ఇతను పోస్ట్ గ్రాడ్యుయేషన్ నీట్ లో జాతీయ స్థాయిలో 251 వ ర్యాంకును సాధించి ఢిల్లీలో రామ్ మనోహర లోహిమ వైద్యశాలలో జనరల్ సర్జరీ వద్ద పీజీని పూర్తి చేసినట్టు తెలిపారు. సాయి చరణ్ తల్లి లీలావతి గృహిణిగాను, తండ్రి వెంకటేశ్వరరావు కె.వి పల్లి మండలం జి÷–లలెల మందలో ఉన్న వైద్యశాలలో బహుళార్ధ సాధక ఆరోగ్య విస్తరణ అధికారిగా ఉన్నారు. ఈ సందర్భంగా యం.వి.సాయి చరణ్ తల్లిదండ్రులు మాట్లాడుతూ ? గ్యాస్ట్రో ఎంట్రాలజీ కోర్సు పూర్తి చేసి, పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నదే తమ ఆశయంగా పెట్టుకున్నామని తమ ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ర్యాంకు సాధించిన ఎం.వి.సాయిచరణ్ ను స్నేహితులు, బంధువులు, అన్నదమ్ములు అభినందించారు.

# నుమాయిష్‌కు రాకండి

**- అగ్నిప్రమాదంతో సజ్జన్నార్ సూచన**

**హైదరాబాద్,జనవరి24 ( వెలుతురు):**
నాంపల్లిలోని ఫర్నిచర్ షాపులో జరిగిన అగ్నిప్రమాదం కారణంగా నుమాయిష్ ను ఒకరోజు నాంపల్లి నుమాయిష్‌ను సందర్శకులు వాయిదా వేసుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ సూచించారు. అగ్నిప్రమాదం కారణంగా ఘటనా ప్రాంతంలో ట్రాఫిక్ స్తంభించిందని, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని, సందర్శకులు తమ ఎగ్జిబిషన్ పర్యటనను ఆదివారానికి వాయిదా వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నాంపల్లిలో బచ్చా క్రిస్టల్ ఫర్నిచర్ దుకాణంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. నాలుగు అంతస్తుల భవనంలో ఇద్దరు చిన్నారులతో సహా ఆరుగురు చిక్కుకున్నట్లు సమాచారం . ఫైరిరజన్లు రంగంలోకి దిగి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమై ఉండొచ్చని అనుమానిస్తున్నారు. గ్రౌండ్ ఫలోర్ నుంచి దట్టమైన పొగలు రావడంతో వారు బయటకు రాలేక పై అంతస్తుల్లోనే ఉండిపోయారు. జేసీబీలు, భారీ క్రేన్ల సహాయంతో భవనం పైభాగంలో ఉన్న వారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు రెస్క్యూ టీమ్ తీవ్రంగా శ్రమించింది.

# మేడారం జాతరు భారీగా తరలుతున్న జనం

**50 క ఓట్లతో భక్తుల కోసం స్నానఘట్టాల ఏర్పాటు**

**ములుగు,జనవరి24 ( వెలుతురు):**
మేడారం జాతరలో సందడి నెలకొంది. భారీగా ప్రజలు తరలి వస్తున్నారు. భక్తులకు ఇబ్బంది లేకుండా రూ. 50 కోట్ల నిధులతో స్నాన ఘట్టాలు ఏర్పాటు చేశారు. మహా జాతరకు మరోమూడు రోజుల వ్యవధే ఉంది. ముందస్తు మొక్కులు చెల్లించుకోవడానికి భక్తులు పెద్దఎత్తున మేడారం తరలివస్తు న్నారు. మహా జాతరను తలపించేలా ప్రధాన కూడళ్లు, గద్దెలు, జంపన్నవాగు స్నాన ఘట్టాలు, తలనీలాలు సమర్పించే కల్యాణకట్టలు, ఆర్టీసీ బస్టాండ్, పార్కింగ్ స్థలాలు, విడిది చేస్తే అటవీ ప్రాంతాల్లో భక్తజనంతో రద్దీగా మారాయి. 3 లక్షల మందికి పైగా భక్తులు ప్రైవేటు, ఆర్టీసీ వాహనాల్లో తరలివచ్చారు. దీంతో రోడ్లపై వాహనాలు బారులు తీరాయి. సమ్మక్క, సారలమ్మలకు ముందస్తు మొక్కులు చెల్లించుకోవడానికి వచ్చిన భక్తులతో మేడారం పరిసరాలన్నీ జనసంద్రంగా మారాయి. వనదేవతలకు మొక్కుల్లో భాగంగా భక్తులు ముందుగా జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించారు. కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. అధికారులు ఏర్పాటు చేసిన క్యూలైన్ల ద్వారా ఎత్తు బంగారం(బెల్లం) నెత్తిన మోస్తూ కాలినడకన దేవస్థానంలోని తల్లుల గద్దెలకు చేరుకున్నారు. ఆదివాసీల ఆచార సంప్రదాయాలలో చీరె, సారె, పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, కొబ్బరికాయలు, బెల్లం, ఒడిబియ్యం, యాట మొక్కులను చెల్లించుకుని తల్లీ సల్లంగా చూడు.. మహా జాతరకు వస్తాం అని వేడుకున్నారు.

# చెత్త నుంచి కరెంట్ ఉత్పత్తి

- ఆ దిగా ప్రభుత్వం అడుగులు

- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సిఎం చంద్రబాబు



**చిత్తూరు,జనవరి24( వెలుతురు):**
ఏడాది క్రితం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా ప్రారంభించినట్లు ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. దీనిని ప్రజలు ఆచరించేలా ఉద్యమంగా తీసుకుని వెళుతున్నామని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మన ఆరోగ్యం బాగుంటుందన్నారు. చిత్తూరు జిల్లా నగరిలో ఆయన పర్యటించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇది ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని.. మన జీవన విధానం కావాలని పిలుపునిచ్చారు. మనం పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలి. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి. మన ఆలోచనలు కూడా స్వచ్ఛంగా ఉండాలన్నారు. చెడు ఆలోచనలతో నేరస్థులు రాజకీయాలు చేస్తే ఏమవుతుందో చూశాం. స్వచ్ఛమైన ఆలోచనలు ఉంటేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. మార్చిలోపు కోటి 12 లక్షల టన్నుల చెత్తను పూర్తిగా తొలగిస్తాం. చెత్త నుంచి కరెంట్ తయారు చేసే ప్రాజెక్టులు విశాఖ, గుంటూరులో వచ్చాయి. కర్నూలు, రాజమహేంద్రవరం, కడప, నెల్లూరులో వీటిని ఏర్పాటు చేస్తున్నాం. వారానికి ఒకసారి స్వచ్ఛ రథాలు వచ్చేలా చేస్తున్నాం. చెత్త తీసుకుని తిరిగి నిత్యావసర వస్తువులు ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నాం. 2018లోనే రాష్ట్రాన్ని ఓడిఎఫ్‌గా తయారు చేశాం. ఇప్పుడు ఓడిఎఫ్ ప్లస్ దిశగా వెళు_న్నామని చంద్రబాబు అన్నారు.

# అమరావతి మాస్టర్ ప్లాన్..టెండర్ నోటిఫికేషన్ జారీ

**అమరావతి,జనవరి24( వెలుతురు):**
అమరావతి రాజధానికి అంతర్జాతీయ విమానాశ్రయం, వరల్డ్ క్లాస్ స్పోర్ట్స్ సిటీ కోసం రెండో విడత భూసమీకరణ ప్రారంభమైన దృష్ట్యా సమీకృత మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు సీఆర్‌డీఏ శ్రీకారం చుట్టింది. ఇందుకోసం అనుభవం కలిగిన కన్సల్టెంట్ నియామకానికి అంతర్జాతీయంగా టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. టెండర్ షెడ్యూల్ డౌన్‌లోడింగ్ ప్రక్రియ ప్రారంభించి.. ఫిబ్రవరి 6వ తేదీ మధ్యాహ్నం 2 గంటల వరకు గడువుగా నిర్ణయించింది. ఈ నెల 28న సీఆర్‌డీఏ ప్రాజెక్టు కార్యాలయంలో ప్రీ-ప్రపోజల్ భేటీ నిర్వహించనుంది.

# నైనీ బ్లాక్ టెండర్లపై విచారణ

- రంగంలోకి దిగిన ఇద్దరు కేంద్ర బృందం సభ్యులు




**హైదరాబాద్,జనవరి24( వెలుతురు):**
నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల వివాదంపై కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇద్దరు సభ్యుల సాంకేతిక కమిటీ సింగరేణి భవనానికి చేరుకుని విచారణను ప్రారంభించింది. సీఎస్ఆర్ నిధుల వినియోగం, టెండర్ నిబంధనలు వంటి అంశాలపై కేంద్ర బృందం ఆరా తీస్తోంది. సింగరేణి సీఎండీ కృష్ణ భాస్కర్ వద్ద ఈ బృందం వివరాలు సేకరిస్తోంది. శుక్రవారం రాత్రి 7 గంటలపాటు విచారణ జరిపింది. నేడు మరోసారి విచారణ చేపట్టిన బృందం వచ్చే సోమవారం తన నివేదికను కేంద్రానికి సమర్పించనుంది. కాగా.. నైనీ బొగ్గు గని టెండర్ నోటిఫికేషన్‌లో సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధన సరికాదని, అక్రమాలకు దారి తీస్తుందని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో టెండర్లను రద్దు చేయాలని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించిన విషయం తెలిసిందే. అలాగే నైనీ బొగ్గు బ్లాక్ టెండర్లలో అవినీతి ఆరోపణలపై స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. సమగ్ర విచారణకు సాంకేతిక కమిటీని ఏర్పాటు చేశారు. ఇద్దరు సభ్యులతో కూడిన కేంద్ర బొగ్గు శాఖ అధికారుల బృందంతో కమిటీ ఏర్పాటైంది. బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, బొగ్గు శాఖ టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. ఈ బృందం సింగరేణిలో పర్యటించి.. నైనీ కోల్ బ్లాక్ టెండర్ రద్దుకు గల కారణాలపై విచారణ జరిపి, ఆ నివేదికను మూడు రోజుల్లో అందజేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.

# ఉత్తరప్రదేశ్‌లో బాలికపై మతమార్పిడికి ఒత్తిడి

- ఐదుగురు ముస్లిం బాలికలపై కేసు నమోదు

**లక్నో, జనవరి24( వెలుతురు):**
ఉత్తరప్రదేశ్‌లోని మోరాదాబాద్ జిల్లా బిలారి పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదుగురు మైనర్ ముస్లిం బాలికలపై కేసు నమోదు అయింది. హిందూ బాలికను బురఖా ధరించమని బలవంతం చేసినట్లు, అలాగే ఆమెను మతం మారాలని ఒత్తిడి చేసినట్లు పోలీస్ అధికారులు పేర్కొన్నారు. కాగా, ఈ ఘటన గత డిసెంబర్ 12వ తేదీన చోటు చేసుకున్నప్పటికీ, ఇటీవలే వెలుగులోకి వచ్చింది. బాధితురాలి అన్న దక్ష్ చౌదరి (16) బిలారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో విషయం బయటకు వచ్చింది. ఐదుగురు బాలికలు చదువుతున్న పాఠశాలతో పాటు ఒకే ట్యూషన్ క్లాస్‌లో హాజరయ్యేవారు.. దీంతో వారు ఆమెను బురఖా ధరించమని, ఇతర మతం స్వీకరించమని ఒత్తిడి చేసినట్లు ఆరోపించారు. ఈ కేసు ఉత్తరప్రదేశ్ మతమార్పిడి నిరోధక చట్టంలోని సెక్షన్ 3, సెక్షన్ 5(1) కింద నమోదు అయింది. ఈ చట్టం ప్రకారం మోసం, బలవంతం, బెదిరింపు, అనుచిత ప్రభావం లేదా ఆకర్షణ ద్వారా జరిగే మతమార్పిడిని నేరంగా పరిగణిస్తుంది. ఇక, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ మత మార్పిడికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అయింది. వీడియోలో ఇరుకైన వీధిలో హిందూ బాలిక బురఖా ధరించగా, మిగతా బాలికలు ఆమె దుస్తులపై బురఖాను సరిచేస్తూ కనిపిస్తున్నారు. వారు రెస్టారెంట్ వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. తన అన్న చూసేస్తాడేమో అన్న భయంతో బాధితురాలు బురఖా ధరించిందని పోలీసులు తెలిపారు. గ్రామీణ ఎస్పీ కున్వర్ ఆకాశ్ సింగ్ మాట్లాడుతూ.. ఫిర్యాదు అందగానే కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. నిందితుల ఉద్దేశం, ఘటన వెనుక ఉన్న కారణాలను లోతుగా పరిశీలిస్తున్నామని చెప్పారు. అయితే, ఈ చట్టం ప్రకారం మైనర్లకు సంబంధించిన మతమార్పిడి కేసుల్లో దోషులుగా తేలితే కనీసం ఐదేళ్ల నుంచి 14 ఏళ్ల వరకు కఠిన శిక్ష విధించవచ్చని హెచ్చరించారు. నిందితులందరూ మైనర్లు కావడంతో వారిని వెంటనే అదుపులోకి తీసుకోలేదని.. ఈ ఘటనపై బలవంతంగా చేశారా అనే అంశంపై విచారణ కొనసాగుతోందని తెలిపారు.


# ఫ్రీగా గూగుల్ ఏఐ కోర్సు..




**హైదరాబాద్, జనవరి24( వెలుతురు):**
ఎక్కడ చూసినా ఆర్టిఫీషియల్ ఇంటెలీజెన్స్ (ఏఐ) టెక్నాలజీ హవా నడుస్తుంది. ఏఐ స్కిల్స్ ఉన్న వారికే జాబ్ మార్కెట్లో ఆకర్షణీయమైన జీతంతో ఉద్యోగ అవకాశాలు దక్కుతున్నాయి. బ్యాంకింగ్, ఫైనాన్స్, సాఫ్ట్‌వేర్, మీడియా సహా ఏ రంగం చూసినా ఏఐ వాడేస్తున్నారు. ఈ క్రమంలో భారతీయ విద్యార్థుల కోసం గూగుల్ ఏకంగా 3 వేలకుపైగా ఏఐ, టెక్ కోర్సులను ఉచితంగా అందిస్తుంది. ఈ ఏడాది గూగుల్ అందించిన అతిపెద్ద ఏఈ అవకాశాలలో ఇది ఒకటి. చాలా మంది ఇప్పటికే ఏఐ కోర్సుల్లో చేరి నైపుణ్యాలను ఒరిసి పట్టుకుంటున్నారు. గూగుల్ ఆఫర్ చేస్తున్న ఈ కోర్సులు ఎందుకూ పనికిరాని సర్టిఫికెట్ కోర్సులుగా భావిస్తే తప్పులో కాలేసినట్లే. ఎందుకంటే ఇది కేవలం యాదృచ్ఛిక అభ్యాస పోర్టల్ కాదు. నిజానికి ఏఈ, క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి పలు సాంకేతికతలను రూపొందించిన గూగుల్ బృందాలచే రూపొందించబడిన కోర్సులు ఇవి.ప్రముఖ దిగ్గజ టెక్ కంపెనీలైన డెలాయిట్, యాక్సెంచర్‌తో సహా 150కి పైగా కంపెనీలు గుర్తించే నిజమైన సర్టిఫికేషన్‌లు ఇవి. ఈ ప్రోగ్రామ్‌లను పూర్తి చేసిన అభ్యర్థులను మాత్రమే ఈ కంపెనీలు నియమించుకుంటున్నాయి. బిగినర్స్ సర్టిఫికేట్‌లు ? నైపుణ్యం బ్యాడ్జ్‌లు ? గూగుల్ క్లౌడ్ సర్ట్‌లు వంటి మూడు స్థాయిల్లో ఈ కోర్సులను గూగుల్ అందిస్తుంది. ముఖ్యంగా ఏఈ, డేటా, క్లౌడ్, ఆటోమేషన్‌లోని కీలక జాబ్ రోల్స్‌కు ఈ నైపుణ్యాలు చాలా అవసరం. స్కిల్ బ్యాడ్జ్‌లను ప్రారంభ స్థాయి నుంచే సంపాదించవచ్చు. పరిశ్రమ గుర్తింపు పొందినగూగుల్ క్లౌడ్ ధృవీకరణలకు అన్ని విధాలుగా మార్పు చేసుకోవచ్చు. దీనితో పాటు ప్రతి నెలా 35 ఉచిత క్లౌడ్ క్రెడిట్‌లను కూడా పొందొచ్చు.కాబట్టి మీరు కేవలం వీడియోల కోసం మాత్రమే కాదు.. దిగ్గజ టెక్ కంపెనీలు ఫోకస్ చేసే నిజమైన ప్రాజెక్ట్‌లను నిర్మిస్తున్నారు. ఇప్పటికే అనేక మంది లింక్డ్ఇన్‌లో పెద్దఎత్తున దరఖాస్తు చేసుకుంటూ, తమ ఆత్మవిశ్వాసం పెంపొందించుకుంటున్నారు. కెరీర్‌లో దూసుకుపోవాలనుకునే వారు వీటిని నేర్చుకోవడం మరింత తెలివైన పని అని నిపుణులు సైతం అభిప్రాయపడుతున్నారు. కంపెనీల్లో ఎక్కువగా డిమాండ్ ఉన్న స్కిల్స్ ఏమిటో తెలుసుకుని.. వాటిని పెంపొందించుకుంటే భవిష్యత్తు మీదే అని అంటున్నారు. కంపెనీలకు డిగ్రీల అవసరం కంటే నైపుణ్యం ఉన్న వ్యక్తులు అవసరం. కేవలం ఏఐ నేర్చుకోవడం మాత్రమే కాదు. గూగుల్ నిశ్శబ్దంగా తన భవిష్యత్ వర్క్‌ఫోర్స్‌ను నిర్మిస్తోందన్న సంగతి మర్చిపోకూడదు. వారు ఇప్పుడు ఉచితంగా ఈ కోర్సుల్లో చేరమని ఆహ్వానిస్తున్నారు. ఏఐలో గెలిచిన వారంతా ఫ్యాన్సీ డిగ్రీలు ఉన్నవారు కాదు. వారు వాస్తవాన్ని గ్రహించి స్కిల్స్ పెంపొందించుకుంటున్నారు. ఇప్పుడిప్పుడే ఏఐ యుగం ప్రారంభం అవుతోంది. ఈ క్రమంలో ఏఐ రైలు ఎక్కేందుకు గూగుల్ మీకు ఫస్ట్-క్లాస్ టిక్కెట్‌ను అందజేస్తుంది.

# ఏప్రిల్ 19న ఛార్ ధామ్ యాత్ర


**న్యూఢిల్లీ, జనవరి24( వెలుతురు):**
ప్రపంచ ప్రఖ్యాత చార్‌ధామ్ దర్శనం కోసం లక్షలాది మంది భక్తులు ఎదురుచూస్తున్నారు. దేశం నలుమూలల నుంచేగాక ఈ ఆలయాల సందర్శన కోసం విదేశాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తుంటారు. ఇప్పటికే చాలా మంది యాత్రికులు ట్రావెల్స్, రైళ్లు, విమానాల కూడా టికెట్ బుక్ చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఛార్‌ధామ్‌కు సంబంధించి యాత్రికులకు అక్కడి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 2026లో చార్‌ధామ్ యాత్ర గత సంవత్సరం కంటే 11 రోజులు ముందుగానే ప్రారంభమవుతుంది. ఈ యాత్ర ఏప్రిల్ 19న, అక్షయ తృతీయ పవిత్ర పండుగ రోజున, గంగోత్రి, యమునోత్రి పుణ్యక్షేత్రాల తలుపులు తెరవడంతో ప్రారంభమవుతుంది. గత సంవత్సరం (2025), చార్‌ధామ్ యాత్ర ఏప్రిల్ 30న ప్రారంభమైంది. కానీ ఈ సంవత్సరం తేదీల శుభ యాదృచ్ఛికం కారణంగా.. ఏప్రిల్ 19నే యాత్ర సందర్శన ప్రారంభిస్తున్నారు. ప్రయాణ సమయం పెరగడం వల్ల దేశం, ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే యాత్రికులకు దర్శనం కోసం ఎక్కువ సమయం లభించనుంది. అంతేగాక, స్థానిక హోటళ్ల యజమానులు, టాక్సీ ఆపరేటర్లు, వ్యాపారవేత్తలకు మంచి లాభాలను తీసుకురానుంది. ఈ అదనపు సమయం పర్యాటక వ్యాపారాన్ని గణనీయంగా పెంచుతుందని స్థానికులు చెబుతున్నారు. చార్ ధామ్ యాత్ర ప్రారంభానికి అక్షయ తృతీయ ఒక ప్రత్యేక రోజుగా పరిగణించబడుతుంది. హిందూ పంచాంగం ప్రకారం, అక్షయ తృతీయ వైశాఖ మాసంలోని ప్రకాశవంతమైన పక్షంలో మూడవ రోజున




వస్తుంది. 'అక్షయం' అంటే ఎప్పటికీ క్షీణించనది అని ర్థం. గ్రంథాల ప్రకారం.. ఈ రోజున చేసే దానధర్మాలు, జపాలు, పుణ్యకార్యాలు శాశ్వత ఫలాలను ఇస్తాయి. ఈ రోజు సత్య యుగం, త్రేతా యుగాల ప్రారంభంగా పరిగణించబడుతుంది. ఈ రోజు బద్రీనాథ్ ధామ్, గంగోత్రి-యమునోత్రి ద్వారాలు తెరవడానికి అత్యంత పవిత్రమైనదిగా పరిగణిస్తారు. ఎందుకంటే ఇది కొత్త ప్రారంభాలు, శ్రేయస్సును సూచిస్తుంది.గత ఎదురైన ప్రతికూల పరిస్థితులు.. 2025 తీర్థయాత్ర అనేక ప్రతికూల పరిస్థితులు చోటు చేసుకున్నాయి. సరిహద్దు ఉద్రిక్తతలు, తదనంతరం ధరాలిలో ప్రకృతి వైపరీత్యాలు యాత్రికులకు ఆటంకం కలిగించాయి. భద్రతా కారణాల దృష్ట్యా పరిపాలన అనేకసార్లు తీర్థయాత్రను నిలిపివేయవలసి వచ్చింది. ఈ అనుభవాల దృష్ట్యా, ఈసారి పరిపాలనా యంత్రాంగం ఇప్పటికే అన్ని విధాలా అప్రమత్తంగా ఉంది.సన్నాహాలు ముమ్మరంగా.. వాటిపై నిషేధం.. చార్‌ధామ్ యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. తీర్థయాత్రకు సంబంధించిన ప్రాథమిక సన్నాహాల సమీక్షను పూర్తి చేశారు. రోడ్డు మరమ్మతులు, తాగునీటి ఏర్పాట్లు, యాత్రికుల నమోదు కోసం ఒక బ్లూప్రింట్ సిద్ధం చేస్తున్నారు. భారీ సంఖ్యలో వచ్చే భక్తులకు తగినట్లుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చార్‌ధామ్ ఆలయాల్లో మొబైల్ ఫోన్లను నిషేధిస్తున్న ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది.

# ఒక వైపు సొంత జిల్లా.. మరోవైపు పార్లమెంట్ ఇన్‌చార్జ్ బాధ్యతలు

**హైదరాబాద్, జనవరి24( వెలుతురు):**
రానున్న మున్సిపల్, కార్పొరే షన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి పనిచేయడమంటే రెండు పడవల్లో కాళ్లు పెట్టి ప్రయాణించడంలా రాష్ట్ర మంత్రులు భావిస్తున్నారు. మున్సిపోల్స్‌లో భారీసంఖ్యలో మున్సిపల్, కార్పొరేషన్ స్థానాలు కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ సిద్ధం చేసుకుంది. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా కాం గ్రెస్ పార్టీ మంత్రులకు ఇన్‌చార్జ్ బాధ్యతలను అప్పగించింది. దీంతో సొంత నియోజకవర్గం, జిల్లాలోని మున్సిపాలిటీలను గెలిపించుకోవడంతో పాటు.. మరోవైపు ఇన్‌చార్జ్‌గా ఉన్న పార్లమెంట్ నియోజక వర్గాల్లో పార్టీ విజ యం కోసం మంత్రులు పనిచేయాల్సి ఉంటుంది.అయితే ఈ ఎన్నికల్లో ఒకవేళ ప్రతికూల ఫలితాలే వస్తే, ఆ ప్రభా వం తమపై పడుతుందనే భయం మంత్రులను వెంటాడుతోంది. మం త్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీకి చెందిన అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జులు.. పురపోరులో పోటీ చేసే ఆశావహుల నుంచి




దరఖాస్తులు తీసుకోవాల్సి ఉంటుంది. ఒక్కో వార్డుకు కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీచేసేవారు పదుల సంఖ్యలో ముందుకొ చ్చే పరిస్థితి కనిపిస్తోంది. ఇలాంటి సమయంలో మిగతావారిని ఒప్పించి.. ప్రజల్లో పట్టున్న వారినే ఎంపిక చేయాలని పార్టీ పెద్దలు చూచించారు. ఈ విషయంలో ఎంత ప్రయత్నించినా, టికెట్ రానివారు రెబల్స్‌గా బరిలో ఉండేందుకు సిద్ధమవుతారు.ఇలాంటి సమయంలో ఇన్‌చార్జ్‌లుగా ఉన్న మంత్రు లు కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఒకవేళ రెబల్స్ బుజ్జగింపులకు తలొగ్గకుండా బరిలోనే ఉంటే.. పార్టీ అభ్యర్థుల విజయంపైన ప్రభావం కనిపిస్తుంది. అది ప్రతికూలమైతే, ఫలితాల తర్వాత మిగిలేది తలవంపులేనని మంత్రులు భావిస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో జరిగిన చిన్న చిన్న పొరపాట్లు.. పురపోరులో జరగకుండా చూడాల్సి బాధ్యత కూడా మంత్రులపైనే పెట్టారు. ఇది తమకు ఒక టాస్క్‌గానే ఉంటుందని కొందరు మంత్రులు అంతర్గతంగా ఆందోళన చెందుతున్నారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఒక్కో డివిజన్‌కు ఒక మంత్రికి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు.దీనితోపాటు 100 ఓట్లకు ఒక పార్టీ నాయకుడిని నియమించడం వల్లే విజయం సాధ్యమైందనే విషయం వారు గుర్తుచేస్తున్నారు. కానీ, మున్సిపల్, కార్పోరేషన్ ఎన్నిక ల్లో ఇటు సొంత జిల్లాలు, అటు ఇన్‌చార్జ్‌గా వ్యవహరించనున్న పార్లమెంట్ నియోజకవర్గాల్లో పార్టీ నాయకులు, కేడర్‌ను సమన్వయం చేయడం, రెండుచోట్లా అభ్యర్థుల విజయం కోసం ప్రచారం చేయడం అంత సులువైన పనేమి కాదనే చర్చ జరుగుతోంది. ఒక్కో పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని మున్సిపాలిటీలతో పాటు సొంత నియోజకవర్గంలో ప్రచారం చేయడం ఎలా సాధ్యమవుతుందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

# అసెంబ్లీ పునర్విభజన సాధ్యమేనా

**హైదరాబాద్, జనవరి24( వెలుతురు):**
అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన అంశం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని, మేడ్చల్ మూడు అసెంబ్లీ నియోజకవర్గాలుగా విడిపోతుందని మంత్రి వెంకటరెడ్డి ప్రకటించడంతో జిల్లాలో కొత్త వాటిపై తీవ్ర చర్చ జరుగుతోంది. 2028 వరకు నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందో లేదోనని అనుమానాలు వెలువడుతున్న వేళ మంత్రి వెంకట్ రెడ్డి దీనిపై క్లారిటీ ఇచ్చారు.మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మేడ్చల్ జిల్లా అలియాబాద్ లో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సన్నాహక సమావేశానికి పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వచ్చే ఎన్నికల నాటికి మేడ్చల్ మూడు నియోజకవర్గాలుగా ఏర్పడుతుందని అనడమే గాక, రాష్ట్రంలో 153 అసెంబ్లీ నియోజకవర్గాలలో 125 గెలుపొందుతామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 119 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. పునర్విభజన జరిగితే 153 కు పెరుగుతాయి. మంత్రికి పక్కా సమాచారం ఉండడం వల్లే క్లారిటీ ఇచ్చినట్లు తెలుస్తోంది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటనతో ఆశావహులు ఉత్సాహపడుతున్నారు. తమకు పోటీ చేసే అవకాశం దక్కుతుందని జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన నాయకులు భావిస్తున్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో సుమారు 7 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. మేడ్చల్ నియోజకవర్గం మూడుగా విడిపోతే తమ నియోజకవర్గంలోనూ మూడు ఏర్పడుతాయని కుతుబు ల్లాపూర్ నాయకులు భావిస్తున్నారు. మల్కాజిగిరి, ఉప్పల్, కూకట్పల్లి నియోజక వర్గాలలోనూ కొత్తవి ఏర్పడనున్నాయి. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని ప్రకటించగా, మరికొందరు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి మహిళా బిల్లు ఆమోదించిన సందర్భంలో నియోజకవర్గాల పునర్విభజన చేసి మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించారు. జనాభా గణన ఉన్నందున 2028 అసెంబ్లీ, 2029 పార్లమెంట్ ఎన్నికల వరకు పునర్విభజన పూర్తి కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. 2001లో చేసిన 84 రాజ్యాంగ సవరణలో 2026 తర్వాత చేపట్టే జనగణన ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరగాలని అందులో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం 2014 లోని సెక్షన్ 28 (1) ప్రకారం తెలంగాణలో 153 కు, ఆంధ్రప్రదేశ్లో 225 కు పెంచుకునే వెసులబాటు కల్పించారు.దీని ప్రకారం వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు సీట్లు పెరుగుతాయని భావించారు. సుప్రీంకోర్టులో నియోజకవర్గాల పునర్విభజన విషయమై పిటిషన్ దాఖలు అయింది. జన గణన తర్వాతే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లో పునర్విభజన ఉంటుందని కేంద్రం కోర్టుకు తెలిపింది. జనగణన పూర్తయ్యే వరకు నియోజకవర్గాల పునర్విభజన ఉండబోదని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం 2027 జూన్ 4న జనగణనకు షెడ్యూల్ ప్రకటించింది. జనగణనకు చాలా సమయం పడుతుందని 2029 ఎన్నికల వరకు పూర్తి కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. 2029 వరకు జనగణన పూర్తి చేసి పునర్విభజన ప్రక్రియ పూర్తి అవుతుందో, ప్రస్తుత నియోజకవర్గాల ఆధారంగానే ఎన్నికలు జరుగుతాయో వేచి చూడాల్సిందే!

## ఎప్రిల్ 10న స్వయంభు విడుదల

యంగ్ అండ్ డైనమిక్ హీరో నిఖిల్ సిద్దార్థ్ కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచిపోయే అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'స్వయంభూ' విడుదల తేదీని చింత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా విడుదలపై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఈ ఏడాది వేసవి కానుకగా, ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఈ పాన్-ఇండియా చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. భారీ బడ్జెట్‌తో, అత్యున్నత సాంకేతిక విలువలతో తెరకెక్కుతున్న ఈ పీరియడ్ యాక్షన్ డ్రామా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా కోసం నిఖిల్ పడుతున్న శ్రమ అంతా ఇంతా కాదు. ఒక యోధుడి పాత్రలో పరకాయ ప్రవేశం చేయడానికి ఆయన తన శరీరాకృతిని పూర్తిగా మార్చుకున్నారు. కేవలం ఫిజిక్ మాత్రమే కాకుండా, యుద్ధ సన్నివేశాల్లో సహజత్వం కోసం విదేశాల్లో కత్తిసాము, గుర్రపు స్వారీ ,విలువిద్యలో ప్రత్యేక శిక్షణ పొందారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో విజువల్స్ హాలీవుడ్ ప్రమాణాలకు ఏమాత్రం తగ్గకుండా ఉంటాయని సమాచారం. అయితే తాజాగా నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన గ్లింప్స్ ఫస్ట్ లుక్ పోస్టర్లు ఇప్పటికే సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేయగా, ఇప్పుడు రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సినిమాపై అంచనాలను మరో మెట్టు ఎక్కించింది. ఈ చిత్రంలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. విజువల్ వండర్‌గా తెరకెక్కుతున్న ఈ చారిత్రక గాథ తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.




## ఓటీటీలోకి రోషన్ 'ఛాంపియన్' స్ట్రీమింగ్ ఎక్కడంటే?

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) జనవరి 24 :** రోషన్ మేకా హీరోగా నటించిన పీరియాడిక్ యాక్షన్ మూవీ ' ఛాంపియన్ '. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అనస్వర రాజన్ హీరోయిన్ గా నటించింది. గతేడాది క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 25న థియేటర్లలో రిలీజైన ఈ చిత్రానికి మంచి రెస్పాన్స్ వచ్చింది.ఇప్పుడీ సినిమా ఓటీటీలో అలరించడానికి రెడీ అయింది.ఛాంపియన్' మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. జనవరి 29వ తేదీ నుంచి ఓటీటీ ఫ్లాట్ ఫామ్ లో స్ట్రీమింగ్ చేయాలని నిర్ణయించుకుంది. తెలుగుతో పాటుగా తమిళం, కన్నడ,మలయాళ భాషల్లోనూ అందుబాటులో ఉంటుందని తెలిపింది. "ఫుట్ బాల్ గ్రౌండ్ కి ఛాంపియన్, కానీ రంగంలో సైనికుడు" అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. ఛాంపియన్' సినిమాలో రోషన్, అనస్వర రాజన్ తో పాటుగా నందమూరి కళ్యాణ్ చక్రవర్తి, నరేష్, అవంతిక, సంతోష్ ప్రతాప్, కేకే మీనన్, ప్రకాష్ రాజ్, మురళీ శర్మ, వెన్నెల కిషోర్, అర్చన, రవీంద్ర విజయ్, కోవై సరళ తదితరులు ఇతర పాత్రలు పోషించారు. దుల్కర్ సల్మాన్ క్యామియో రోల్ చేశారు. సి. అశ్వినీదత్ సమర్పణలో స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్స్ పై ప్రియాంక దత్, సి.కె. మోహన్, జెమిని కిరణ్ సంయుక్తంగా నిర్మించారు. మిక్కీ జె మేయర్ సంగీతం సమకూర్చారు. ఆర్. మది సినిమాటోగ్రఫీ నిర్వహించిన ఈ చిత్రానికి కోటగిరి వెంకటేశ్వర రావు ఎడిటింగ్ చేశారు.




## బాలకృష్ణ, గోపీచంద్ కాంబినేషన్‌లో 111వ సినిమా

### మార్చి నుంచి రెగ్యులర్ షూటింగ్‌కు ప్లాన్




నందమూరి బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్ అంటేనే బాక్సాఫీస్ వద్ద మాస్ జాతర మొదలైనట్లే. 'వీరసింహా రెడ్డి' వంటి భారీ హిట్ తర్వాత వీరిద్దరి కలయికలో రాబోతున్న 111వ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. అయితే, ఈ సినిమా షూటింగ్ విషయంలో గత కొద్దిరోజులుగా జరుగుతున్న సస్పెన్స్‌కు ఇప్పుడు తెరపడింది. మొదట ఈ ప్రాజెక్ట్‌ను సుమారు రూ.170 కోట్ల భారీ బ్జడెట్‌తో ఒక చారిత్రక నేపథ్యం ఉన్న కథతో చేయాలనుకున్నారు. కానీ, ప్రస్తుతం మారిన మార్కెట్ పరిస్థితులు, బ్జడెట్ లెక్కల దృష్ట్యా ఆ కథను పక్కన పెట్టి, బాలయ్య ఇమేజ్‌కు సరిపోయే పక్కా మాస్ యాక్షన్ కథను గోపీచంద్ సిద్ధం చేశారు. ఇటీవలే దర్శకుడు వినిపించిన ఈ కొత్త కథకు బాలయ్య గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, వచ్చే మార్చి నెల నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ 'వృద్ధి సినిమాస్' ధృవీకరించింది. తొలి షెడ్యూల్‌లోనే బాలయ్య మార్క్ అదిరిపోయే యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు. ఇక హీరోయిన్ విషయానికి వస్తే, పాత కథ ప్రకారం నయనతారను ఎంపిక చేసినప్పటికీ, ఇప్పుడు కథ మారడంతో ఆమెనే కొనసాగిస్తారా లేక కొత్త హీరోయిన్‌ను తీసుకుంటారా అనే దానిపై సస్పెన్స్ నెలకొంది. ఏదేమైనా, బాలయ్య మార్క్ పవర్‌ఫుల్ డైలాగులు, గోపీచంద్ టేకింగ్ కలిసి మరోసారి బాక్సాఫీస్ వద్ద రికార్డులను తిరగరాయడం ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## రాజాసాబ్ నుంచి సహనా సహనా వీడియో సాంగ్ విడుదల



సంక్రాంతి కానుకగా బాక్సాఫీసు ముందుకొచ్చిన చిత్రాల్లో 'ది రాజాసాబ్' ఒకటి. ప్రభాస్ హీరోగా మారుతి తెరకెక్కించిన చిత్రమిది. ఇందులోని మెలొడీ 'సహనా సహనా' ఫుల్ వీడియో విడుదలైంది. ప్రభాస్-నిధి అగర్వాల్‌పై రూపొందించిన సాంగ్ ఇది. ఈ చిత్రం మంచి టాక్‌తో ప్రభాస్ మేనరిజాన్ని బాగా ఎలివేట్ చేసింది. మంచి టాక్ తెచ్చుకున్న ఈ సినిమా థియేటర్లలో ఆడుతోంది.

## దురంధర్‌ను మించిన బోర్డర్-2

దేశభక్తి నేపథ్యంలో తెరకెక్కిన 'బోర్డర్ 2' తొలిరోజు కలెక్షన్ల విషయంలో 'ధురంధర్' ను బీట్ చేసింది. శుక్రవారం విడుదలైన 'బోర్డర్ 2' అదే రోజు.. భారతీయ బాక్సాఫీసు వద్ద రూ.32 కోట్లు (నెట్) కలెక్షన్లు రాబట్టింది. 'ధురంధర్' తొలిరోజు కలెక్షన్లు రూ.28.60 కోట్లు మాత్రమే. సన్నీ దేవోల్, వరుణ్ ధావన్, దిల్జీత్ దోసాంజ్, అహాన్ శెట్టి ప్రధాన పాత్రల్లో అనురాగ్ సింగ్ 'బోర్డర్ 2'ను తెరకెక్కించారు. 1971 ఇండో - పాక్ యుద్ధం నేపథ్యంలో జేపీ దత్తా తెరకెక్కించిన 'బోర్డర్'కు కొనసాగింపుగా వచ్చింది. ఈ సీక్వెల్ 28 ఏళ్ల తర్వాత వచ్చినా ప్రేక్షకాదరణ పొందడం విశేషం. ఈ సినిమా 1971 యుద్ధం తర్వాత జరిగిన మరో కీలకమైన సరిహద్దు పోరాటం చుట్టూ తిరుగుతుంది. మొదటి భాగంలో కేవలం ఆర్మీ పోరాటాన్ని మాత్రమే చూపిస్తే.. ఈసారి ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ సంయుక్తంగా చేసిన త్రిముఖ పోరును కళ్లకు కట్టినట్లు ఉద్వేగభరితంగా చూపించారు. వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' రికార్డులు సృష్టించిన సంగతి తెలిసిందే. గతేడాది డిసెంబరు 5న విడుదలైన ఈ సినిమా రూ.1300? కోట్లు రాబట్టింది. అత్యధిక వసూలు చేసిన బాలీవుడ్ చిత్రాల జాబితాలో రెండో స్థానం, అత్యధిక కలెక్షన్లు రాబట్టిన భారతీయ సినిమా లిస్ట్‌లో నాలుగులో స్థానంలో నిలిచింది. తొలిరోజు కలెక్షన్ల హవాని బట్టి ఈ 'ధురంధర్' రికార్డును 'బోర్డర్ 2' అధిగమించే అవకాశాలున్నాయని సినీ వర్గాల టాక్.




## ఎంటర్‌టైనింగ్‌గా ఉపేంద్ర లిమాయే టీం బా బా బ్లాక్‌షీప్ టీజర్

దీ్ఖు దీ్ఖు దీశ్రీఖఎెని ాష్ట్రవవజూ । యానిమల్ సినిమాతో తెలుగులో మంచి పాపులారిటీ తెచ్చుకున్నాడు మరాఠి యాక్టర్ ఉపేంద్ర లిమాయే. ఆ తర్వాత సంక్రాంతికి వస్తున్నాం చిత్రంలో తన డైలాగ్ డెలివరీతో అదరగొట్టేశాడు. ఇప్పుడు బా బా బ్లాక్‌షీప్ టీంతో వినోదాన్ని పంచేందుకు రెడీ అవుతున్నాడు. క్రైం కామెడీ జోనర్‌లో ఎంటర్‌టైన్ చేసేందుకు వస్తోంది బా బా బ్లాక్‌షీప్ . గుణి మంచికంటి డైరెక్షన్‌లో వస్తున్న ఈ మూవీ టీజర్‌ను శర్వానంద్ లాంచ్ చేశాడు. టీజర్ ప్రారంభంలో అక్షయ్ ఈవెంట్‌లో చెఫ్ లుక్‌లో కనిపించగా.. ఆ తర్వాత విష్ణు ఎంట్రీ ఇస్తాడు. ఈవెనింగ్ సర్‌ప్రైజ్ మామ అని విష్ణుతో చెప్తాడు అక్షయ్. పోలీసులు మన వెంట ఎందుకొస్తున్నారురా.. వాళ్లను కూడా ఇన్వైట్ చేశావా..అని టెన్షన్ పడుతుంటే.. ఉపేంద్ర లిమాయే ఎంట్రీ ఇస్తాడు. జాన్ షెల్లీ హిట్లర్ అనే డాన్ పాత్రలో ఉపేంద్ర లిమాయే క్యారెక్టర్ ఎంటర్‌టైనింగ్‌గా ఉండబోతున్నట్టు టీజర్ హింట్ ఇచ్చేస్తుంది. మీరు దొబ్బేసిన బాక్స్ అండ్ గన్ ఎక్కడడ. నా దగ్గర కొట్టేసిన బాక్స్ ఎవరికి అమ్మేశారని అడిగే డైలాగ్స్ తో సాగే టీజర్ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. చెప్పుకోవడానికి ఇది మామూలు కథ కాదు. అండపిండ బ్రహ్మాండాలనే అల్లాడించే కథ అంటూ విడుదల చేసిన టీజర్ సినిమాపై ఆసక్తి రేకెత్తిస్తోంది. ఈ మూవీలో టిను ఆనంద్, జార్జ్ మరియన్, అక్షయ్ లగుసాని, విష్ణు, కార్తికేయ, విస్మయ శ్రీ, మాళవి లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఆరుగురు వ్యక్తులు.. గన్స్, గోల్డ్ చుట్టూ జరిగే వేట, ముగ్గురి తెలివి తేటలు.. ఒక రోజులో జరిగే ఘటనలు.. ఆరుగురు వ్యక్తుల ప్రయాణంలో వారికి ఎదురైన పరిస్థితులు, ఈ క్రమంలో వచ్చే కామెడీ, క్రైం లాంటి అంశాలు ప్రేక్షకులకు థ్రిల్ కలిగించనున్నట్టు టీజర్ హింట్ ఇచ్చేస్తుంది. ఈ చిత్రాన్ని దోనెపూడి చక్రపాణి సమర్పణలో చిత్రాలయం స్టూడియోపై వేణు దోణెపూడి నిర్మిస్తున్నారు.




## హీరోలుగా ఎంట్రీ ఇస్తున్న డీఎస్పీ, లోకేశ్ కనగరాజ్

తెర వెనక సత్తా చాటిన ఎందరో సాంకేతిక నిపుణులు, డైరెక్టర్లు తెర పైనా సందడి చేశారు. నటులుగానూ తమదైన ముద్ర వేశారు. ఇదే దారిలో ఇప్పుడు మరికొందరు హీరోలుగా పరిచయం కానున్నారు. రెండు దశాబ్దాలకు పైగా తన సంగీతంతో శ్రోతలను ఉర్రూతలూగిస్తున్న దేవిశ్రీ ప్రసాద్ ఎల్లమ్మ' మూవీతో హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు. డప్పు కళాకారుడిగా ఆయన నటిస్తున్నారు. 'బలగం' తర్వాత వేణు యెల్దండి తెరకెక్కిస్తున్న చిత్రమిది. తెలంగాణ గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రానికి సంగీతం కూడా డీఎస్పీనే అందిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో ప్రకటించనున్నారు. ఈ సినిమా చిత్రీకరణ దశలో ఉంది. 'ఖైదీ', 'విక్రమ్' తదితర చిత్రాలతో తెలుగు ప్రేక్షకులనూ థ్రిల్ చేసిన కోలీవుడ్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'డీసీ'. వామికా గబ్బీ హీరోయిన్. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. రొమాంటిక్- యాక్షన్ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. 'టూరిస్ట్ ఫ్యామిలీ'తో ప్రేక్షకులతోపాటు సినీ ప్రముఖుల దృష్టిని



ఆకర్షించిన మలయాళ దర్శకుడు అభిషన్ జీవింత్ ఈ మూవీలో ఓ పాత్ర పోషించిన ఆయన.. 'విత్ లవ్' తో హీరోగా మారారు. ఈ రొమాంటిక్ డ్రామాలో అనస్వర రాజన్ హీరోయిన్. మదన్ దర్శకుడు. ఈ సినిమా ఫిబ్రవరి 6న తెలుగులోనూ విడుదల కానుంది. కొరియోగ్రాఫర్ యశ్ హీరోగా 'ఆకాశం దాటి వస్తావా' సినిమాని 'దిల్ రాజు ప్రొడక్షన్స్' సంస్థ గతంలో ప్రకటించింది. ఈ మేరకు ఓ వీడియోనూ విడుదల చేసింది. కానీ, తర్వాత ఎలాంటి అప్‌డేట్ లేదు. ఈ విభిన్న ప్రేమకథా చిత్రానికి శశికుమార్ దర్శకుడు. ÷ట్ మాస్టర్ పీటర్ హెయిన్ మూవీ కూడా అంతే. అనౌన్స్ చేసి చాలాకాలమైనా మరో అప్‌డేట్ లేదు. ఈ చిత్రానికి మా వెట్రి దర్శకుడు. టైటిల్ ఇంకా ఖరారు కాలేదు.

# మూణ్నాళ్ల ముచ్చటవుతున్న మూడుముళ్ల బంధం



- ప్రియుడితో కలిసి పోర్న్ చూస్తూ..
- వివాహేతర సంబంధాలతో ఛిద్రమవుతున్న కుటుంబాలు
- పెరుగుతున్న విడాకుల కేసులు
- వైవాహిక సంబంధాల వల్లే
- సోషల్ భూతంతో గ్రామాల్లోకి
- పిల్లల భవిష్యత్తును కాల రాస్తున్నాయి
- చట్టలేం చెబుతున్నాయి

## వివాహేతర సంబంధాలు వ్యక్తిగత వైఫల్యమా, సామాజిక నేరమా?

*ప్రియుడితో కలిసి భర్తను చంపి శవం పక్కనే పోర్న్ ఫిలిమ్స్ చూస్తూ... మూడు గంటలు గడిపిన మహిళ, వైవాహిక జీవితానికి అడ్డు వస్తున్నాడనో, మానసిక క్షోభకు గురిచేస్తున్నాడనో ఇటీవలి కాలంలో వివాహేతర సంబంధాలు హింసాత్మక ఘటనలకు దారితీస్తున్నాయి. మానవ సంబంధాలు మంట గలిసి పోతున్నాయి. కుటుంబ వ్యవస్థ కుప్పకూలే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎదిగిన పిల్లలున్నప్పటికీ శారీరక సౌఖ్యం కోసం ఈరకమైన తెగింపునకు అనేక మంది పాల్పడుతున్నారు. తమ అక్రమ సంబంధాలకు అడ్డు వస్తున్నారన్న కారణంతో భర్తల్ని, భార్యల్ని కిరాతకంగా హత్య చేసే ఘటనలు పెరుగుతున్నాయి. ఇది కేవలం వ్యక్తిగత నైతిక వైఫల్యం మాత్రమే కాకుండా ఒక సామాజిక సంక్షోభంగా మారుతోంది. ఎదో ఒక మూలన భార్యను భర్త, భర్తను భర్త చంపిన ఘటన వెలుగులోకి వస్తుంది. ఈ వైవాహిక బంధాలు పెట్రేగి ఎలాంటి పరిణామలకు దారి తీయనున్నాయో. ఎందుకు ఈ బంధాలన్నీ మూన్నాళ్ళ ముచ్చటగా మారుతున్నాయంటే కారణాలేంటనే నిపుణలు, సైకాలజిస్ట్ లు చాలా విషయాలను ప్రస్థావించారు.*



**రాహుల్ కశ్యప్**

హైదరాబాద్ వెలుతురు జనవరి 24:

**- ఇరవై ఏళ్ల క్రితం వివాహమయినా...**

రెండు రోజుల క్రితం గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం కు చెందిన శివనాగరాజుకి భార్య లక్ష్మీమాధురికి 2007 లో పెళ్లయింది. వీరికి మాధురి గతంలో విజయవాడలో ఒక సినిమా థియేటర్ లో టిక్కెట్ కౌంటర్ లో పనిచేసేది. ఆ సమయంలో సత్తెనప వివాహేతర సంబంధానికి దారి తీసింది. అప్పటి నుంచి వారిద్దరి మధ్య వివాహేతర సంబంధం కొనసాగుతుంది. అయితే తన వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్న భర్త శివనాగరాజును హతమార్చడానికి మాధురి ప్లాన్ చేసింది. ప్రియుడు గోపితో కలిసి దిండుతో ఊపిరాడకుండా చేసి హత్య చేసింది. చెవిలో రక్తం కనిపించడంతో పోలీసులకు అనుమానం వచ్చింది. మృతదేహం వద్ద పోర్న్ వీడియోలు అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు మాధురి, గోపిలను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేశారు.

**- శిక్ష భయం లేదా? లేక శిక్షలపై నిర్లక్ష్యమా?**

రాష్ట్రంలో వివాహేతర సంబంధాల కారణంగా కుటుంబ కలహాలు, విడాకులు, నేరాలు ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయి. కోర్టులు, పోలీస్ స్టేషన్లలో నమోదవుతున్న కేసులే దీనికి నిదర్శనం. హత్య చేసిన తర్వాత శిక్ష తప్పదన్న విషయం తెలిసినా, నిందితుల్లో భయం కనిపించడంలేదు. ఏ శిక్షలు పడిన తొందర్లోనే చట్టం నుంచి తప్పించుకోగలమన్న ధైర్యం, విచారణ ప్రక్రియపై నిర్లక్ష్య ధోరణి, ఇవన్నీ కలిసి నేరాలకు ప్రోత్సాహకారకాలుగా మారుతున్నాయనే చెబుతున్నారు.

**25 శాతం పెరిగిన విడాకుల కేసులు**

2021 నుంచి 2025 మధ్యకాలంలో రాష్ట్రవ్యాప్తంగా నమోదైన విడాకుల కేసులు గణనీయంగా పెరిగాయి. ఈ కాల పరిధిలో దాదాపు 3000 వేల వరకు కేసులు నమోదు అయ్యాయి. అందులో సుమారు 60 శాతం కేసులు వివాహేతర సంబంధాల కారణంగానే వస్తున్నాయని, గతంతో పోలిస్తే విడాకుల సంఖ్య 20 నుంచి 25 శాతం వరకు పెరిగినట్లు న్యాయ నిపుణులు చెబుతున్నారు. మొదట అనుమానం, ఆపై గొడవలు, చివరకు విడాకులు లేదా నేరాల వరకు వెళ్లే పరిస్థితి నెలకొంటోందని అంటున్నారు.

**-పట్టణాలకే కాదు.. గ్రామాలకూ విస్తరణ**

ఇప్పటివరకు పట్టణాలకే పరిమితమని, తప్పు చేస్తే చూసి పట్టించుకునే వారు ఎవరు లేరని భావించిన ఈ సమస్య గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరిస్తోంది. స్మార్ట్‌ఫోన్లు, సోషల్ మీడియా, వెబ్ సిరీస్ లు,చాట్ యాప్స్ లతో అక్రమ సంబంధాలకు ఆకర్షితులవుతున్నారని పేర్కొంటున్నారు.

**- చిద్రమవుతున్న పిల్లల భవిష్యత్తు**

భర్త-భార్యల మధ్య కలహాల ప్రభావం ఎక్కువగా పిల్లలను ఒత్తిడికి గురించేస్తుంది. మానసిక ఒత్తిడి, చదువులో వెనుకబాటు, భావోద్వేగ అస్థిరత, క్రూరత్వం, వంటి సమస్యలు పిల్లల్లో కనిపిస్తున్నాయని బాలల మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పిల్లల భవిష్యత్తును ఛిద్రం చేస్తున్నాయని చెబుతున్నారు.

**- మానసిక, ఆర్థిక నష్టం**

వివాహేతర సంబంధాల వల్ల మహిళలు మానసికంగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. మరోవైపు పురుషులు క్రిమినల్ కేసులు, సామాజిక అవమానం, కుటుంబ బాధ్యతల నుంచి దూరమయ్యే పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని అరికట్టాలంటే కుటుంబ కౌన్సిలింగ్, వివాహానికి ముందుతరువాత అవగాహన కార్యక్రమాలు, కుటుంబ పెద్దల జోక్యం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. సమస్యను తొలిదశలోనే పరిష్కరించకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరిస్తున్నారు. కుటుంబ వ్యవస్థ బలహీనపడితే సమాజం మొత్తం కుదేలవుతుందని మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ట్యాపింగ్ విషయాన్ని కేటీఆర్ అంగీకరించారు - జూపల్లి



**హైదరాబాద్,జనవరి24 వెలుతురు:**
ఫోన్ ట్యాపింగ్ అనేది ఎన్నో ఏళ్లుగా ఉందని.. కానీ, కేసీఆర్ హయాంలో మాత్రమే ఇది వివాదాస్పదమైందని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. దేశ భద్రత కోసం చేయాల్సిన ట్యాపింగ్ రాజకీయ స్వలాభం కోసం చేసిన ఘనులు కెసిఆర్ అన్నారు. అందుకే దీనిపై విచారణ జరపాల్సి వచ్చిందన్నారు. మీడియా సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడారు. నేతలు, వ్యాపారులు మాట్లాడుకున్నది కూడా దుర్మార్గంగా విన్నారని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో ఫోన్లలో మాట్లాడేందుకు బీఆర్ఎస్ నేతలే భయపడేవారని మంత్రి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేస్తే.. చేసి ఉండొచ్చని స్వయంగా కేటీఆర్ అంగీకరించారు. ఈ కేసులో ఆయన్ను కేవలం సాక్షిగానే విచారణకు పిలిచారు. రాజకీయ కక్ష సాధించాలనుకుంటే.. ఇప్పటికే కేసీఆర్, కేటీఆర్ అరెస్టు అయ్యేవాళ్ళని మంత్రి జూపల్లి అన్నారు.

## పరేడ్ గ్రౌండ్స్‌లో గణతంత్ర రిహార్సల్స్

**హైదరాబాద్,జనవరి24 వెలుతురు:**
ఈ నెల 26వ తేదీన నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో, నగరంలోని పరేడ్ గ్రౌండ్‌లో రిహార్సల్స్‌ను అధికారులు నిర్వహించారు. ఈ రిహార్సల్స్‌లో త్రివిధ దళాల అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని పరేడ్ విన్యాసాలను అభ్యసించారు. పరేడ్‌లో భాగంగా మార్చ్‌పాస్ట్, గౌరవ వందనం, ఇతర సాంప్రదాయ కార్యక్రమాలను క్రమబద్ధంగా సాధన చేశారు. భద్రతా ఏర్పాట్లను మల్కాజిగిరి కమిషనర్ అవినాష్ మహంతి పరిశీలించారు. వేడుకలు సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఈ రిహార్సల్స్ ఎంతో ఉపయోగపడతాయని వారు అభిప్రాయపడ్డారు.

## బండి,ధర్మపురిలకు కెటిఆర్ లీగల్ నోటీసులు

**- పరువు తీసినందుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్**

**హైదరాబాద్,జనవరి24 ( వెలుతురు):**
కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. తనపై, తన కుటుంబంపై నిరాధారమైన, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేసినందుకు సంజయ్, అర్వింద్‌లకు విడివిడిగా లీగల్ నోటీసులు జారీ చేశారు. తన రాజకీయ ప్రతిష్ఠను దెబ్బతీసేలా, ప్రజల్లో తనపై ఉన్న నమ్మకాన్ని సడలించేలా వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నట్టు కేటీఆర్ తెలిపారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి అడ్డగోలుగా మాట్లాడిన వీరు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా కేవలం దురుద్దేశం పూర్వకంగా, రాజకీయాల కోసం దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ మేరకు బండి సంజయ్, అర్వింద్‌లకు కేటీఆర్ తన న్యాయవాదులతో నోటీసులు పంపించారు. కేటీఆర్ కుటుంబం ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్లు సంపాదించిందని, సెలబ్రిటీల ఫోన్లు ట్యాప్ చేశారంటూ ఈనెల 23న నిర్వహించిన ప్రెస్ మీట్‌లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికే బండి సంజయ్‌పై సిటీ సివిల్ కోర్టులో పరువు నష్టం దావా నడుస్తున్నప్పటికీ, మళ్లీ అదే తరహాలో తప్పుడు ఆరోపణలు చేయడం దురుద్దేశపూర్వకమని మండిపడ్డారు. మరోవైపు ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు పంపిన నోటీసులో ఆయన చేసిన వ్యక్తిగత దూషణలను తప్పుబట్టారు. డ్రగ్స్ సేవించడం, సరఫరా చేస్తున్నారంటూ అర్వింద్ చేసిన వ్యాఖ్యలు ఆక్షేపణీయమని పేర్కొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు బిఆర్ఎస్ ఇన్‌ఛార్జ్‌లు

**- మున్సిపాలిటీల వారీగా సమన్వయ కర్తల నియామకం**

**హైదరాబాద్,జనవరి24 ( వెలుతురు):**
పురపాలక ఎన్నికల కోసం బిఆర్ఎస్ ఇన్‌ఛార్జిలను నియమించింది. త్వరలో ఎన్నికలు జరగనున్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీల వారీగా సమన్వయకర్తల జాబితాను ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విడుదల చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్‌ను ఒక సీనియర్ నాయకుడికి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఎన్నికల వ్యూహాలను రూపొందించడం సమన్వయకర్తల ప్రధాన బాధ్యత అని కేటీఆర్ తెలిపారు. ఎన్నికల పక్రియ ప్రారంభం నుంచి ముగిసే వరకు నిరంతరం ఆయా మున్సిపాలిటీల్లో అందుబాటులో ఉంటారని చెప్పారు. ఎన్నికల్లో అత్యంత కీలకమైన అభ్యర్థుల ఎంపిక పక్రియలో ఇన్‌ఛార్జిలు కీలక పాత్ర పోషిస్తారన్న ఆయన... స్థానిక నాయకత్వంతో చర్చించి, గెలుపు గుర్రాలను గుర్తించి, నివేదికలను ఎప్పటికప్పుడు పార్టీ అధిష్ఠానానికి సమర్పిస్తారని పేర్కొన్నారు. పార్టీ రూపొందించిన ప్రచార కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లడం, బూత్ లెవల్ ఏజెంట్లను సమన్వయం చేయడం వంటి అంశాలను పర్యవేక్షిస్తారని కేటీఆర్ తెలిపారు. ఎన్నికల సరళి, క్షేత్రస్థాయి పరిస్థితిని ఎప్పటికప్పుడు పార్టీ కేంద్ర కార్యాలయానికి నివేదించేలా ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.


## సిసి కెమెరాలతో నేరాలకు చెక్: ఎస్పీ

**కామారెడ్డి,జనవరి24 ( వెలుతురు):**
సీసీ కెమెరాల నిఘాతో నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి అన్నారు. నేరాల నియంత్రణతో పాటు నిఘా కెమరాలతో అన్నింటిని గుర్తించవచ్చన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంబారిపేటలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీసీ కెమెరాల నిఘాతో దొంగతనాలు, ఇతర కేసుల నిందితులు త్వరగా బయటపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిక్కనూరు సీఐ సంపత్ కుమార్, ఎస్సై ప్రభాకర్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, సర్పంచ్ అరుట్ల కవిత తదితరులు పాల్గొన్నారు.

## వేధింపులను తప్పుపడితే నోటీసులా

**- ప్రజా సమస్యలు, దౌర్జన్యాలపై గొంతెత్తుతూనే ఉంటా**
**- సిట్ పోలీసుల నోటీసులపై మాజీ ఐపిఎస్ ప్రవీణ్ కుమార్**

**హైదరాబాద్,జనవరి24 వెలుతురు:**
ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కేటీఆర్, హరీష్‌రావులను గంటల తరబడి దర్యాప్తు పేరిట వేధించడాన్ని తప్పుబడితే తనకు సిట్ నోటీసులు అందించడంపై బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తీవ్రంగా స్పందించారు. తెలంగాణ భవన్ లో మీడియా సమావేశంలో ఖండించిన 12 గంటల లోపే రాత్రి 12 గంటలకు ఇంటికి వచ్చి సిట్ పోలీసులు నోటీసులు ఇచ్చి రెండు రోజుల్లో ఆధారాలతో సహా రిప్లై ఇవ్వకపోతే సివిల్, క్రిమినల్ చర్యలకు సిద్ధం కావాలని వార్నింగ్ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యలు, దౌర్జన్యాలపై గొంతెత్తడం నా హక్కు అని వెల్లడించారు. పోలీసుల వార్నింగ్‌లకు భయపడేది లేదని స్పష్టం చేశారు. తాను ఎప్పుడూ కూడా వ్యక్తిగత దూషణలు , చిల్లర భాషను వాడనని, అదేవిధంగా వాస్తవాలు దాచనని తెలిపారు. దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం కూడా ఆపనని వెల్లడించారు.రేవంత్ రెడ్డి ట్యాపింగ్ జరగడం మామూలే అని ఢిల్లీలో చెప్పినట్లుగా కూడా వార్తలున్నాయి. అలాంటప్పుడు సిట్ దర్యాప్తు ఎందుకు? అని ప్రశ్నించారు.సిట్ ఛీఫ్ సజ్జనార్‌పై ఆంధ్ర ప్రదేశ్ లో నమోదైన కేసుల మీద మరో సిట్ వేయాలి అని డిమాండ్ చేసినట్లుగా నోటీసులో ఉందని , ఇది వాస్తవ విరుద్ధమని అన్నారు. ఓటుకు నోటు కేసులో



లైవ్ కెమెరాలో నాటి టీడీపీ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి అడ్డంగా దొరికిన తరువాత, ఆంధ్ర ప్రదేశ్ నాయకుల ఫోన్లు తెలంగాణ ప్రభుత్వం, ఇంటలిజెన్స్ అధికారులు ట్యాప్ చేశారని 2015 జూన్ నెలలో ఆంధ్రలో అనేక పోలీసు స్టేషన్లలో తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పై కేసులు నమోదయ్యాయని పత్రికల్లో చాలా వార్తలొచ్చాయి. ఆ సమయంలో ఆంధ్రలో కూడా ఒక సిట్ కూడా ఏర్పాటు అయ్యింది. నాడు తెలంగాణ ఇంటెలిజెన్స్ విభాగం లో అధికారిగా సీపీ సజ్జనార్ పనిచేశారు అన్న అవగాహన తనకుందని అన్నారు. ప్రస్తుత ట్యాపింగ్ వ్యవహారం పై వేసిన రెండో తెలంగాణ సిట్‌కు ఛీఫ్ గా ఉండడం నైతికంగా కరెక్టు కాదని అన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకుడిగా మరుగున పడిన విషయాలను ప్రజల ముందుకు తీసుకరావాల్సిన కనీస బాధ్యత తనపై ఉందన్నారు. ఈ విషయం మీకు నచ్చకపోతే వివరణ ఇవ్వాలని సూచించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న పలు కుంభకోణాల మీద సిట్ వేయాలని డిమాండ్ చేశానని వివరించారు. తాను సజ్జనార్‌తో సహా ఏ అధికారి, ఏ రాజకీయ నాయకుడి వ్యక్తిత్వ హననానికి పాల్పడలేదని వెల్లడించారు. గత రెండేళ్లుగా కేటీఆర్, హరీష్ రావు, మరెందరో బీఆర్ఎస్ నాయకులపై రేవంత్ రెడ్డి ప్రతీకార పాలనలో తీవ్రమైన వ్యక్తిత్వ హననానికి గురయ్యారని పేర్కొన్నారు. ఆ విషయంలో నిందితులపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పోలీసులు చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం చేస్తున్న ట్యాపింగ్ పై చేసిన ఫిర్యాదు చేస్తే పోలీసులు ఇంతవరకు రేవంత్ రెడ్డికి నోటీసులు ఎందుకు ఇవ్వలేదని అన్నారు. కనీసం తనకు అక్నాలె÷-జడ్మెంటు కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. కేవలం బీఆర్ఎస్ నాయకులకు మాత్రమే నోటీసుల మీద నోటీసులు రావడం, మీడియా లీకులు, జర్నలిస్టుల, సోషల్ మీడియా ఆక్టివిస్టుల విచ్చలవిడి అరెస్టులు దేనికి సంకేతమని నిలదీశారు. నాలుగు గోడల మధ్య జరగాల్సిన దర్యాప్తుపై గాంధీభవన్ లో కాంగ్రెస్ నాయకులు ప్రతిరోజూ లైవ్ కామెంటరీ ఇవ్వడం దేనికి సంకేతమని ప్రశ్నించారు.

## ఆపరేషన్ సిందూర్‌పై రాజీ లేదు

**- ఈ విషయంలో నా అభిప్రాయాలు నాకున్నాయి**
**- కాంగ్రెస్‌తో విభేదాలపై ఎంపి శశిథరూర్**

**న్యూఢిల్లీ,జనవరి24 ( వెలుతురు):**
పార్లమెంటులో పార్టీ నియమావళిని తాను ఎప్పుడూ ఉల్లంఘించలేదని కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ అన్నారు. 'ఆపరేషన్ సిందూర్' విషయంలోనే తనకు పార్టీతో అభిప్రాయభేదాలున్నట్టు చెప్పారు. అయితే ఈ విషయంలో తాను క్షమాపణ కోరనని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం ఆపరేషన్ సిందూర్‌ను భారత్ చేపట్టింది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ఎండగట్టేందుకు విదేశాలకు వెళ్లిన కేంద్ర ప్రతినిధి బృందంలో శశిథరూర్ ఉండటం సొంత పార్టీ నుంచి విమర్శలకు దారితీసింది. కేరళ లిటరేచర్ ఫెస్టివల్ సందర్భంగా మీడియా అడిగిన ఒక ప్రశ్నకు శశిథరూర్ స్పందిస్తూ, ఆపరేషన్ సిందూర్ అంశలో తాను ఒక బలమైన నిర్ణయం తీసుకున్నానని, దానికి కట్టుబడి ఉన్నానని, దానిపై తాను క్షమాపణ కోరనని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌కు ముందు తాను రాసిన ఆర్టికల్‌ను థరూర్‌ను ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఒక రచయితగా పహల్గాం గురించి తాను ఆర్టికల్ రాశానని, ఉగ్రదాడులకు



తగిన సైనిక స్పందన ఉండాలని అందులో చెప్పానని, అభివృద్ధిపై దృష్టిసారించిన భారత్ దీర్ఘకాల ఘర్షణలకు వెళ్లకుండా ఉగ్రవాద శిబిరాలను టా÷-గ్గ్÷ట్ చేయాలని అందులో పేర్కొన్నానని చెప్పారు. తాను ఏదైతో అభిప్రాయపడ్డానో అదేవిధంగా పాక్ ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేయడం తనకు ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. పార్టీ అధినాయకత్వంతో థరూర్‌కు విభేదాలున్నాయని, రాహుల్ గాంధీ ఇటీవల కొచ్చి వెళ్లినప్పుడు ఆయనకు ప్రాధాన్యత ఇవ్వలేదని, రాష్ట్ర నాయకులు సైతం థరూర్‌ను ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఇటీవల ఊహాగానాలు వెలువడ్డాయి. ఈ పరిణామాలపై థరూర్ సైతం అసంతృప్తితో ఉన్నారని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కాగా, కేరళ అసెంబ్లీ ఎన్నికలపై ఆ రాష్ట్ర నాయకులతో ఏఐసీసీ అధిష్ఠానం శుక్రవారంనాడు సమావేశమైంది. దీనికి కూడా శశిథరూర్ గైర్హాజరయ్యారు. పార్టీకి థరూర్ అవసరం ఇంకెంతమాత్రం లేదంటూ సందీప్ దీక్షిత్ సహా పలువురు పార్టీ నేతలు దీనిపై వ్యాఖ్యానించారు. శశిథరూర్ గైర్హాజరు వెనుక పార్టీతో విభేదాలే కారణమని ఊహాగానాలు సైతం వెలువడ్డాయి. దీనిపై తాజాగా శశిథరూర్ స్పందించారు. పార్టీ అంతర్గతం వ్యవహారాలపై బహిరంగంగా మాట్లాడటం సరికాదన్నారు. రాజకీయ డిక్లరేషన్ చేసేందుకు తాను ఇక్కడికి రాలేదని, ఇది లిటరరీ ఫెస్టివల్ అని అన్నారు. పార్టీ నాయకత్వంతోనే ఈ విషయం ప్రస్తావించగలనని, బహిరంగ వేదికలమీద కాదని చెప్పారు. సమవేశంలో పాల్గొనే విషయంలో తన అసక్తతను తెలియజేస్తూ పార్టీకి ముందస్తు సమాచారం ఇచ్చినట్టు తెలిపారు.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com